


తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. అయితే ఫలితాలు వచ్చి 24 గంటలు కూడా గడవక ముందే ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పరీక్షల్లో తాము ఫెయిలయ్యామన్న మనస్తాపంతో మంగళవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నలుగురు విద్యార్థులు బలవన్మరణాని కి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

▸▸తరువాయి 5లో


WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

గురువారం ఏప్రిల్ 24, 2025 | సంపుటి - 21 | సంచిక 217 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## వాళ్లను ఊరికే వదలబోం

### గట్టిగా బదులిస్తాం

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



2

## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా



ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 'భారమైన హృదయంతో పెహల్‌గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు.



# ఉగ్ర వేట మొదలైంది

జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

వెనక్కి మళ్లుతున్న టూరిస్టులు

### ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అమెరికా అండ

**శ్రీనగర్, (నినాదం):** ముంబైలో 2008లో జరిగిన మారణహోమం తరువాత పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద ఘటన భారత్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కావడానికి కాస్త ముందుగా నలుగురు సాయుధ ముష్కరులు 26 మంది టూరిస్టులను పహల్గాంలో పొట్టనపెట్టుకోవడంతో సాయుధ బలగాలు అప్రమత్తమయ్యాయి. ఈ మారణహోమానికి కారకులైన ముష్కరులను మట్టుపెట్టేందుకు పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. వేలాది మంది సాయుధ పోలీసులు, భద్రతా సిబ్బంది జమ్మూకశ్మీర్‌ను జల్లెడ పడుతున్నారు. పలు చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అమానుష దాడికి పాల్పడిన ముష్కరులను మట్టుబెట్టి, బాధితులకు న్యాయం చేసేందుకు బలగాలు పూర్తి స్థాయిలో దృష్టిసారించాయని ఇండియన్ ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గాం దాడులు తప పనేనంటూ అంతగా ప్రాచుర్యంలో లేని కశ్మీర్ రిసెస్టెన్స్ మిలిటెంట్ గ్రూప్ ప్రకటించుకుంది. 85,000 మందికి పైగా బయటవ్యక్తులు (ఔట్ సైడర్స్) కశ్మీర్ ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచుకోవడం ద్వారా డెమోగ్రాఫిక్ మార్పులు చోటుచేసుకుంటున్నాయని మిలిటెండ్ గ్రూప్ సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తం చేసింది. మంగళవారంనాడు తాము ఎవరిపై దాడి చేశామో ఆ టూరిస్టులు సాధారణ టూరిస్టులు కాదని, భారత భద్రతా ఏజెన్సీలతో ముడిపడిన వ్యక్తులని పేర్కొంది.

▸▸తరువాయి 2లో

## గుణపాఠం నేర్పుతాం : నరేంద్ర మోదీ



పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో.. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో క్యాబినెట్ భద్రతా కమిటీ(సీసీఎస్) అత్యవసర సమావేశమైంది. ఈ సమావేశంలో కీలక విషయాలపై చర్చిస్తున్నారు. ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌కు వెళ్లిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. అటు నుంచి వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ నివాసానికి చేరుకున్నారు. ఈ సమావేశంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఉగ్రదాడిపై స్పందించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్

2

## తెలంగాణలో పూర్తి స్థాయిలో టీపీసీసీ ప్రక్షాళన

- ఏప్రిల్ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు
- కులగణన 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం
- కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలి: మీనాక్షి నటరాజన్
- మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలి : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు ఉంటుందని చెప్పారు. గాంధీ భవన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ నిర్దేశించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులను ఆహ్వానించాలని సూచించారు.

▸▸తరువాయి 2లో

## ఎక్కడ దాక్కున్నా వదిలేది లేదు

- వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు
- మంచి వ్యక్తి.. సమర్థమైన వ్యక్తి :సీఎం చంద్రబాబు



**అమరావతి (నినాదం):** టీడీపీ నాయకుడు వీరయ్య చౌదరి హత్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. వీరయ్య హత్యను జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. తాను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసిందని చెప్పారు. హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

▸▸తరువాయి 2లో

## కలకలం రేపుతున్న ఫోక్సో కేసులు



- 2024లో దాదాపు 449 కేసులు...
ఈ ఏడాది మార్చి వరకు
157 కేసులు నమోదు

వివరాలు 2లో..

## నీటి ఎద్దడి నివారణను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**ఏలూరు, (నినాదం):** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలు సాధించడానికి అధికారులు కలిసి కట్టుగా పనిచేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

▸▸తరువాయి 2లో

## జనతా గ్యారేజ్ లా తెలంగాణ భవన్

రజతోత్సవ సభను విజయవంతం చేసుకుందాం: కేటీఆర్

### పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన భారతీయులకు నివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు

- హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్
- రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారు

సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణం



**ఎల్కతుర్తి, హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు.

▸▸తరువాయి 10లో

## అఘోరీ అరెస్ట్

- ఉత్తర ప్రదేశ్ లో అరెస్టు, చేవెళ్ల కోర్ట్ లో హాజరు పరిచిన పోలీసులు
- 14రోజులు రిమాండ్ విధించిన చేవెళ్ల కోర్ట్
- కంది జైలుకు తరలింపు
- పూజల పేరుతో లక్షల్లో మోసం
- వివరాలు వెల్లడించిన మొకిల పోలీసులు



**చేవెళ్ల, (నినాదం ):** రెండు తెలుగు రాష్ట్రలలో సంచలనంగా మారిన లేడి అఘోరి అలియాస్ శ్రీనివాస్ ఓ మహిళాను మోసం చెసిన కేసులో సైబారాబాద్ పోలీస్ విభాగంలోని మొకిల పోలీసులు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ములోఅరెస్టు చేశారు.

2










**Protium**

## ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్: ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

### బహిరంగ ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయాల సేవల నోటీసు.

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్** మరియు అంతకుముందు **గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్)** నుండి వారు పొందిన రుణ సదుపాయములపై బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున వారి రుణ ఖాతాలను ఆర్‌బిఐ సూచనల మేరకు ఎన్‌బిఎఫ్‌సి పుస్తకములలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. అనంతరం ఎన్‌బిఎఫ్‌సి వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీతలకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు రుణగ్రహీతల పేరున డిమాండ్ నోటీస్ జారీచేసి క్రింద తెలిపిన వివరముల ప్రకారం సంబంధిత నోటీస్/లు ల తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీస్/లు లలో తెలిపిన బకాయి మొత్తములను, ఒప్పంద రేటు ప్రకారం క్రింద తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీ, అనుషంగీక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు వాటితో తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. అయినప్పటికీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా ప్రత్యామ్నాయ సేవలను బ్యాంక్ వారు వినియోగించుకున్నారు.

| రుణ ఖాతా నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీస్ తేది | దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తం (ఐఎన్ఆర్) |
|---|---|---|---|
| **రుణ ఖాతా నెం. GS144EEL2467018, 1. (రుణగ్రహీత)** ఎ. న్యూ టేస్టీ టైమ్ ఫుడ్ కోర్ట్, ప్రొప్రైటర్ మాలోత్ సరోజ భర్త బూర్గుల సతీష్ (సహ- రుణగ్రహీత), బి. మాలోత్ సరోజ భర్త బూర్గుల సతీష్, సి. బూర్గుల సతీష్ బూర్గుల రాములు, డి. బూర్గుల ఉపేంద్ర భర్త బూర్గుల సతీష్, **2. చిరునామాలు:** ప్లాట్ నెం 228, టీచర్స్ కాలనీ, మీర్‌పేట్, బి ఎన్ రెడ్డి నగర్, హనుమాన్ దేవాలయం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500079 **మరియు** ఇ.నెం. 5/135, ప్రభాత్ నగర్, పాల్వంచ, పిఓ పాలోంచ, జిల్లా భద్రాద్రి కొత్తగూడెం, గవర్నమెంట్ హై స్కూల్ దగ్గర, తెలంగాణ-507115 **మరియు** ఇ.నెం. 3 177/54/1, ప్లాట్ నెం. 66, విఘ్నేష్‌పురి కాలనీ, సరూర్ నగర్, మండలం, మీర్‌పేట్, కె వి రంగారెడ్డి, హైదరాబాద్ తెలంగాణ 500097 **మరియు** ఇ.నెం. 1-35, బీరిశెట్టి గూడెం, నర్సింహులపేట్ మండల్ దాల్టా, వరంగల్, ఆంధ్రప్రదేశ్ - 506324. | 02.03.2025 | 11 మార్చి, 2025 | 10 ఏప్రిల్, 2025 నాటికి రూ. 44,76,516.16/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్భై ఆరు వేల ఐదు వందల పదహారు మరియు పైసలు పదహారు మాత్రమే) |
| **సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తుల వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అబిడ్స్, చందర్‌ఘాట్ స్కూల్ లేన్ వద్ద మున్సిపల్ నెం.లు 5-8-599, 5-8-599/ఏ మరియు 5-8-599/సితో గల ఆవరణములోని రతన్‌మాల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో 16.31 చ.గ.ల భూమి గల అవిభాజ్యవాటాతో పాటు 587 చ.అ.ల విస్తీర్ణముతో విడిగా మున్సిపల్ నెం. 5-8-599, 599/ఏ/ఎస్/6తో రెండవ అంతస్తులోని షాప్ నెం. ఎస్6 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 35' వెడల్పు రోడ్డు, చందర్‌ఘాట్ హైస్కూల్ లేన్, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారు, పడమర: లేన్. రతన్‌మాల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాప్ నెం. ఎస్6 యొక్క సరిహద్దులు: ఉత్తరం: షాప్ నెం. ఎస్-7, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: ప్యాసేజ్ మరియు కారిడార్, పడమర: షాప్ నెం. ఎస్-8 | | | |

పైన తెలిపిన రుణగ్రహీత ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీస్‌లలో మరింత స్పష్టముగా తెలిపినట్లు రావాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ + ధరలు, చార్జీలు, వ్యయములు మొ॥గు వాటితో చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి (లు)లను పరిమితి లేకుండా స్వాధీనం చేసుకొని స్వేచ్ఛ కలిగియుండి మరియు మీ సొంత బాధ్యత మరియు పర్యావసానములతో, రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ల బాధ్యతపై సెక్యూర్డ్ ఆస్తిని అమ్ముటకు హక్కు కలిగివున్నారు.
SARFAESI యాక్ట్ లోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్‌వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. ఇందుకు సంబంధించి ఏవైనా ఇతర చట్టబద్ధ నిబంధనలను మరియు/లేదా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 29 క్రింద ఎవరైనా ఉల్లంఘించినచో సదరు చట్టంలోని అపరాధ నిబంధనలపై శిక్షార్హులు. సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం బదిలీ లేదా అమ్మకపు తేదీ కంటే ముందుగా ఏసమయంలోనైనా **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)**కు చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)**చే వెచ్చించిన వ్యయములతో **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)** వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తిని **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)** ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తి అమ్మకము లేదా బదిలీ కొరకు **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)** ద్వారా తదుపరి చర్యలను నిలిపివేయబడును.
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ, తేది: 24.04.2025 — సం/- అధీకృత అధికారి, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్


# తెలంగాణలో పూర్తి స్థాయిలో టీపీసీసీ ప్రక్షాళన

టాస్క్ –2లో అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మీటింగ్స్, టాస్క్–3లో మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలు తెలంగాణలో పెద్ద ఎత్తున విజయవంతం అవుతున్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కో ఆర్డినేటర్లు ఇచ్చిన బాధ్యతలు మంచిగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్ర నేతలు తెలంగాణలో జరుగుతున్న జై బాపు, జై భీమ్ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. పార్టీ పటిష్టతకు సంస్థాగత నిర్మాణం చాలా కీలకమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలి: మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని.. బ్రిటిష్ వాళ్లతో కూడా పోరాటం చేసిందని ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తెలిపారు. విస్తృత భావాలు ఉన్న పార్టీ అని.. జాతీయ స్థాయి ఆలోచనలతో కాంగ్రెస్ పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలతో నడుస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని సూచించారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్‌గా పని చేయాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. ప్రస్తుతం గుజరాత్ మోడల్‌లో పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని మీనాక్షి నటరాజన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని సూచించారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తుచేశారు. దేశంలో మోదీ ప్రభుత్వం, గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ ప్రభుత్వం చేపట్టిందని ఉద్ఘాటించారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీనాక్షి నటరాజన్ సూచించారు.

# ఉగ్రవేట మొదలైంది

పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పలువురు పర్యాటకులు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. ఇందుకోసం శ్రీనగర్ నుంచి అదనపు విమానాలను నడుపుతున్నారు. పలువురు పర్యాటకులు శ్రీనగర్‌లో హోటళ్లను ఖాళీ చేసి టాక్సీల్లో వెళ్లిపోతున్న దృశ్యాలు స్థానిక టీవీల్లో ప్రసారమవుతున్నాయి. "ఇలాంటి పరిస్థితుల్లో మా పర్యటనను ఎలా కొనసాగించగలం?" అని ఢిల్లీ నుంచి వచ్చిన పర్యాటకుడు సమీర్ భరద్వాజ్ ప్రశ్నించారు. ఉద్రిక్తతల మధ్య ప్రయాణం కొనసాగించలేమని, వ్యక్తిగత భద్రతకు తాము ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అమెరికా అండ కాగా, పహల్గాం ఉగ్రదాడిని అత్యంత పాశవిక దాడిగా నాలుగు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ దాడిని సామాజిక మాధ్యమంలో తీవ్రంగా ఖండిస్తూ భారత్‌కు సంఘీభావం తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అమెరికా అండగా ఉంటుందన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇటలీ ప్రధాని మెలోని సైతం పహల్గాం ఉగ్రదాడిని ఖండించారు. అమాయక ప్రజానీకంపై ఉగ్రదాడులు ఆమోదయోగ్యం కాదని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ అన్నారు. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పహల్గాం ఘటనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. మా అతిథులు లోయను (కశ్మీర్) విడిచిపెట్టి వెళ్తుండటంతో హృదయం బరువెక్కిపోయిందని, అయితే ఇదే సమయంలో వాళ్లు ఎందుకు వెళ్లిపోతున్నారో అర్థం చేసుకోగలమని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులు సురక్షితంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రభుత్వ యంత్రాగానికి ఆదేశాలిచ్చామని చెప్పారు. మరోవైపు, ఉగ్రదాడులకు పాల్పడిన వారి వెనుక ఎవరున్నారనేది అధికారికంగా ఇంకా ధ్రువీకరణ కానప్పటికీ పాక్ తీవ్రవాద గ్రూపులే ఈ అమానుషానికి పాల్పడినట్టు అనుమానిస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా, పహల్గాం దాడిలో పలువురు టూరిస్టులు ప్రాణాలు కోల్పోవడంపై పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ ఖాన్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

### గుణపాఠం నేర్పుతాం : నరేంద్ర మోదీ

సింగ్.. పాకిస్తాన్‌కు పరోక్షంగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్తాన్ పేరును ప్రస్తావించకుండానే.. 'ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని ప్రజలుకు హామీ ఇస్తున్నాను. ఈ దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడమే కాకుండా.. తెర వెనుక కూర్చుని భారత గడ్డపై ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్న వారికి గుణపాఠం నేర్పుతాం' అని రాజ్‌నాథ్ సింగ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలోని పర్యాటక కేంద్రమైన బైసారన్ మైదానంలో మంగళవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 20 మంది టూరిస్టులు చనిపోయారు. 2019 పుల్వామా దాడి తరువాత కశ్మీర్ లోయలో జరిగిన అత్యంత ఘోరమైన దాడి. దీనికి ప్రతీకార చర్య ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పుల్వామా దాడి తరువాత భారత్.. ఉగ్రవాదులపై సర్జికల్ స్ట్రైక్ చేపట్టింది. ఇప్పుడు కూడా అదే తరహాలో దాడి చేసే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు. మరోవైపు ప్రధాని నేతృత్వంలో జరుగుతున్న అత్యున్నత స్థాయి సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠగా మారింది.

### వాళ్లను ఊరికే వదలబోం..

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. దేశానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్న వారిని ఉపేక్షించేది లేదని, త్వరలోనే భారత్ గట్టి జవాబిస్తుందని హెచ్చరించారు. "ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిస్తాం. ఉగ్రవాదుల వెనుక ఉండి కుట్రలు నిడి పిస్తున్న వారిని సైతం టార్గెట్ చేస్తాం" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గాం ఘటన, శ్రీనగర్‌లో భద్రతా చర్యలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబల్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠితో సుమారు రెండున్నర గంటల సేపు రాజ్‌నాథ్ బుధవారంనాడు సమావేశమయ్యారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ అన్నారు. దాడికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెబుతామని చెప్పారు. భారత్ అతి పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

### ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు

ఈ మేరకు మృతులకు నివాళులర్పిస్తున్న ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇవాళ ఉదయం శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా.. పెహల్‌గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని పరామర్శించి ఓదార్చారు. వారి వేదనను విన్నారు. ఈ సందర్భంగా తమ ఆప్తులను కోల్పోయిన వారు కేంద్ర మంత్రి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. విహారయాత్ర కోసం వస్తే మావాళ్లను పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# అఘోరీ అరెస్ట్

మొకిల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం లోని ప్రగతి రిసార్ట్ కు చెందిన సినీ నిర్మాత ను లేడి అఘోరి అలియాస్ శ్రీనివాస్ (28). సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకొని తనను ఆధ్యాత్మిక రక్షకుడుగా చూపిస్తూ ఆమెను భావోద్వేగ పూరితంగా ప్రభావితం చేసి, తన కుటుంబన్ని దుష్టశక్తులనుంచి రక్షించేందుకు తంత్ర పూజలు చేయవల్సిన అవసరం ఉందని చెప్పి తనను నమ్మించి ఒక సారి 5 లక్షలు తరువాత మరోసారి బెదిరించి 4.80లక్షలు తీసుకున్నాడు. బాధితురాలుని కత్తులతో, తుపాకులతో తంత్ర శక్తులతో చంపేస్తానని బెదిరుస్తూ ఇంకా 5 లక్షలు ఇవ్వమని డిమాండ్ చేసాడు. దింతో బాధితురాలు భయంతో పోలీసులను ఆశ్రయించిండిన్నారు. 308(5), 318(1), 351(3), 352 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని నిందితుడి పట్టుకోవడానికి ప్రత్యేక బృందాని ఏర్పాటు చేసుకొని అరెస్టు చేశామున్నారు. నిందితుడి వద్దనుంచి హోండాయి i20 కార్, 5,500 రూపాయలు స్వాధీనం చేసుకున్నామున్నారు. తనను తాను అఘోరి మాత అని చెప్పుకుంటూ ఆధ్యాత్మిక వేశాధారణలో కనిపిస్తు ప్రజలను మాయమాటలు చెపుతూ ఆర్థికంగా లబ్ధిపొందుతున్నాడున్నారు. నిందుతుని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించి చేవెళ్ల కోర్ట్ లో హాజరుపరిచగా 14రోజులు రిమాండ్ విధించిందిన్నారు. దింతో కంది జైలుకు తరలించామని మొకిల సిఐ వీర బాబు తెలిపారు.

**"ప్రజలకు సూచనలు":**
– సైబారాబాద్ పోలీస్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.
– తంత్ర శక్తులు ఉన్నాయని, పూజల పేరుతో డబ్బు డిమాండ్ చేసి మోసగాళ్లను నమ్మొద్దన్నారు.
– ఇటువంటి అనుమానాస్పద కార్యకలాపాలను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఎక్కడ దాక్కున్నా వదిలేది లేదు

12 బృందాలతో దర్యాప్తు చేయిస్తున్నామన్నారు కరుడుగట్టిన నేరస్తులతో వీరయ్యను హత్య చేయించారని, 53 కత్తిపోట్లు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఇలాంటివి చూసినపుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అని సీఎం కీర్తించారు. యువగళం సమయంలో 100 రోజులు లోకేష్‌తో తిరిగారని గుర్తు చేశారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలోనూ రైతులకు అండగా నిలబడ్డాడన్నారు. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేకపోతున్నానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సీసీటీవీ కెమెరాల నుండి క్లూస్ కూడా తీసుకుంటున్నామని.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9121104784 కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీఎం సూచించారు. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారన్నారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతామని.. కఠిన శిక్ష విధిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. తమ కుటుంబ సభ్యుల్లాగా వీరయ్య కుటుంబాన్ని చూసుకుంటామన్నారు.

నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదని.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని అని అన్నారు. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదన్నారు. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలి పెట్టబోమని తేల్చి చెప్పారు.
వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు..ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# నీటి ఎద్దడి నివారణను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ల్యాండ్ అసైన్మెంట్ ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీమ్ వర్క్ ద్వారా పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లాను 5వ స్థానం నుంచి మూడవ స్థానానికి తీసుకురావాలన్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. పి–4 కార్యక్రమం కింద ప్రతి కుటుంబంలో ఒకరికి ఉపాధి, వ్యాపారవేత్తగా తీసుకురావడానికి అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. దీపం పథకం మొదటి దశలో సబ్సిడీ అందించామని, అదే విధంగా రెండవ దశలో కూడా లబ్ధిదారులకు అందించడంలో ఎంపీడీవోలు, తహశీల్దార్లు సమిష్టిగా సమీక్షించాలన్నారు. హౌసింగ్ విషయంలో కూడా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు. త్వరలో 9,407 కోట్ల రూపాయలతో తల్లికి వందనం అమలు చేయబోతున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం వర్తింప చేస్తామన్నారు. తాగునీటి విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి నీటి ఎద్దడి నివారణను ఛాలెంజ్‌గా తీసుకోవాలన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ వద్ద అందుబాటులో నిధులు ఉంచారన్నారు.


**Chola** Enter a better life

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్.

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల క్రింద
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. (లు). : HL25ERI000133411 1. శ్రీ/శ్రీమతి సమ్మయ్య రెండ్ల 2. శ్రీ/శ్రీమతి రెండ్ల మధునక్క ఇరువురి నివాసం: ఇం.నెం 1-21, కథేర్సాల, చెన్నూర్, మంచిరియల్, హనుమాన్ టెంపుల్ దగ్గర, ఆదిలాబాద్, తెలంగాణ - 504201 మరియు ఇం.నెం. 1-15, కథేరసాల గ్రామం, చెన్నూర్ మండలం, మంచిర్యాల జిల్లా, కథేరసాల గ్రామం, చెన్నూర్ మండలం, మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం, 504201 | Rs. 24,50,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 25,54,176/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు యాభై నాలుగు వేల నూట డెబ్బై ఆరు మాత్రమే) | మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మండలం, కథేరసాల గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 80 చ.అ.లు కలిగిన ఇం.నెం. 1-15 (అస్సెస్‌మెంట్ నెం.15) గల గృహముతో కలుపుకొని 488 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్, కథేరసాల శివారు వద్ద ఉన్న ఆస్తి గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: మల్లెవేన రాయమల్లు భూమి, ఉత్తరం: వాసాల రమేష్ ఇల్లు, దక్షిణం: రత్న భాస్కర్ రెడ్డి భూమి. |
| 2 | రుణ ఖాతా నెం. (లు). : HL24DCH000092687 1. శ్రీ/శ్రీమతి ఎన్ లక్ష్మి 2. శ్రీ/శ్రీమతి నంజుటి కృష్ణ ఇరువురి నివాసం: ఇం.నెం. 5-79, అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట్ హయత్‌నగర్, కె వి రంగా రెడ్డి, కృష్ణవేణి హైస్కూల్ దగ్గర, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ - 501505 మరియు ఇం.నెం.5-70, ప్లాట్ నెం.58 ఉత్తర భాగం, అబ్దుల్లాపూర్ గ్రామ పంచాయితీ, అబ్దుల్లాపూర్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501512. | Rs. 30,00,000/- | 18.04.2025 15.04.2025 నాటికి రూ. 31,33,515/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల పదిహేను మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 166.6 చ.గ.ల విస్తీర్ణము సర్వే నెం.లు 239 భాగము మరియు 240 భాగము లోని ప్లాట్ నెం.58 ఉత్తర భాగములో నిర్మించబడిన 528.38 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన నెం. 5-70 గల గృహం యావదాస్తి. సరిహద్దులు - ఉత్తరం - ప్లాట్ నం. 57, దక్షిణం - ప్లాట్ నం. 58 దక్షిణ భాగం, తూర్పు - ప్లాట్ నం. 51, పశ్చిమం - 20' వెడల్పు రోడ్డు. |
| 3 | రుణ ఖాతా నెం. (లు). : HL05WGL000015852 1. శ్రీ/శ్రీమతి శ్రీనివాస్ బండారి 2. శ్రీ/శ్రీమతి సరిత బండారి ఇరువురి నివాసం: ఇం.నెం. 18-3-45/బి, కాశికుంట, వరంగల్, నా, వరంగల్, తెలంగాణ - 506002 మరియు ప్లాట్ నెం. 8 పార్ట్ సర్వే నెం. 108, 111 & 112 నాగేంద్ర నగర్ కడికుంట శంబునిపేట్ ఉరుస్ ఫోర్ట్ వరంగల్ వరంగల్ అర్బన్, నాగమ్మయ్య టెంపుల్ సమీపాన, హన్మకొండ- 506005. | Rs. 28,00,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 29,43,824/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు మాత్రమే) | వరంగల్ (ఫోర్ట్), సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధిలోని మరియు వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, వరంగల్ సిటీ & జిల్లా (అర్బన్), ఉరూస్ ఖిల్స్ (ఫోర్ట్)- వరంగల్ మండలం (పూర్వపు వరంగల్ మండలం), నాగమయ్య టెంపుల్ సమీపాన ఉన్న ఉరూస్ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.లు 108, 111 & 112, విస్తీర్ణం 200.24 చ.గ.లు (లేదా) 167.42 చ.మీ.లు గల ఖాళీ ప్లాట్ నెం. 8 (భాగము8) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు - మడిశెట్టి ప్రసాద్ ఓపెన్ ప్లాట్, పశ్చిమం - నజీర్ ఓపెన్ ప్లాట్, ఉత్తరం - 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం - ఇతరుల యొక్క ఓపెన్ ప్లాట్ నెం.8 (భాగం). |
| 4 | రుణ ఖాతా నెం. (లు). : X0HLHBD00001963314 1. శ్రీ/శ్రీమతి దామోదర్ గల్లా 2. శ్రీ/శ్రీమతి మీనా రవి ఇరువురి నివాసం: ప్లాట్ నెం 102, సిబిఆర్ రెసిడెన్సీ, లాంకో హిల్స్ రోడ్, మణికొండ, మొయినాబాద్, తెలంగాణ - 500075 మరియు ఫ్లాట్ నెం 102, సిబిఆర్ రెసిడెన్సీ, లాంకో హిల్స్ రోడ్, మణికొండ హెచ్‌పి గ్యాస్ గోడౌన్ పక్కన మొయినాబాద్ - 500075. | Rs. 31,00,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 29,77,507/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ఏడు మాత్రమే) | ఆం.ప్ర., రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, మణికొండ జాగీర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 1000 చ.గ.లు లేదా 836.0 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.లు 39 భాగము మరియు 45/1/ఎ భాగము లో భాగముగా ఏర్పడిన ప్లాట్ నెం. 1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం - ప్లాట్ నెం. 2, దక్షిణం - రోడ్డు, తూర్పు - సర్వే నెం. 39 & 45/1లో భాగం, పశ్చిమం - 25'-0- వెడల్పు రోడ్డు. |
| 5 | రుణ ఖాతా నెం. (లు). : HL09KHL000064295 1. శ్రీ/శ్రీమతి విజయ కుమార్ కుమ్మరి 2. శ్రీ/శ్రీమతి [illegible] ఇరువురి నివాసం: ఇం.నెం. 3-7-182/22/2/1/2/1, [illegible] ఖమ్మం, తెలంగాణ - 507003 మరియు [illegible] ఖమ్మం 507003. | Rs. 21,50,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 22,57,289/- (రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై ఏడు వేల రెండు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, సుందరయ్య నగర్, ఖమ్మం రెవెన్యూ యొక్క మింజుమలే, రెవెన్యూ సర్వే నెం. [illegible] |
| 6 | రుణ ఖాతా నెం. (లు). : HL25SDD000083041 [illegible] | Rs. 20,00,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 20,87,621/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల ఇరవై ఒకటి మాత్రమే) | [illegible] |

[illegible] రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దిష్ట కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేన్నట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

సం/-
ప్రదేశం: మంచిర్యాల, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, వికారాబాద్, తెలంగాణ — అధీకృత అధికారి
తేది: 18.04.2025 — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున



केनरा बैंक भारत सरकार का उपक्रम | **కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ | सिंडिकेट Syndicate

**అబిడ్ రోడ్ బ్రాంచ్ (0606)**
**ఇ-మెయిల్ : cb0606@canarabank.com**
**ఫోన్ నెం.040-23438698/31/33**

### లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియుజేయునది ఏమనగా ఈ నోటీసులో గల పేర్లు వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవల లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ ఎల్‌ఓఎ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/ నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పంపినప్పటికి లాకర్ అద్దెదారులు/ ఎల్‌ఓఎ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు.
దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/ వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంక్‌వారు లాకర్లను బలవంతముగా తెరిచెదరు.

| క్ర.సం. | బ్రాంచ్ పేరు/ సంప్రదించు నెం. | లాకర్ నెంబర్ | లాకర్ అద్దె బకాయిలు | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 1 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 1138 | రూ.24,072.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | మహ్మద్ ఖాజా షాహబుద్ద్ ఇం.నెం.11/5/152, ఫ్లాట్ నెం.203, అంబ్రెల్ల టవర్స్, రెడ్ హిల్స్ - 500004. |
| 2 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 52 | రూ.12,036.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | అజామ్ మోయినుద్దీన్ 4-1-1/7ఎ, బఫన బిల్డింగ్స్, కింగ్ కోఠి, హైదరాబాద్- 500001 |
| 3 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 678 | రూ.12,036.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | విజయలక్ష్మి భర్త భగవాన్‌దాస్ ఇం.నెం.4-1-1225/404, అనంతలక్ష్మి రెసిడెన్సీ, బొగ్గులకుంట, కింగ్ కోఠి -500001 |
| 4 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 621 | రూ.12,036.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | చందర్ ప్రభ ఆర్-97, 2వ అంతస్తు, ఖిర్కి ఎక్స్‌టెన్షన్ మల్వియ నగర్, ఎన్‌డి- 110017 |
| 5 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 1003 | రూ.7,316.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | కమ్లా సి మన్‌కని 3.4.760/1, 4వ అంతస్తు, అమ్రిత్ చాయఅపార్ట్‌మెంట్స్, బర్కత్‌పుర- 500001 |
| 6 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 64 | రూ.23,315.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | దీపక్ తోలరామ్ బాబన్ మెస్సర్స్ హేమం ట్రేడింగ్ ఎల్ఎల్‌సి పి.ఓ. బాక్స్47077, దుబాయి యుఎఇ zzzzzz |
| 7 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 139 | రూ.9,977.02 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఎ. ఇందిరా బాయి క్లర్క్, ల్యాండ్ రెవెన్యూ కమీషనర్ నాంపల్లి స్టేషన్ రోడ్- 500009 |
| 8 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 686 | రూ.7,670.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | హూర్ ఫాతిమా పోస్ట్ బాక్స్ 8796 రియాద్ కే.ఎస్.ఎ. |
| 9 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 739 | రూ.20,385.03 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | మంజుల వర్షిణి భర్త లేట్ రాజ్ కుమార్ గుప్తా ఇం.నెం.6 1 1057, సెన్సేషన్ సినిమా కాంపౌండ్, లక్డికాపూల్, ఖైరతాబాద్ - 500004 |
| 10 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 72 | రూ.7,316.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | డా॥ ఎ. రవి కుమార్ ఫ్లాట్ నెం.5, లా హాస్పిటల్ కర్లు, స్కాట్‌ల్యాండ్ |
| 11 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 410 | రూ.7,316.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | కనీజ్ ఫాతిమా ఇం.నెం.3-5-782/52/1/ఎఫ్/1, పర్ద గేట్, కింగ్ కోఠి - 500029 |
| 12 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 371 | రూ.7,049.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | సిరాజున్నీషా ఖాదీర్ కేరాఫ్ సదిఖ్వ అహ్మద్, ఇం.నెం.1 ఎ.సి.గార్డ్స్- 500001 |
| 13 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 56 | రూ.52,611.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఆర్.కొటేశ్వర రావు-ఆర్. విఎ ఇం.నెం.1-10-17, అశోక్ నగర్, హైదరాబాద్- 500009. |
| 14 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 617 | రూ.52,611.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | సౌమ్య పి.ఎస్.నెం.96/112, 3వ మెయిన్ రోడ్, టాటా సిల్క్ ఫార్మ్, బసవనగుడి - 560004 |
| 15 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 536 | రూ.52,611.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | అశోక్ కుమార్ ఫ్లాట్ నెం.3, అమర్‌దీప్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.13/2, సెక్టార్-9, రోహిణి-110085. |

తేది : 24.04.2025, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# ప్రశాంతంగా ముగిసిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోలింగ్

## రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి78.57 శాతం పోలింగ్

**హైదరాబాద్, (నినాదం):**
హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్ 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81 మంది కార్పొరేటర్ల లో 66 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది సాయంత్రం 4 గంటల వరకు 78.57 శాతం నమోదు అయ్యింది.ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్ కు బందోబస్తుతో తీసుకువచ్చిన పిదప పరిశీలన చేసిన తర్వాత స్ట్రాంగ్ రూం లో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ నెల 25న ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్వహించడం జరుగుతుంది.



# ఇది వండిపెట్టినా వడ్డించుకో చేతగాని ప్రభుత్వం..

అలంపూర్ : కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి భక్త యాత్రికుల కోసం అవసరమైన వసతి గృహాలు ఏర్పాటు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం వాటిని ఉపయోగంలోకి తేవడానికి కూడా చేతకావడం లేదని బీజేపీ ధ్వజమెత్తింది. ప్రజాపాలనపై ఏమాత్రం అవగాహన లేని ప్రభుత్వం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం బీజేపీ నాయకులు రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ క్షేత్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్‌లో భాగంగా సుమారు రూ.37 కోట్ల నిధులతో నిర్మించిన యాత్రికుల వసతిగృహ భవన సముదాయాన్ని సందర్శించి మాట్లాడారు. భవనం నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగంలోకి తేలేకపోతుందని విమర్శించారు. అన్నం వండి వడ్డించినా కూడా తినలేని దీనస్థితిలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ కోరిక మేరకు ప్రసాద్ స్కీమ్ భవన సముదాయంలో అలంపూర్ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి లక్షల విలువైన గదుల సముదాయాన్ని, భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నశాలను అప్పగించినా వాటిని నేటికి వాడుకోలేకపోతున్నారని ఆరోపించారు. యాత్రికల కోసం కోట్లు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన ప్రసాద్ స్కీమ్ భవనాన్ని ఉపయోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు నిత్యం ఓపి సౌకర్యం కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, సంబంధిత శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు స్పందించి దవఖానను వినియోగంలోకి తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గుర్తుచేశారు.

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE CUM CHEIF JUDICIAL MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT::KUSHAIGUDA
O. S. NO. 43 OF 2025

Between:
P.N. Amaravathi
... Plaintiff
G. Ranjith Kumar & others
...Defendants
And

To,
1). G. Shivani D/o. Late G. Mallesh, R/O.H.No.1-5-32, Old Alwal, Secunderabad, T.S.
2). G.Manjula W/o. Late G. Mallesh, R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
3). G.Shiva Shankar S/o. Late G.Mallesh, R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
4). G. Shivarani D/o. Late G.Krishna R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
...Defendant No. 4,5,6,7

Please take notice that, the Plaintiff has filed the O.S. No. 43 of 2025 before the Hon'ble Pri Senior Civil Judge cum Chief Judicial Magistrate Medchal Malkajgiri District at kushaiguda, against Defendant No. 4,5,6,7, and the above matter is posted to 1-05-2025 at 10.30 A.M for your appearance in the above said case, if you fail/s to attend the above Court on the above said date, the matter will be heard and decided against Defendant No.4,5,6,7.
// BY ORDER OF THE COURT//
M/s. J. RAJESWAR
Advocate
H.No. 20-112/A, ROAD NO.4, SHARADA NAGAR, RANGA REDDY DISTRICT AT:: HYDERABAD, PIN: 500060
Cell No. 9346468920

# ఉన్నత చదువుతో జిల్లాకు మంచి పేరు తేవాలి

• మంత్రి సీతక్క



ములుగు (ప్రతినిధి, (నినాదం): ఉన్నత చదువులతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థులను సన్మాన కార్యక్రమం బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన నిర్వహించగా మంత్రి పాల్గొని విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉన్నత చదువుల చదవడం గొప్పకాదని, ఉన్నత చదువు చదివిన వారి సేవ దృక్పథం కలిగి ఉండి సేవ చేసినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందన్నారు. జిల్లాలో విద్యార్థులు ఇంటర్‌లో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయ విషయమని, ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు.

పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేకపోవడం వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను స్వయంగా భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతో తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్పించాలని, సమాజ సేవ పట్ల బాధ్యతాయుతంగా పెరగాలని, పలు సంస్కారం కలిగి ఉండాలని అన్నారు. ములుగు జిల్లా విద్యార్థులతో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థుల ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్ఫూర్తిగా ఆశయాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాఫ్రికా జీ-20 సదస్సుకు డిగ్రీ కళాశాల విద్యార్థులు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్): దక్షిణాఫ్రికాలో జరిగే జీ -20 సదస్సులో పాల్గొనే వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ఆన్ లైన్ ఇంటర్వ్యూ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఉమా తెలిపారు. దక్షిణాఫ్రికాలో మే నెల చివరి వారంలో జరగబోయే జీ-20 స్టూడెంట్ సదస్సు ఫైనల్ ఇంటర్వ్యూకు వనపర్తి విద్యార్థిని, విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి నలుగురు స్టూడెంట్స్ ఎంపికయ్యారని, మహేశ్వర్ గాంధీ యూనివర్సిటీ నుంచి గణేష్, జవహర్ లాల్ ఉన్నారని సూచించారు. సుమారుగా మూడు గంటల పాటు గూగుల్ మీటింగ్ ద్వారా ఐదు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, అసోసియేట్ ప్రొఫెసర్లు ఇంటర్వ్యూ ప్యానెల్ కు హాజరై పాల్గొన్న స్టూడెంట్ కు జీ -20 సదస్సు, పర్యావరణం, వ్యవసాయ మార్కెట్ల మధ్యవర్తుల సవాళ్లు-పరిష్కారాలు, సుస్థిర -సమ్మిళిత అభివృద్ధి, అనే అంశాలపై ఇంటర్వ్యూలో ప్రశ్నలు అడిగి ఫైనల్ ఇంటర్వ్యూకు గ్రీన్స్ ఇన్నోవేటివ్ ప్రోగ్రాం అధ్యక్షుడు రామ్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉమా, జీ -20 ప్రాజెక్టు మేనేజ్మెంట్ గణేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.




BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
HYDERABAD - CHAMPAPET
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 25.07.2025 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, H. No: 9-5-1,
Beside D-Mart, Champapet - X- Road,
Hyderabad District,
Telangana State, Pin – 500079.
Phone No - 04024532997/09188902799
09567263857.
Email id - mgcha820@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
ADILABAD - M G ROAD
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 24.07.2025 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, H.No: 4-3-7/2/5,
Plot No: 15, Bhuktapur,
Near Gandhi Printing Press,
Adilabad, Adilabad District,
Telangana State, Pin – 504001.
Phone No – 9567165944, 9188903408
Email id - mgadi2243@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise


## HINDUJA HOUSING FINANCE LIMITED

HINDUJA HOUSING FINANCE
రిజిస్టర్డ్ కార్యాలయం:27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు. E-mail: auction@hindujahousingfinance.com
అనుబంధం- IV-A (రూల్ 8 (6)లోని నిబంధనను చూడండి)

**ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం - IV-A) (రూల్ 8(6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తం రూ. 40,07,916/- కి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

**ఆస్తి తనిఖీ తేదీ: 18-05-2025. ఇ-వేలం తేదీ/సమయం: 28-మే-2025 1100 గంటలు-1300 గంటలు. బయానా ఆఖరి తేదీ: 26-మే-2025న సా.5 గం.ల వరకు. బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-**

| క్ర.సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / చిరునామా | బకాయి మొత్తం / స్వాధీనత తేదీ | రిజర్వ్ ధర / బయానా |
|---|---|---|---|
| 1 | **AP/WGL/KRNR/A000000605.** 1. శ్రీ బుర్ర కృష్ణ....రుణగ్రహీత 2. శ్రీమతి బుర్ర పావని....సహ-రుణగ్రహీత. ఇం.నం 11-119/1, రెడ్డిరాంపల్లి, కొత్తపల్లి(హెచ్), కరీంనగర్, గ్రామీణ, కరీం నగర్, తెలంగాణ, భారతదేశం - 505451<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 28.10.2024 & రూ. 10,97,881/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 11,61,782/-<br>స్వాధీనత తేదీ: 22-01-2025 | రిజర్వ్ ధర రూ. 23,15,781/-<br>బయానా రూ. 2,31,578/- |
| | స్థిరాస్తి వివరణ: కొత్తపల్లి మున్సిపాలిటీ (హెచ్) పరిధిలోని కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి (హెచ్) (గ్రామం మరియు మండలం) వద్ద ఉన్న సర్వే నెం. 809/^ C లోని 127.06 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి ఇల్లు (హౌజ్ నంబర్ ఇంకా కేటాయించబడలేదు) కొత్తపల్లి మునిసిపాలిటీ అనుమతి నెం.139322/కెఓటిపి/0030/2022, తేదీ 03-03-2022 గల ఆస్తి. సరిహద్దులు: తూర్పు: 10 అడుగుల వెడల్పు రోడ్డు. పశ్చిమం: దావు వెంకట్ రెడ్డి ఖాళీ భూమి. ఉత్తరం: బుర్ల సుధాకర్ ఖాళీ భూమి. దక్షిణం: బుర్లా రాజు ఖాళీ భూమి. | | |
| 2 | **AP/WGL/WRNG/A000000198.** 1. శ్రీ కళ్లెం మహేష్....రుణగ్రహీత 2. శ్రీమతి పద్మ కళ్లెం....సహ-రుణగ్రహీత. ఇంటి పేరు 2-74/2 అమీనపురం కేసముద్రం వరంగల్, అమీనపురం, కేసముద్రం, గ్రామీణ, వరంగల్, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 506112<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 26.04.2023 మరియు రూ. 2,24,031/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 2,43,163/-<br>స్వాధీనత తేదీ: 12.09.2024 | రిజర్వ్ ధర రూ. 12,87,600/-<br>బయానా రూ. 1,28,760/- |
| | స్థిరాస్తి వివరణ: అమీనపురం గ్రామం- 506122 గ్రామ పంచాయతీ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, అమీనపూర్ గ్రామం, మోహమ్మోద్‌పట్నం వద్ద ఉన్న సర్వే నెం. 666లోని 133 చదరపు గజాలు లేదా 111.48 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న జిపి. నెం. 2-74/2 (కొత్తది 2-74/భాగం (పాతది) గల ఖాళీ ప్రదేశముతో ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: భూమి కొరకు సరిహద్దులు: తూర్పు: గ్రామపంచాయత్ రోడ్డు, పశ్చిమం: దాసరి వీరభద్రం ఇల్లు ఉత్తరం: పూజారి రామచందర్ ఇల్లు మరియు సమల దిలీప్ ఓపెన్ ప్లేస్, దక్షిణం: విక్రేత ఇల్లు. | | |
| 3 | **AP/KRM/JGTL/A000000175 & CO/CPC/CPCO/A000000238.** 1 శ్రీ అలకుంట్ల విలాకర్....రుణగ్రహీత 2. శ్రీ అలకుంట్ల శారద.... సహ రుణగ్రహీత. ఇంటి నెం.1-94/6/3, అలీపూర్ జగిత్యాల టిఎస్, జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం - 505460<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 10/07/2024 మరియు రూ. 10,71,273/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 11,49,595/-<br>స్వాధీనత తేదీ: 19-10-2024 | రిజర్వ్ ధర రూ. 15,08,160/-<br>బయానా రూ. 1,50,816/- |
| | స్థిరాస్తి వివరణ: జిపి అల్లీపూర్ పరిధిలోని జగిత్యాల జిల్లా, రైకల్ మండలం, అల్లీపూర్ గ్రామం వద్ద ఉన్న 696.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా కలిగిన 175.00 చదరపు గజాలు లేదా 146.32 చదరపు మీటర్లు విస్తీర్ణము గల డోర్ నెం. 1-94/6/3 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పులి రాజం ఇల్లు, పశ్చిమం : 12 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అలకుంట్ల సైదులు ఇల్లు, దక్షిణం: రోడ్డు. | | |
| 4 | **AP/KRM/JGTL/A000000159.** 1. శ్రీ ఆర్మూర్ మహేష్....రుణగ్రహీత 2. శ్రీ ఆర్మూర్ లక్ష్మి....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 3-101/3 బండలింగపూర్ మెట్‌పల్లి టిఎస్. బండలింగపూర్, గ్రామీణ, జగిత్యాల, తెలంగాణ భారతదేశం - 505325<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 21/11/2024 మరియు రూ. 7,50,837/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 8,03,436/-<br>స్వాధీనత తేదీ: 15-02-2025 | రిజర్వ్ ధర రూ. 15,93,976/-<br>బయానా రూ. 1,59,398/- |
| | స్థిరాస్తి వివరణ: జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, బండలింగాపూర్ గ్రామం వద్ద ఉన్న 498.01 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 122.66 చదరపు గజాలు లేదా 102.55 చదరపు మీటర్లు విస్తీర్ణము గల నెం. 3-101/3 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఆర్మూరి వెంకటేష్, ఇంటి నెం.3-101/4 రోడ్డు మరియు ఇల్లు పశ్చిమం: నేమూరి వెంకటి ఇల్లు. ఉత్తరం: ఆర్మూరి నారాయణ ఇల్లు. దక్షిణం: పోతుగంటి శ్రీనివాస్ ఓపెన్ ప్లేస్. | | |
| 5 | **AP/KRM/JGTL/A000000158.** 1. శ్రీ ఆర్మూర్ వెంకటేష్....రుణగ్రహీత 2. శ్రీ ఆర్మూర్ మీనా....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 3-101/4 బండలింగపూర్ టీఎస్, మెట్ పల్లి, రూరల్ జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505325<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 7,57,077/- | 11-05-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 7,87,638/-<br>స్వాధీనత తేదీ: 19-12-2024 | రిజర్వ్ ధర రూ. 13,05,736/-<br>బయానా రూ. 1,30,574/- |
| | స్థిరాస్తి వివరణ: జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, బండలింగాపూర్ గ్రామం వద్ద ఉన్న 498.01 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 80.66 చదరపు గజాలు లేదా 67.43 చదరపు మీటర్లు విస్తీర్ణము గల నెం. 3-101/4 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు రోడ్డు. పశ్చిమం: ఆర్మూరి మహేష్ ఇల్లు, ఇంటి నెం.3-101/3 ఉత్తరం: ఆర్మూరి మహేష్ ఇంటికి మార్గం. దక్షిణం: పోతుగంటి శ్రీనివాస్ ఓపెన్ ప్లేస్. | | |
| 6 | **AP/WGL/WRNG/A000000391.** 1 శ్రీ భాస్కర్ కండిక....రుణగ్రహీత 2. శ్రీమతి సునీత కండిక....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 1-187/1, మల్లంపల్లి, దుగ్గొండి, వరంగల్, బస్ స్టాప్ దగ్గర, గ్రామీణ, వరంగల్ తెలంగాణ, ఇండియా - 506331 మరియు దుగ్గొండి, బస్ స్టాప్ దగ్గర, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506331<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 28/10/2024 మరియు రూ. 5,15,167/- | 11-05-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 5,42,433/-<br>స్వాధీనత తేదీ: 22-01-2025 | రిజర్వ్ ధర రూ. 13,55,340/-<br>బయానా రూ. 1,35,534/- |
| | స్థిరాస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. నర్సంపేట (ఆర్.ఓ) పరిధిలోని తెలంగాణ, వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, మల్లంపల్లి, డోర్ నెం. 1-162/1 గల భూమిలో 206.35 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పోడేటి పూలమ్మ ఇల్లు & ఓపెన్ ప్లేస్, పడమర: ఎ. బుచ్చయ్య యొక్క ఓపెన్ ప్లేస్ & 10 అడుగుల రోడ్డు, ఉత్తరం: వెండి సుమన్ ఇల్లు & ఓపెన్ ప్లేస్. దక్షిణం: వెండి సదయ్య ఇల్లు & ఓపెన్ ప్లేస్. | | |
| 7 | **AP/WGL/WRNG/A000000385.** 1. శ్రీ బోయిని సంపత్.... రుణగ్రహీత 2. శ్రీమతి బోయిని రమాదేవి.... సహ రుణగ్రహీత. ఇంటి నెం. 2-18 షామిర్‌పేట్ జనగాం షామిర్‌పేట్, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, భారతదేశం-506167. మరియు ఇం.నెం. 2-28/1 షామిర్‌పేట్ గ్రామం జనగాం మండలం & జిల్లా, షామిర్‌పేట్, జనగాం, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506167<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 10/07/2024 మరియు రూ. 8,48,057/- | 11-05-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 9,92,404/-<br>స్వాధీనత తేదీ: 21-10-2024 | రిజర్వ్ ధర రూ. 12,84,960/-<br>బయానా రూ.1,28,496/- |
| | స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ జనగాం పరిధిలోని తెలంగాణ- 506167, జనగాం జిల్లా, జనగాం మండలం, శామీర్‌పేట్ గ్రామ పంచాయతీ, శామీర్‌పేట్ గ్రామం వద్ద ఉన్న నివాస భూమి ఇంటి నెం. 2-28/1 (అసెస్‌మెంట్ నం: 170)లో 80.00 చ.గ.లు/66.88 చ.మీ.ల విస్తీర్ణములో 417.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో నిర్మించబడిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎ. వెంకటరమణ ఓపెన్ ప్లేస్, పశ్చిమం: జి.పి. రోడ్డు. ఉత్తరం: ఎ. మల్లయ్య ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఎ. శ్రీను ఇల్లు. | | |
| 8 | **AP/WGL/KRNR/A000000403 & AP/WGL/KRNR/A000000627.** 1. శ్రీ కాళిదాస్ క్రాంతి....రుణగ్రహీత 2. శ్రీమతి కాళిదాసు ఉమా....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 2-7-38 దిబివాడ, కరీంనగర్, అర్బన్ కరీంనగర్, తెలంగాణ, భారతదేశం 505001<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 24,35,479/- | 17-04-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 26,80,135/-<br>స్వాధీనత తేదీ: 04-11-2024 | రిజర్వ్ ధర రూ.34,30,220/-<br>బయానా రూ.3,43,022/- |
| | స్థిరాస్తి వివరణ: కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు కరీంనగర్ టౌన్, ధోబివాడ (ముకరంపుర) లొకాలిటీ వద్ద ఉన్న 108.33 చ.గ.లు లేదా 90.99 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 732.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నంబర్ 2-7-38 గల ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎస్. బుచాన్ యొక్క ఇం.నెం.2-7-15. పడమర: 30'-00" వెడల్పు రోడ్డు. ఉత్తరం: 10'-00" వెడల్పు రోడ్డు. దక్షిణం: మైసమ్మ ఆలయం. | | |
| 9 | **AP/KRM/JGTL/A000000078 & CO/CPC/CPOF/A000001374.** 1. శ్రీ మాదాసు రాధా....రుణగ్రహీత 2. శ్రీ మాదాసు సాయిరాం ....సహ-రుణగ్రహీత ఇం.నెం:1-4-307 కోరుట్ల జగిత్యాల, టిఎస్, కోరుట్ల, సెమిఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం 505326<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 23,06,380/- | 11-05-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 23,87,523/-<br>స్వాధీనత తేదీ: 05-11-2024 | రిజర్వ్ ధర రూ.27,20,880/-<br>బయానా రూ.2,72,088/- |
| | స్థిరాస్తి వివరణ: జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, కోరుట్ల మున్సిపాలిటీ, కోరుట్ల టౌన్ వద్ద ఉన్న సర్వే నెం. 1239/1 నుండి 9లోని మొత్తం 153.70 చ.గ.లు లేదా 128.50 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి, (రోడ్డు ప్రభావిత ఏరియా 13.82 చ.గ.లు), 139.88 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 683.29 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 683.29 చదరపు అడుగులు కలిగిన నూతనముగా నిర్మిస్తున్న ఆర్‌సిసి గృహం (ఇంటి నెం. ఇంకా కేటాయించబడలేదు). సరిహద్దులు: తూర్పు: 21 అడుగుల వెడల్పు రోడ్డు. పశ్చిమం: నీలి చిన్న వెంకటి ఓపెన్ ప్లేస్, ఉత్తరం: మాచా రాధా భాయ్ అలియాస్ మాచా రాధా ఓపెన్ ప్లేస్, దక్షిణం: మచా రాధా భాయ్ అలియాస్ మచా రాధా ఓపెన్ ప్లేస్. | | |
| 10 | **AP/WGL/WRNG/A000000369.** 1. శ్రీ మాలోతు శ్రీనివాస్..రుణగ్రహీత 2. శ్రీమతి మాలోతు పద్మ..సహ రుణగ్రహీత. 6-120, ఎబి తాండా. చింత నెక్కొండ, వరంగల్ 506122 చింత నెక్కొండ, మెయిన్ రోడ్ దగ్గర, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506122 మరియు ఇంకా: 6-191, అడ్డబాట తండా, చింతనెక్కొండ, వరంగల్, ఎబి తండా, చింతా నెక్కొండ, సెమిఅర్బన్, తెలంగాణ 506122.<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ.7,36,886/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.8,41,489/-<br>స్వాధీనత తేదీ: 05-11-2024 | రిజర్వ్ ధర రూ.16,34,870.40<br>బయానా రూ.1,63,487/- |
| | స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వర్ధన్నపేట్ పరిధిలోని మరియు వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, అడ్డబట్ట తాండ గ్రామం & జిపి వద్ద ఉన్న టైల్స్ ప్లింత్ ఏరియా 401.20 చ.అ.లు, 500.66 చదరపు గజాలు లేదా 418.62 చదరపు మీటర్లు విస్తీర్ణము గల గ్రామ పంచాయతీ ఇం.నెం. 6-191 గల ఖాళీ ప్రదేశముతో గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పర్వతగిరి నుండి చింత నెక్కొండ రోడ్డు. పశ్చిమం: 14'-00" వెడల్పు రోడ్డు. ఉత్తరం: 14'-00" వెడల్పు రోడ్డు. దక్షిణం: మాలోతు బాలు ఇల్లు. | | |
| 11 | **AP/KRM/JGTL/A000000228 & CO/CPC/CPOF/A000002405.** 1. శ్రీ మేడి రాకేష్ గుప్తా....రుణగ్రహీత 2. శ్రీమతి మేడి మధు శ్రీ....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 6-55/4, మెయిన్ రోడ్, మల్లాపూర్, మెట్‌పల్లి, జగిత్యాల్, టిఎస్. 505331, మెట్‌పల్లి అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, భారతదేశం - 505331.<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 21/11/2024 మరియు రూ. 32,76,514/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.33,46,399/-<br>స్వాధీనత తేదీ: 15-02-2025 | రిజర్వ్ ధర రూ.59,15,203/-<br>బయానా రూ.5,91,520/- |
| | స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెట్‌పల్లి అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లాపూర్ గ్రామం మరియు మండలం వద్ద ఉన్న ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1967.07 1967.07 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 350.32 చదరపు అడుగులు, 259.98 చ.గ.లు లేదా 217.36 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 754/6లోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ కలిగిన ఇంటి నెం. 6-55/4 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇట్టేడి పెద్ద గంగారాం ఇల్లు, ఉత్తరం: యెగ్యారపు వెంకటాద్రి ఇల్లు, దక్షిణం: మేడి విశ్వనాథం మరియు ఇతరుల ఇల్లు. | | |
| 12 | **AP/WGL/KMAM/A000000023.** 1. శ్రీ నాగలింగం ప్రొద్దుటూరి ... రుణగ్రహీత 2. శ్రీదేవి ప్రొద్దుటూరి.... సహ రుణగ్రహీత. 1-1-11/1 నర్సంపేట రోడ్ మహబూబాబాద్ మండలం మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్, నర్సంపేట రోడ్, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం 506101<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 26/10/2024 మరియు రూ. 15,88,468/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.17,44,162/-<br>స్వాధీనత తేదీ: 23-07-2024 | రిజర్వ్ ధర రూ.50,60,040/-<br>బయానా రూ.5,06,004/- |
| | స్థిరాస్తి వివరణ: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, హహబూబాబాద్ గ్రామం & రెవెన్యూ పరిధిలోని 69.50 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములో నిర్మించబడిన ఇం.నెం. 1-1-11/1 గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్రొద్దుటూరి సత్య నారాయణ ఇల్లు ఇంటి నెం.1-1-11/ఎ & జాయింట్. పడమర: మొహమ్మద్ ఖాజా స్థలం, ఉత్తరం: పి.డబ్ల్యుడి రోడ్డు. దక్షిణం: ప్రొద్దుటూరి లక్ష్మీ కాంతయ్య ఇల్లు. | | |
| 13 | **AP/KRM/JGTL/A000000094 & CO/CPC/CPOF/A000001757.** 1. శ్రీ పడఘనే సురేష్....రుణగ్రహీత. 2. శ్రీమతి హోప్పే దామిని....సహ-రుణగ్రహీత. ఇం.నం 5-85/1 సుంకెట్, గ్రామీణ, నిజామాబాద్, తెలంగాణ, భారతదేశం 503225.<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 8,26,733/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.8,94,386/-<br>స్వాధీనత తేదీ: 06-11-2024 | రిజర్వ్ ధర రూ.19,80,472/-<br>బయానా రూ.1,98,047/- |
| | స్థిరాస్తి వివరణ: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం, సుంకెట్ గ్రామపంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం.15 లోని డోర్ నెం.6-86/5 లో 221.65 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ తో నిర్మించిన భూమి మరియు ఆర్.సి.సి భవనం (1116.00 చదరపు అడుగులు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల జిపి రోడ్. పశ్చిమం: 18 అడుగుల జిపి రోడ్. ఉత్తరం: ఎస్‌సి కమ్యూనిటీ ఓపెన్ ప్లేస్, దక్షిణం: రవి ఓపెన్ ప్లేస్. | | |
| 14 | **AP/KRM/PDPL/A000000044 & AP/KRM/PDPL/A000000085 & CO/CPC/CPOF/A000001928.** 1. శ్రీ పర్వ ప్రభాకర్....రుణగ్రహీత 2. శ్రీ పర్వ మల్లేశ్వరి....సహ రుణగ్రహీత. ఇం.నెం: 7-3-26, జనగామ, సెమిఅర్బన్, రామగుండం, తెలంగాణ, భారతదేశం - 505206<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 05/11/2024 మరియు రూ.18,68,490/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.17,42,908/-<br>స్వాధీనత తేదీ: 30-01-2025 | రిజర్వ్ ధర రూ.30,21,600/-<br>బయానా రూ.3,02,160/- |
| | స్థిరాస్తి వివరణ: భారతదేశం -505206, తెలంగాణ, జనగామ, రామగుండం. జనగామ, రామగుండం. సెమిఅర్బన్, రామగుండం, ఇం.నెం. 7-3-20, సమీపంలో, రామగుండం మునిసిపాలిటీ ప్రాంతం జనగామ రెవెన్యూ గ్రామం, జనగామ గ్రామం యొక్క ప్రాంతం సర్వే నం: 264/ఎఫ్ విస్తీర్ణం 211.75 చదరపు గజాలు, 177.23 చదరపు మీటర్లకు సమానం, సర్వే నెం: 264/ఎఫ్‌లోని ఓపెన్ ప్లేస్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: విక్రేత ఓపెన్ ప్లేస్ & 5-అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: 12-అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: గుండబోయిన శంకరయ్య ఇల్లు (ఇం.నం. ఇంకా కేటాయించబడలేదు), దక్షిణం: కుడుకల కనుకయ్య ఇల్లు (ఇం.నం: 7-3-20). | | |
| 15 | **AP/WGL/WRNG/A000000331.** 1. శ్రీ పట్టాపురం శివ కుమార్ ....రుణగ్రహీత 2. శ్రీమతి మిడిదొడ్డి సంధ్య....సహ రుణగ్రహీత. 2-20, వడ్లకొండ, పర్వతగిరి వరంగల్ వడ్లకొండ, గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506365<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 07/06/2024 మరియు రూ. 8,82,736/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.12,20,873/-<br>స్వాధీనత తేదీ: 22-10-2024 | రిజర్వ్ ధర రూ.15,84,480/-<br>బయానా రూ.1,58,448/- |
| | స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వర్ధన్నపేట్- 506365 పరిధిలోని వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామం & జిపి వద్ద ఉన్న 518.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 302.00 చదరపు గజాలు లేదా 252.00 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ కలిగిన ఇల్లు ఇంటి నంబర్ 2-26 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పార్వతగిరి నుండి ఉప్పరపల్లి క్రాస్ రోడ్, పశ్చిమం: కందికొండ కొమురయ్య ఓపెన్ ప్లేస్, ఉత్తరం: పట్టపురం రమేష్ ఇల్లు, దక్షిణం: సిసి రోడ్. | | |
| 16 | **AP/WGL/KMAM/A000000078.** 1. శ్రీ ప్రసాద్ గోత్రు....రుణగ్రహీత 2. శ్రీమతి కళ్యాణి గోత్రు....సహ-రుణగ్రహీత. 7-152, అంబేద్కర్ నగర్, కల్లూరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గ్రామీణ, కల్లూరు, తెలంగాణ, భారతదేశం-507209<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 7,72,384/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.8,85,408/-<br>స్వాధీనత తేదీ: 20-12-2024 | రిజర్వ్ ధర రూ.13,69,600/-<br>బయానా రూ.1,36,960/- |
| | స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం-507209, ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు గ్రామం, అంబేద్కర్ నగర్, ఆర్‌సిసి 215 చదరపు అడుగులు మరియు టిన్:305 చదరపు అడుగులు, మొత్తం 520 చదరపు అడుగులు, విస్తీర్ణం 226.66 చదరపు గజాలు లేదా 189.51 చదరపు మీటర్లు, కొత్తగా నిర్మిస్తున్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కృపానందం ఇల్లు.. పడమర: భాస్కర్ రావు ఇల్లు. ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: జి కాంతయ్య ఇల్లు. | | |
| 17 | **AP/KRM/JGTL/A000000004.** 1. శ్రీ రాజన్న గుమ్ముల.... రుణగ్రహీత 2. శ్రీ గుమ్ముల భాగ్యలక్ష్మి....సహ-రుణగ్రహీత ఇంటి సంఖ్య: 4-3-45/బి, బీట్ బజార్, జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం - 505327<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 09/07/2024 మరియు రూ. 12,98,990/- | 26-09-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.15,20,211/-<br>స్వాధీనత తేదీ: 19-10-2024 | రిజర్వ్ ధర రూ.56,64,400/-<br>బయానా రూ.5,66,440/- |
| | స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల పరిధిలోని జగిత్యాల మున్సిపాలిటీ క్రింద జగిత్యాల టౌన్ & జిల్లా, శివారు వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఏరియా 315.00 చగ..లు 263.38 చ.మీ.లు, ఓపెన్ ఏరియా 143.98 చ.గ.లు 120.38 చ.మీ.లు, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి 1539.23 చ.అ.లు, 171.02 చ.గ.లు 143.00 చ.మీ.లు ప్లింత్ ఏరియా కలిగిన సర్వే నెం. 1410లోని నెం.4-3-45/8:ఎన్ గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: గుమ్ముల శివ కుమార్ స్థలం, పశ్చిమం: వి. వెంకటి ఇల్లు (హౌస్ నెం.4-3-45/ఎ), ఉత్తరం: 26 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: హన్మంఢ్లు ఇల్లు (హౌస్ నం. 4-3-41). | | |
| 18 | **AP/WGL/WRNG/A000000463.** 1. శ్రీ రాజేష్ అట్టెం....రుణగ్రహీత 2. శ్రీమతి వనితా అట్టెం....సహ-రుణగ్రహీత ఇంటి నెం. 3-63, బారిగలపల్లి, ఇంచర్ల, ములుగు, ములుగు సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506352<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 8,18,723/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.9,65,989/-<br>స్వాధీనత తేదీ: 18-12-2024 | రిజర్వ్ ధర రూ.19,18,513/-<br>బయానా రూ.1,91,851/- |
| | స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా ములుగు మరియు సబ్ రిజిస్ట్రార్ ములుగు పరిధిలోని ములుగు మండలం జిల్లా, బరిగలనిపల్లి (ఇంచెర్ల) జిపి గ్రామం వద్ద ఉన్న 188.83 చదరపు గజాలు లేదా 157.99 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ ఇం.నెం. 3-63 కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి రాజయ్య భూమి. పశ్చిమం: జి.పి. రోడ్డు. ఉత్తరం: కె సాంబయ్య ఇల్లు. దక్షిణం: సిహెచ్.శేఖర్. | | |
| 19 | **AP/WGL/WRNG/A000000465.** 1. శ్రీ రమేష్ ఒగ్గు....రుణగ్రహీత 2. శ్రీమతి భాగ్యశ్రీ ఒగ్గు....సహ రుణగ్రహీత 3. శ్రీ సాయిప్రసన్న ఒగ్గు....సహ రుణగ్రహీత. ఇం.నెం. 7-7-150/ఎ, జమ్మికుంట, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం-505122. ఇంకా: ఇం.నెం. 1-3-6, జమ్మికుంట గ్రామం మరియు మండలం, కరీంనగర్ జిల్లా, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం-505122<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 09-07-2024 మరియు రూ. 30,63,054/- | 23-04-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.31,86,245/-<br>స్వాధీనత తేదీ: 01-10-2024 | రిజర్వ్ ధర రూ.37,17,476/-<br>బయానా రూ.3,71,748/- |
| | స్థిరాస్తి వివరణ: హుజురాబాద్ ఎస్ఆర్ఓ మరియు కరీంనగర్ డిఆర్ఓ- 505122 పరిధిలోని తెలంగాణ, కరీంనగర్ జిల్లా, జమ్మికుంట గ్రామం, మండలం మరియు మున్సిపాలిటీ, మేధారివడ్డ వద్ద 95.38 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 801.08 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 388.87 చదరపు అడుగులు కలిగిన ఇల్లు నం. 1-3-6తో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎంపి రోడ్డు, పశ్చిమం: ఎంపి రోడ్డు, ఉత్తరం: వడ్లకొండ సాయిలు యొక్క ఇం.నెం.1-3-7, దక్షిణం: గైని రాజమల్లమ్మ ప్లాట్. | | |
| 20 | **AP/WGL/WRNG/A000000575.** 1. శ్రీమతి స్వర్ణలత సిద్ధి... .రుణగ్రహీత 2. శ్రీ సిద్ధి చక్రపాణి....సహ రుణగ్రహీత. ఇం.నెం. 2-24, కొండపర్తి, కాజీపేట, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506003<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 5,37,996/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.7,00,301/-<br>స్వాధీనత తేదీ: 04-11-2024 | రిజర్వ్ ధర రూ.7,61,120/-<br>బయానా రూ.76,112/- |
| | స్థిరాస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ పరిధిలోని వరంగల్ జిల్లా, ఐనవోలు మండలం, కొండపర్తి గ్రామం వద్ద ఉన్న 65.14 చదరపు గజాలు లేదా 54.46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ఇంటి నెం.2-24 కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: [illegible] | | |
| 21 | **AP/WGL/WRNG/A000000077.** 1. శ్రీ సంతోష్ కుమార్ కుచన .... రుణగ్రహీత 2. శ్రీ భవానీ కుచన .... సహ రుణగ్రహీత. 18-7-1, కరీమాబాద్, కరీమాబాద్, గుండుబావి, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506002<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 07/06/2024 మరియు రూ. 10,33,436/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.12,19,273/-<br>స్వాధీనత తేదీ: 19-10-2024 | రిజర్వ్ ధర రూ.19,20,880/-<br>బయానా రూ.1,92,088/- |
| | స్థిరాస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వరంగల్ (ఫోర్ట్) పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎ.సి. షీట్ రూఫ్ నిర్మాణం, 114.00 చదరపు గజాలు, 95.31 చదరపు మీటర్లకు సమానం మరియు ప్లింత్ ఏరియా 560.00 చ.అ.లు వరంగల్ సిటీ & (అర్బన్) జిల్లా, కరీమాబాద్, గుండు బావి వద్ద ఉన్న జి.డబ్ల్యు.ఎం.సి. ఇం.నెం. 18-7-1 గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఎ.సి. షీట్ రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30-0" వెడల్పు రోడ్, పడమర: వి. శ్రీనివాస్ ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్, ఉత్తరం: 18-0" వెడల్పు రోడ్, దక్షిణ: కె. సదానందం యొక్క ఇం.నెం.18-7-2. | | |
| 22 | **AP/WGL/WRNG/A000000275 & CO/CPC/CPCO/A000000169.** 1. శ్రీ సిలువేరు ప్రవీణ్ కుమార్ .... రుణగ్రహీత 2. శ్రీ సిలువేరు రమ్య .... సహ రుణగ్రహీత. నెం. 2-121 గొర్రెకుంట గీసుకొండ వరంగల్ ప్రస్తుత చిరునామా నెం. 45-7-128 గొర్రెకుంట, గీసుకొండ వరంగల్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506006. ఇంకా: ప్లాట్ నెం.2, సర్వే నెం 581. హెచ్.నెం.485-7-12. మున్సిపల్ ఇం.నెం. 45-7-10/1 (పాత) పి.పి. ఇం.నెం. 7-10/1 (పాతది), గొర్రెకుంటలో ఉంది, గీసుకొండ మండలం, వరంగల్ రూరల్ జిల్లా. సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506006.<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/10/2024 మరియు రూ.13,92,680/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.14,64,371<br>స్వాధీనత తేదీ: 22-01-2025 | రిజర్వ్ ధర రూ.31,79,200/-<br>బయానా రూ.3,17,920/- |
| | స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ వరంగల్ పరిధిలోని తెలంగాణ, వరంగల్ రూరల్ జిల్లా, గీసుగొండ మండలం, గొర్రెకుంట గ్రామం, సర్వే నెం. 581 లోని డోర్ నంబర్ 45-7-128 (కొత్తది), మున్సిపల్ హౌస్ నంబర్ 45-7-10/1 (పాతది), జి.పి. హౌస్ నంబర్ 7-10/1 (పాతది) గల 178 చ.గ.ల భూమిలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. 970.00 చ.అ.ల సరిహద్దులు: తూర్పు: ఎస్ శ్రీలత యొక్క ఓపెన్ ప్లాట్ (పార్ట్ 2). పశ్చిమం: ప్రేమ్‌కుమార్ శెట్టి యార్ యొక్క ఓపెన్ ప్లాట్ (పార్ట్ 2). ఉత్తరం: జి. మల్లయ్య యొక్క హౌస్ నంబర్ 45-7-123. దక్షిణం: ఉన్న 80"-0" వెడల్పు రోడ్డు. | | |
| 23 | **AP/WGL/WRNG/A000000127.** 1. శ్రీలత బానోత్....రుణగ్రహీత. 2. శ్రీ రవీందర్ ధరావత్....సహ-రుణగ్రహీత. 12-186/1, తొర్రూర్, మెయిన్ రోడ్, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం-506163<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 6,53,845/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.6,93,870/-<br>స్వాధీనత తేదీ: 23-12-2024 | రిజర్వ్ ధర రూ.20,44,853/-<br>బయానా రూ.2,04,485/- |
| | స్థిరాస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ మహబూబాబాద్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ అధికార పరిధిలోని మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, తొర్రూర్ రెవెన్యూ గ్రామం, తొర్రూర్ గ్రామ పంచాయతీ వద్ద ఉన్న జి.పి. ఇంటి నెం. 12-186/1 గల 75 చ.గ.ల ప్లాట్ ఏరియాలో 253.37 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ధరావత్ లక్ష్మి యొక్క ఇంటి నెం.12-186. పశ్చిమం: సునావత్ షాజాజీ ఇల్లు. ఉత్తరం: 20 అడుగుల జి.పి. రోడ్, దక్షిణం: వస్త్రాం శ్రీనివాస్ ఇల్లు. | | |
| 24 | **AP/WGL/KMAM/A000000049.** 1 శ్రీ వీరస్వామి చింతమల్ల ...రుణగ్రహీత 2. శ్రీమతి ధనలక్ష్మి చింతమల్ల....సహ-రుణగ్రహీత. 11-6-149/ఎ, మేకలబాద పార్క్-2, ఖమ్మం, మెయిన్ రోడ్, రూరల్, ఖమ్మం, తెలంగాణ, భారతదేశం - 507001<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 02/05/2024 మరియు రూ. 5,80,374/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.7,56,596/-<br>స్వాధీనత తేదీ: 21-10-2024 | రిజర్వ్ ధర రూ.11,89,300/-<br>బయానా రూ.1,18,930/- |
| | స్థిరాస్తి వివరణ: తెలంగాణ, ఖమ్మం జిల్లా, నెహ్రూనగర్, శివారు, మేకలబండ పార్క్-2 వద్ద ఉన్న ఇం.నెం. 11-6-149/ఎ గల 143.50.00 చదరపు గజాలు లేదా 119.98 చదరపు మీటర్లు విస్తీర్ణము గల నిర్మిస్తున్న ఇం.నం: 11-6-149/ఎ యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి గల్లీ, పశ్చిమం: పావురాల రాములు ఇల్లు., ఉత్తరం: ఇతరుల ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఆంథోటి లక్ష్మయ్య ఇల్లు. | | |
| 25 | **AP/WGL/WRNG/A000000078.** 1. శ్రీ వినీత్ గోర్రే....రుణగ్రహీత 2. శ్రీ ఆడమ్ గోర్రే....సహ-రుణగ్రహీత 3. శ్రీమతి పావని గోర్రే....సహ-రుణగ్రహీత. 10-20, దామెర, ఎల్కతుర్తి, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 505476<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 5,73,552/- | 11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.6,04,076/-<br>స్వాధీనత తేదీ: 20-12-2024 | రిజర్వ్ ధర రూ.22,10,231/-<br>బయానా రూ.2,21,023/- |
| | స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ భీమదేవరపల్లి పరిధిలోని వరంగల్ అర్బన్ జిల్లా, ఎల్కతుర్తి మండలం, దామెర రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 619.92 చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియాతో కవర్ చేయబడిన సర్వే నెం. 38/1 లోని 10-20 382.78 చదరపు గజాలు లేదా 320.04 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి నెం. 10-20 గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జిపి రోడ్డు.. పడమర: గొర్రె కొమ్రయ్య ఇల్లు, ఉత్తరం: గొర్రె దేవయ్య ఇల్లు. దక్షిణం: యెల్లయ్య ఇల్లు. | | |
| 26 | **AP/WGL/WRNG/A000000462.** 1. శ్రీ విరాగోని రాజు....రుణగ్రహీత 2. శ్రీమతి విరాగోని సరిత....సహ-రుణగ్రహీత. 18-3-238/7 & 9/1 కాశికుంట కరీంబాద్ వరంగల్, పట్టణం, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506002<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 30/07/2024 మరియు రూ. 7,58,160/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.7,63,366/-<br>స్వాధీనత తేదీ: 04-11-2024 | రిజర్వ్ ధర రూ.13,25,112/-<br>బయానా రూ.1,32,511/- |
| | స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ వరంగల్ ఫోర్ట్ పరిధిలోని ఆధార్ నంబర్.5389 8926 0170, వరంగల్ జిల్లా, కరీమాబాద్, కాశీకుంట, నివాస భూమి 68.29 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన జిడబ్ల్యుఎంసి ఇం.నెం. 18-3-238/789/1తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18-3-238/7/9 (భాగం), పశ్చిమం: ఇతరుల ఇల్లు ఉత్తరం: 20-0 వెడల్పు రోడ్డు, దక్షిణం: సయ్యద్ షా అలీ యొక్క ఇం.నం. 18-3-255. | | |
| 27 | **AP/KRM/JGTL/A000000258.** 1. శ్రీ యల్లా జల....రుణగ్రహీత 2. శ్రీ యల్లా మహిపాల్ రెడ్డి....సహ-రుణగ్రహీత. 4-51/7, ముత్యంపేట, మల్లియల్ జగిత్యాల్, అర్బన్, తెలంగాణ, భారతదేశం - 505452<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 27/11/2024 మరియు రూ. 9,84,173/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.10,74,366/-<br>స్వాధీనత తేదీ: 12-03-2025 | రిజర్వ్ ధర రూ.16,48,526/-<br>బయానా రూ.1,64,853/- |
| | స్థిరాస్తి వివరణ: కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లియాల్ మండలం, ముత్యంపేట శివారు & జిపి వద్ద ఉన్న 546.57 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, మొత్తం 287.34 చదరపు గజాలు లేదా 240.25 చదరపు మీటర్లు విస్తీర్ణము కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 4-51/7 గల ఆస్తి యావత్తు, ఆస్తి సరిహద్దులు: తూర్పు: యల్లా మల్లా రెడ్డి ఓపెన్ ప్లేస్, పశ్చిమం: యల్లా తిరుపతి రెడ్డి ఇల్లు & ఓపెన్ ప్లేస్ & రోడ్డు, ఉత్తరం: కాంధారి ముత్యం రెడ్డి ఓపెన్ ప్లేస్, దక్షిణం: యజమానుల ఇల్లు. | | |
| 28 | **AP/KRM/JGTL/A000000116.** 1. శ్రీమతి మొలంగూర్ దివ్య వాణి రుణగ్రహీత 2. శ్రీ మొలంగూర్ బాబు గౌడ్....సహ-రుణగ్రహీత. హౌ 1-4-261/2 చైతన్య నగర్ మెట్‌పల్లి జగిత్యాల, సెమిఅర్బన్, తెలంగాణ, భారతదేశం - 505325. మరియు ఇంకా: ఇం.నెం. 2-1-బిఎ0017 సర్వే నం. 1343/ఎ, ప్లాట్ నం. 7 గంగా లక్ష్మీ సీడ్స్ ఏరియా మెట్‌పల్లి జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ భారతదేశం - 505325<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 05.06.2024 మరియు రూ. 20,53,688/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.21,95,037/-<br>స్వాధీనత తేదీ: 20-09-2024 | రిజర్వ్ ధర రూ.24,41,760/-<br>బయానా రూ.2,44,176/- |
| | స్థిరాస్తి వివరణ: జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, మెట్‌పల్లి మున్సిపాలిటీ, మెట్‌పల్లి టౌన్, సర్వే నెం. 1343/ఎలోని 144 చ.గ.లు లేదా 120.39 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 120 చ.గ.ల విస్తీర్ణము గల భూమి (రోడ్డు ప్రభావిత ఏరియా 24 చ.గ.లు) లోని ప్లాట్ నెం. 7 పై 604.71 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన భూమి, ఇం.నెం. 2-1-బిఎ0017 గల ఆర్.సి.సి. ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కల్లెడ నారాయణ యొక్క ఇల్లు, ఇంటి నెం. కేటాయించబడలేదు. పశ్చిమం: 18" వెడల్పు రోడ్డు. ఉత్తరం: ద్యావరశెట్టి సంతోష్ ఇల్లు, పి.నం.6. దక్షిణం: పిట్టల నరేందర్ ఇల్లు, పి.నం.8. | | |
| 29 | **AP/WGL/WRNG/A000000129.** 1. శ్రీమతి లక్ష్మి కొండ.... రుణగ్రహీత 2. శ్రీ సత్య నారాయణ కొండ....సహ-రుణగ్రహీత. 1-13-360, యెల్లముల రోడ్డు, బస్ స్టాండ్ దగ్గర, అర్బన్, జనగాం, తెలంగాణ, భారతదేశం - 506167.<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 27/02/2024 మరియు రూ. 10,74,435/- | 26-09-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.13,61,708/-<br>స్వాధీనత తేదీ: 23-07-2024 | రిజర్వ్ ధర రూ. 14,78,400/-<br>బయానా రూ.1,47,840/- |
| | స్థిరాస్తుల వివరణ: జాయింట్ సబ్ రిజిస్ట్రార్-5, జనగాం, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వరంగల్ అధికార పరిధిలోని జనగాం జిల్లా, జనగాం టౌన్ మరియు మండలం వద్ద ఉన్న మొదటి అంతస్తులో 456.00 చ.అ.లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 456.00 చ.అ.లు ప్లింత్ ఏరియాతో సర్వే నెం. 429, 436 మరియు 432 లలోని ప్లాట్ నెం. 168లో 80.00 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియాలో ఇం.నెం. 1-12-బిఎ0019 గల ఇల్లు. సరిహద్దులు:- తూర్పు: ప్లాట్ నెం. 164, పశ్చిమం: రోడ్డు. ఉత్తరం: ప్లాట్ నెం. 167, దక్షిణం: ప్లాట్ నెం. 169. | | |
| 30 | **AP/WGL/KMAM/A000000065.** 1. శ్రీమతి మంజుల కుక్కల....రుణగ్రహీత 2. శ్రీ ఆనంద రావు కుక్కల....సహ-రుణగ్రహీత. 2-629/2, బోదులబండ జీపి, నేలకొండపల్లి, మెయిన్ రోడ్, రూరల్, నేలకొండపల్లె, తెలంగాణ, భారతదేశం - 507160<br>డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 02/05/2024 మరియు రూ. 7,84,571/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.8,83,356/-<br>స్వాధీనత తేదీ: 19-10-2024 | రిజర్వ్ ధర రూ.13,83,648/-<br>బయానా రూ.1,38,365/- |
| | స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం- 507160, ఖమ్మం జిల్లా, నెలకొండపల్లి మండలం, బోదులబండ గ్రామం వద్ద ఉన్న 153-47 చదరపు గజాలు లేదా 128.32 చదరపు మీటర్లు విస్తీర్ణము గల ఇం.నెం. 2-629/2 గల నూతనముగా నిర్మిస్తున్న గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఎరికి జకరయ్య ఇల్లు, పశ్చిమం: జిపి రోడ్., ఉత్తరం: కుక్కల నాగయ్య ఇల్లు, దక్షిణం: కుక్కల ఈదయ్య ఇల్లు | | |

**చెల్లింపు విధానం: - అన్ని చెల్లింపులు కరీంనగర్‌లో చెల్లించబడేలా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చేయబడతాయి.**

ప్రత్యేక సూచనలు/జాగ్రత్త: బిడ్డర్లు తమ సొంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ చేయడాన్ని నివారించాలి. అటువంటి సందర్భాలలో బిడ్డర్ వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించదు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్ విద్యుత్ సరఫరా [illegible]

[illegible]

ప్రదేశం: తెలంగాణ తేదీ: 24.04.2025 సం/-అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: [illegible]

# భారతదేశంలో ఫాసిజం – కారణాలు

సంపాదకీయం

భారత దేశంలో ఫాసిజం ఎదగటానికి కారణాలు ఏమిటనేది ఇప్పుడు అందరూ తేల్చుకోవాల్సిన విషయం. అది తెలితేనే ఫాసిజానికి వ్యతిరేక పోరాటాన్ని సరిగ్గా చేపట్టవచ్చు. యూరప్ దేశాల్లో ఫాసిజం రావడానికి ఆర్థిక విషయాలే కారణం అయ్యాయి కాబట్టి భారతదేశంలో కూడా ఫాసిజానికి మూలాలను ఆర్థిక కారణాల్లోనే వెతకటానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు. ఈ దేశంలో ఫాసిజం తలెత్తటానికి కారణం ఆర్థిక అంశాలే అని చెప్పాలంటే పెట్టుబడిదారీ విధానం సంక్షోభం లోనైనా ఉండాలి లేదా 'సామ్రాజ్యవాద భారతదేశం' సంక్షోభంలోనైనా ఉండాలి లేదా ప్రజలు పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోల్చక తప్పదని, వర్గ పోరాటాలు తీవ్రతరమైనా చేసి ఉండాలి. సామాజిక, ఆర్థిక విషయాల పట్ల కొద్దిపాటి అవగాహన ఉన్న ఎవరైనా ఈ దేశంలో ఇప్పుడు ఈ మూడూ లేవని చెప్పటానికి పెద్ద పరిశోధన చేయక్కర్లేదు. గత ఏడెనిమిది దశబ్దాలుగా ఈ దేశంలో పెరిగిన పారిశ్రామికీకరణ వల్ల లక్షలాది గ్రామాలలోని కోట్లాదిమంది శ్రామిక ప్రజలు కులవ్యవస్థతో ముడిపడిన ఆర్థికవ్యవస్థ, అణచివేత, అవమానాలు, కడుపు నింపుకోవడానికి సరిపడా తిండిలేని స్థితి నుండి మారి, ఈ రోజు మెరుగైన స్థితికి చేరారు. చాలామంది చదువుకుని, చదువు లేకపోయినా పట్టణాలకు వలస వెళ్ళి, కులవృత్తికి సంబంధం లేని గౌరవప్రదమైన ఉద్యోగాలనూ, ఉపాధులనూ పొందగలిగారు. కనీసం, దేశ స్వాతంత్ర కాలం నాటి మిశ్రమ ఆర్థిక విధానం అలాగే కొనసాగి ఉన్నా ఈ సరళి మరింత వేగంగా, మరింత అభివృద్ధిదాయకంగా జరిగి ఉండేది. ప్రధానంగా తొంబైల తర్వాత ఉద్యోగాలను కల్పించే ఉత్పత్తి, సేవా రంగాలన్నీ వేగంగా ప్రభుత్వ యాజమాన్యం నుండి ప్రైవేటు యాజమాన్యంలోకి వెళ్లిపోయాయి. దేశీ, విదేశీ కార్పొరేట్ ప్రైవేట్ కంపెనీలన్నీ ఇప్పుడు వస్తు ఉత్పత్తి కంటే సేవా రంగాల్లో ఎక్కువ లాభాలను గడిస్తున్నాయి. రెండింటిలోనూ ప్రత్యక్ష మానవ శ్రమ ద్వారా కంటే అత్యాధునిక యంత్రీకరణ ద్వారా ఎక్కువ పని జరుగుతున్నది. అలాగే, మానవ శ్రమదోపిడీ కంటే సహజ వనరులను హస్తగతం చేసుకోవటం ద్వారా కార్పొరేట్లు తమ సంపదను అనేక రెట్లకు పెంచుకుంటున్నారు. ఫలితంగా ప్రజలకు కొన్ని ఉపాధులు దొరుకుతున్నా, గతంలో దొరికినన్ని భద్రత కలిగిన ఉద్యోగాలు దొరకటం లేదు. ప్రజలు సహజ వనరుల మీద కలిగి ఉన్న సమిష్టి హక్కును కోల్పోతున్నారు. లక్షలాది మంది విస్తాపనకు గురవుతున్నారు.

ఇది ఆదర్శనీయమైన అభివృద్ధి నమూనా కాదని, ఇది విధ్వంసకర అభివృద్ధి అని కొంతమందికే తెలుసు. సామాన్య ప్రజలకుమాత్రం ఆ సమయానికి ఉన్న స్థితి నుంచి మెరుగైన స్థితికి వెళ్లటమే తెలుసు. అందువల్ల వాళ్లు పట్టణాలకు వలసలు వెళ్ళైనా మెరుగైన జీవితం వెతుక్కుంటున్నారు. ఈ వలసలను పెట్టుబడిదారులు ఉద్దేశ్య పూర్వకంగా కూడా ప్రోత్సహించవచ్చు. వ్యక్తులుగా కొంతమంది, వారికి అబ్బిన చైతన్యంతో, ఇంతకంటే మెరుగైన సమాజం కోసం ఈ కొత్త శ్రమ దోపిడీనీ, వనరుల దోపిడీనీ వ్యతిరేకించవచ్చు. కానీ నష్టపోతున్న విశాల ప్రజా రాశులు తమని ఈ ఆర్థిక వ్యవస్థ బాధిత వర్గంగా భావించుకోవటం లేదు. ఢిల్లీ పరిసర ప్రాంతాలలో జరిగిన రైతాంగ పోరాటాలు, బస్తర్ లో కార్పొరేట్ల ఖనిజ దాహానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆదివాసి పోరాటాలు మినహాయిస్తే, కారణాలేమైనా, దేశంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా చెప్పుకోదగ్గ పోరాటాలు నమోదు కాకపోవటాన్ని మనం గమనించాలి. కాబట్టి, పెట్టుబడి దారీ వ్యవస్థకు తక్షణం ఈ దేశ ప్రజలతో వచ్చిన ముప్పేమీ లేదు. మరో రకంగా చెప్పాలంటే ఈ కాలంలోని సగటు పౌరుల ఆర్థిక స్థాయి పాత తరాలు కలిగి ఉండిన స్థాయి కంటే పెరిగిందిగానీ తగ్గలేదు. ఈ విషయాన్ని వారు ఖర్చు చేసే విధానాన్ని బట్టి కూడా అంచనా వేయవచ్చు. ప్రజల్లో లేని ఆర్థిక సంక్షోభం ఈ దేశపు ఫాసిజాన్ని వివరించలేదు. అంటే, ఆర్థిక శక్తులు ఈ దేశపు ఫాసిజానికి కారణం కాదు. కనీసం ప్రాథమిక కారణం కాదు. అయితే, గత మూడున్నర దశాబ్దాలనుండి దేశంలో అంతర్జాతీయ కార్పొరేట్ల కోసం అమలైన ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు తెచ్చిన మార్పులు ఇక్కడి జాత్యహంకార వర్గాలు మరింత బలపడటానికి బాగా తోడ్పడ్డాయి. ఈ పరిణామం పరోక్షంగా పాసిజానికి మార్గం సుగమం చేసింది.

సాధారణంగా ఆయా దేశాల్లోని రాజకీయ సంక్షోభం లేదా అనిశ్చితి వంటివి కూడా ఫాసిజం తలెత్తటానికి కారణాలౌతాయి. అయితే, ఈ దేశంలో అటువంటి పరిస్థితి ఎమర్జెన్సీ సమయంలో కొద్దికాలం తప్ప ఎన్నడూ లేదు. నిజానికి ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థల్లో సంక్షోభమే యూరోప్ దేశాల్లో ఫాసిజానికి కారణమయ్యాయి. కానీ మనదేశంలో ఈ రెండూ లేకుండానే మనం ఫాసిజంలోకి వచ్చేశాం. అదే మనదేశ ప్రత్యేకత. అయితే ఎవరి అవసరం ఈ దేశాన్ని ఈ తరహా ఫాసిజంలోకి నడిపిస్తున్నదో తెలుసుకోవాలంటే ఈ దేశ చరిత్రలోకి వెళ్ళాల్సిందే. ఈ దేశంలోని సామాజిక వ్యవస్థ, ఆ వ్యవస్థలో తరతరాలుగా ఆధిపత్యాన్ని కొనసాగించిన వర్గాల స్వభావాన్ని పక్కనబెట్టి ఇక్కడ జరిగే ఏ పరిణామాన్నీ అర్థం చేసుకోలేం. ఇక్కడ రెండు వేల సంవత్సరాలపాటు జనాభాలో పది శాతం కూడా లేని బ్రాహ్మణ, క్షత్రియ, సంపన్న వైశ్య, శూద్ర భూస్వామ్య వర్గాలవారు మిగిలిన తొంబై శాతం ప్రజలపై అంతులేని సామాజిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను అమలు చేశారు. ఈ మనువాద ప్రియులకు ముస్లిం, బ్రిటీష్ పాలకులను తరిమి వేయటం మీద కంటే, వాళ్ళకు సామంతులుగా ఉంటూ అయినా, స్థానిక అణగారిన ప్రజలను తమ కాళ్ల కింద తొక్కి పెట్టటంలోనే ఎక్కువ ఆసక్తి ఉండింది. ఇప్పటికీ వారి విధానం అదే. వీళ్ళ ఆధిపత్య దాహానికి తొంబై శాతం ప్రజలను చదువు లేకుండా, గౌరవం లేకుండా, ఆర్థికంగా మరింత పై స్థాయికి ఎదిగే అవకాశం లేకుండా చేశారు. రెండు వేల ఏళ్ల వారి సుదీర్ఘ ఆధిపత్యానికి రెండు వందల ఏళ్ల నుండి బీటలు వారటం మొదలైంది. బ్రిటీష్ వారు సృష్టించిన ఆధునిక ఉద్యోగ, ఉపాధి, విద్యా, రాజకీయ అవకాశాలు ఒక వైపు, ఆ ఫలితంగా ఎదిగిన సంఘ సంస్కర్తలు, సామాజిక విప్లవకారుల తిరుగుబాట్లు మరొకవైపు బ్రాహ్మణీయ వర్గాలకు సామాజికంగా అందరిలో ఒక్కరిగా మాత్రమే బ్రతకాల్సిన పరిస్థితుల్ని తీసుకువచ్చాయి. ఆధునిక ప్రజాస్వామిక వాదుల భారత జాతీయవాదం సైతం వర్ణధర్మ బ్రాహ్మలకు రుచించలేదు. తాము తరతరాలుగా అనుభవించిన ఆధిపత్యం చేజారటాన్ని ఆ వర్గాలు జీర్ణించుకోలేక పోయాయి. వారికి మద్దతుగా కమ్యూనిస్టుల నుండీ, నక్సలైట్ల నుండీ ఎదురైన దెబ్బలతో గాయపడుతూ, విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా తమతో సమాన స్థాయికి నిమ్నకులాలు చేరటాన్ని జీర్ణించుకోలేకపోతున్న శూద్ర సంపన్న కులాలు తోడయ్యాయి. ఈ అగ్ర వర్ణ, అగ్రకులాలు కలిసి తమ గత వైభవాన్ని తిరిగి, ఆధునిక కాలానికి తగినట్టుగా పునరుద్ధరించుకుని, సుస్థిరం చేసుకునే ప్రయత్నమే హిందుత్వ. దానికి ఆకర్షణీయమైన పేరే హిందూ ధర్మ పరిరక్షణ. ఈ ప్రాజెక్టుకు గత వంద సంవత్సరాల నుండి విజయవంతంగా నాయకత్వం వహిస్తున్న సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఆరెస్సెస్ సిద్ధాంతాన్ని దేశంలోని అగ్రకులాలు బాగా ముందుకు తీసుకుపోయాయి. మంద బలం కోసం బీసీలనూ, గిరిజనులనూ, ఆ తరువాత దళితులనూ ఒక పథకం ప్రకారం కలుపుకున్నారు. అంటే ఏ వర్గాలతో తాము ఊరేగే పల్లకీ మోయబడాలో ఆ వర్గాలతోనే ఆ సంస్కృతి చాలా గొప్పదని నమ్మింప చేయగలిగారు. పాలక వర్గాల సంస్కృతే అత్యున్నత సంస్కృతి అనుకుంటున్న నిమ్న వర్గాలు అనుకరణ జాడ్యంలో పడి తమను తాము మర్చిపోతున్నారు.


అగ్రవర్ణ, అగ్రకుల శక్తుల లక్ష్యం హిందూ రాజ్యాన్ని పునరుద్ధరించటం. అందులో పై మూడు వర్ణాలు, వాళ్లకు అవకాశం లేనిచోట శూద్ర అగ్రకులాలూ ఏ శ్రమా చేయకుండా సంపదనూ, అధికారాన్నీ, గౌరవాన్నీ , సర్వసుఖాలనూ అనుభవించాలి. హిందూ మతంలోని మిగతా శూద్ర ప్రజలంతా వారికి సేవలు చేయాలి. అదే హిందూ రాజ్యంలో జరిగేది. అందుకోసం హిందూ ధర్మమే గొప్పదని ప్రచారం చేయాలి. హిందూ ధర్మంలో నూటికి తొంభై శాతం మందికి నష్టం తప్ప లాభమేమీ లేకపోయినా, అందులో ఏదో గొప్పతనం ఉండే ఉంటుందని అంతా నమ్మేలా ఉదరగొట్టాలి. అది నమ్మిన తర్వాత హిందూ ధర్మ గొప్పతనం ఫలానా వారి వల్ల ప్రమాదంలో పడిందని, అందరికీ ఒక బూచి శత్రువును చూపించాలి. ఆ బూచి ముస్లిమ్స్ కావచ్చు, క్రిస్టియన్స్ కావచ్చు, కమ్యూనిస్టులు కావచ్చు, హేతువాదులు కావచ్చు. సాధారణంగా సందర్భాన్ని బట్టి, స్థలాన్ని బట్టి ఈ వర్గాల్లో ఏదో ఒక దాన్ని ఎంచుకుంటారు. వారి మీద అకారణమైన, విపరీతమైన ద్వేషాన్ని హిందూమత అనుయాయుల్లో పెంచుతారు. అందుకోసం అంతులేని అబద్ధాలు, అతిశయోక్తులు, వక్రీకరణలకు దిగుతారు. ఫలితంగా మత ఆధారిత విద్వేషం పెరుగుతుంది. ప్రైవేట్ హింసకూ, మూకదాడులకూ, అణచివేతకూ, అవమానాలకూ, భయాలకూ లక్ష్యిత గ్రూపులు గురవుతుంటాయి. ఇలా మెజారిటీ ప్రజలను మతప్రాతిపదికన తమ వైపుకు తిప్పుకునే బ్రాహ్మణ, అగ్రకుల జాత్యహంకార వర్గాలు ఇక్కడ అధికారంలోకి వచ్చారు.

ఈ హిందూత్వ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు పరిపాలనలో ఉన్న అధికార గణమంతా వీరి సిద్ధాంతాలకు ఐచ్చికంగా సహకరించటమో లేక లొంగిపోవటమో జరుగుతున్నది. రాజ్యాంగ సంస్థలన్నీ మతతత్వ సంస్థల చెప్పుచేతుల్లోకి వెళ్లి రాజ్యాంగాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ నిరర్ధకం చేస్తున్నాయి. ప్రజలు ఎప్పుడైనా తమ హక్కుల కోసం ఆందోళన చేస్తే దేశభక్తి గల పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ఆ వర్గ ప్రజలకే దేశభక్తి లేదని, వారు పరాయి దేశస్థుల భావజాలంలో ఉన్నారని వారిపై దాడులకు దిగుతున్నారు. ఇక, ఈ కాలానికి తగిన దేశీ, విదేశీ ఆర్థిక దోపిడీదారులందరూ ఎవరికి వీలైనంత వారు దోచుకోవచ్చు. స్వదేశీ "కార్పోరేట్లు"గా ఎదిగే అవకాశం మాత్రం కొన్ని వర్గాలకే రిజర్వు చేయబడుతుంది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలకు సమాంతరంగా రాజ్య అణచివేత పెరుగుతుంది. ఈ పాటికే ప్రతిపక్షాలను, స్వతంత్ర మీడియాను పాలకులు శత్రువులుగా పరిగణిస్తున్నారు. దేశంలో ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతం, ఒకే మతం, ఒకే సంస్కృతి, ఒకే చట్టం, ఒకే భాష, ఒకే కేంద్రీకృత అధికారం మొదలగు సిద్ధాంతాలు అందరి మెదళ్ళలోకి ఎక్కించబడుతున్నాయి. అవి రాజుల కాలం నాటి కాలం చెల్లిన విషయాలు కదా అని అంటే మాకు అటువంటి రామరాజ్యం, హైందవ రాజ్యమే కావాలంటారు. ఇవన్నీ ఫాసిస్టు రాజ్య మౌళిక లక్షణాలు. వాటికి హిందూత్వ శక్తులే కారణం. ఈ పరిణామాలు కేవలం రెండు మూడు దశాబ్దాల వేగవంతమైన ఆర్థిక విధానాల ఫలితం కాదు, ఇది వంద సంవత్సరాల బ్రాహ్మణీయ శక్తుల కల. వారి ప్రాజెక్టు ఫలితం. కాబట్టి ఈ దేశంలో ఫాసిజానికి బ్రాహ్మణీయ శక్తులే ప్రాథమిక కారణం. 'పెట్టుబడి' అనేది హిందూత్వ శక్తులు పూర్తిస్థాయి ఫాసిస్టులుగా ఎదగటానికి సహాయం మాత్రం చేసింది.



డాక్టర్ ఎస్. తిరుపతయ్య,
మానవ హక్కుల వేదిక,
9849228212

## స్థానిక సమస్యల పరిష్కారం...
# పంచాయితీ రాజ్ లక్ష్యం



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది. భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశమంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీక్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీ రాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమవుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి.1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమబద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయిల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# సమ్మిళిత అభివృద్ధికి స్థానికుల చేతిలో సుపరిపాలన

పురాతన వేదకాలం నుంచే గ్రామ సభల పేరుతో అభివృద్ధి పథకాల రచనలు చేయడం ప్రారంభమైంది. ఈ స్థానిక స్వయం పాలన విధానమే నేడు చట్టరూపం పంచాయతీరాజ్ వ్యవస్థగా రూపాంతరం చెందింది. రాజ్యాంగ 73వ సవరణ చట్టం, 1992 ద్వారా 24 ఏప్రిల్ 1993 నుంచి అమలులోకి వచ్చిన పంచాయతీరాజ్ వ్యవస్థ నేడు స్థానికుల స్వయం పాలనకు రాచబాటలు వేసింది. ఈ విధంగా స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా ఏర్పడిన పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు తేదీని ఆధారంగా చేసుకొని ప్రతి ఏట 24 ఏప్రిల్ రోజున దేశ వ్యాప్తంగా "జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం" లేదా "నేషనల్ పంచాయతీరాజ్ డే"ను పాటించుట ఆనవాయితీగా వస్తోంది.

**పంచాయతీరాజ్ వ్యవస్థ లక్ష్యాలు:**

భారత రాజ్యాంగ సవరణ రూపంలో అమలులోకి వచ్చిన పంచాయతీ రాజ్ వ్యవస్థల ద్వారా గ్రామీణాభివృద్ధి, అట్టడుగు వర్గాల సంక్షేమం, సమన్యాయం, మహిళా వికాసం, మహిళా సాధికారత, పారదర్శకత, జవాబుదారీతనం, స్థానిక సంస్థల బలోపేతం, గ్రామీణ పౌర సమాజ సాధికారత లాంటి ప్రయోజనాలు కల్పించడం జరుగుతున్నది. పరిపాలన వికేంద్రీకరణ, ఈ–పరిపాలన వినియోగం, స్థానికుల్లో ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, ఆర్థిక చేయూతను ఇవ్వడం లాంటి బాధ్యతలు పంచాయతీరాజ్ వ్యవస్థకు అప్పగించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేదికగా స్థానికులకు అవగాహన కల్పించడం, చర్చలు జరపడం, ఉత్తమమైన పథకాలు లేదా విజయవంతమైన ప్రయోగాలకు అవార్డులు ఇవ్వడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇదే వేదికగా స్థానికులు తమ పరిపాలనను తాము చేసుకోవడం, గ్రామీణాభివృద్ధికి బాటలు వేయడం, గ్రామీణ మహిళల్ని శక్తినంతులుగా మార్చడం, పరిపాలనలో అంతర్జాల వినియోగం పెంచడం లాంటి అంశాలను వివరించడం జరుగుతున్నది.

**మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ:**

నేటి పంచాయతీరాజ్ వ్యవస్థలో మూడంచెల పాలనా వ్యవస్థలను రాజ్యాంగం కల్పించింది. గ్రామ స్థాయి గ్రామ పంచాయతీ స్వయంపాలన, బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థలుగా పంచాయతీరాజ్‌ను విభజించడం జరిగింది. మన రాజ్యాంగమే పంచాయతీరాజ్ వ్యవస్థను "స్వయంపాలన వ్యవస్థలు"గా నామకరణం చేయడం ముదావహం. నేడు దేశవ్యాప్తంగా 2.63 లక్షల పంచాయతీలు, 31.47 లక్షల ఎన్నికైన అభ్యర్థులు, అందులో 14.54 లక్షల మహిళా అభ్యర్థులు ఉండడం విశేషం. స్థానిక సంస్థలు స్వయంపాలనకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తమ అవసరాలకు అనుగుణంగా తామే నిర్ణయాలు తీసుకుంటూ గ్రామీణాభివృద్ధి దిశగా వడి వడిగా అడుగులు వేస్తున్న నేటి పంచాయతీరాజ్ వ్యవస్థలు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ముందుకు రావాలని సామాన్యులు కోరుకుంటున్నారు. ఈ స్థానిక సంస్థలు బలపడితే పట్టణాలకు వలసలు తగ్గడం, వాతావరణం ప్రతికూల మార్పులను కట్టడి చేయడం, సమ్మిళిత గ్రామీణ సమగ్రాభివృద్ధికి బాటలు పడడం జరుగుతుందని, అలా జరిగితేనే అసలైన లక్ష్యాలు నెరవేరుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

– డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# నాటక రంగానికి జీవితం అంకితం చేసిన శేఖర్ బాబు

పందిళ్ళ శేఖర్‌బాబు (ఆగష్టు 15, 1961 – ఏప్రిల్ 24, 2015) రంగస్థల (పౌరాణిక) నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు. ఆయన 1961, ఆగష్టు 15 వ తేదీన వరంగల్ జిల్లా, ధర్మసాగర్లో రాజయ్యశాస్త్రి, సుచేత దంపతులకు జన్మించారు. బాల్యమంతా ధర్మసాగరంలోనే గడించింది. హనుమకొండలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉద్యోగిగా చేరడం, కార్యనిర్వహణధికారిగా ఉన్నతస్థానం సాధించడం అన్ని వరంగల్ లోనే జరిగాయి. అంతటితో ఆగకుండా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, ఆ తరువాత ఎల్.ఎల్.బి. చేశారు. పందిళ్ళ శేఖర్‌బాబు తన 12వ ఏట 1973లో ఆత్మహత్య సాంఘిక నాటికలో సన్యాసి రాజు పాత్రతో రంగ ప్రవేశం చేసారు. తొలి ప్రయత్నంలోనే బహుమతుల (ద్వితీయ ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు) ను అందుకున్నారు. నాటక ప్రవేశం సాంఘిక నాటిక ద్వారా జరిగినా ఈయనకు పేరు తెచ్చినవి మాత్రం పౌరాణికాలు. 1997వ సంవత్సరం మార్చి 1న ఈయన పౌరాణిక నాటక రంగంలోకి అడుగు పెట్టారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, శ్రీకృష్ణ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. రవీంద్ర భారతి, తెలుగు విశ్వ విద్యాలయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైద్రాబాద్), మహతి (తిరుపతి), హనుమంత రాయ గ్రంథాలయం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల కళావేదిక (విజయవాడ), శ్రీ వేంకటేశ్వర విజ్ఞానకేంద్రం (గుంటూరు) మొదలైన ప్రముఖ వేదికలపై, ఇతర ప్రాంతాల్లో దాదాపు 500 నాటక ప్రదర్శనల్లో నటించారు. శ్రీకృష్ణ రాయబారంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, దుర్యోధనుడిగా, శ్రీకృష్ణ తులాభారంలో శ్రీకృష్ణుడిగా, నారదుడిగా, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా, గయోపాఖ్యానంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, అక్రూరుడిగా, నారదుడిగా,లవకుశలో రాముడిగా,యయాతిలో యయాతిగా,చింతామణిలో బిల్వమంగళుడిగా, భవానీ శంకరుడిగా, బభ్రువాహనలో అర్జునుడిగా, అన్నమయ్యగా నటించారు. 1998లో తెలుగు పద్యాన్ని బ్రతికించండి– పద్యనాటక మనుగడకు సహకరించండి అనే నినాదంతో 'తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్'ను స్థాపించారు. ఈ సంస్థ, ఒకవైపు ప్రసిద్ధమైన నాటకాలను ప్రదర్శిస్తూ, మరోకవైపు ఎంతో సమర్థవంతంగా నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చింది. రాష్ట్రంలోని ఎన్నో పట్టణాలలో ఎన్నో ప్రదర్శనల్ని దిగ్విజయంగా ప్రదర్శించి, ప్రేక్షకుల్ని పరవశింప జేసింది తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్. 2007లో 'శ్రీకృష్ణరాయబారం' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ పద్యపఠనం విభాగాలలో రెండు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2011లో 'యయాతి' నాటకానికి ద్వితీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ పాత్రోచిత నటుడు విభాగాలలో మూడు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2012లో యయాతి' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం విభాగాలలో రెండు గరుడ అవార్డులు, 'బభ్రువాహన' పద్య నాటికకు తృతీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి, ఉత్తమ పాత్రోచితనటి విభాగాలలో మూడు గరుడ అవార్డులు లభించడంలో ఆయన కృషి ఎంతో ఉంది. నటులకు ప్రోత్సాహాన్నిచ్చి, వివిధ పరిషత్తులతోపాటు, ప్రముఖ వేదికలపై నాటకాల నిర్వాహణ, దర్శకత్వ బాధ్యతల నిర్వాహణ గావించారు. 2008 నుండి 'వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక' అధ్యక్షునిగా, ప్రతి యేటా క్రమంతప్పకుండా నాటిక పోటీలను నిర్వహించారు. 'రంగస్థల కళాకారుల క్రెడిట్ సొసైటీ'ని నిర్వహిస్తూ, తద్వారా వచ్చే లాభాలు, వడ్డీల నుండి 50 శాతం 'ఐక్యవేదిక'కు కేటాయించి, సంస్థకు ఆర్థికంగా పరిపుష్టం గావించారు. న్యాయ నిర్ణేతగా ఆయన నిర్ణయం నిష్పాక్షికమైనది. రాగద్వేషాలకు తావీయకుండా, ప్రతిభకు పట్టంకట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. అందుకే రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తులు నాటక పోటీలకు గుణనిర్ణేతగా ఆయయను ఆహ్వానించి గౌరవిస్తున్నాయి. 2008లో రాజమండ్రి లో జరిగిన నంది నాటకోత్సవాలకు పౌరాణిక నాటక విభాగంలో ప్రాథమిక న్యాయ నిర్ణేతగా 2009, 2011 సంవత్సరంలో అభినయ పరిషత్ వారు నిర్వహించే హనుమ అవార్డుల పోటీల పౌరాణిక నాటక విభాగంలో న్యాయ నిర్ణేతగా, 2012లో రవీంద్రభారతిలో జరిగిన పి.ఎం.కె.ఎం. సాంఘీక నాటకపోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. శేఖర్ బాబు నిర్విరామ కృషికి, దీక్షాదక్షతలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనకు నటశేఖర, పౌరాణిక నట సార్వభౌమ, పౌరాణిక విద్వన్మణి, మెగా సిటిజన్, శ్రీపాద నాటక కళాపరిషత్ వారి పురస్కారం, పద్యనాటక కళాధురీణ వంటి బిరుదులనిచ్చి సత్కారం చేశాయి. 2000 సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 11వ తేదీవరకు 7రోజుల పాటు వరుసగా ఒకే వేదికపై శ్రీకృష్ణ రాయబారం, లవకుశ, సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, గయో పాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను 'పద్య నాటక సప్తాహం' పేరిట, ఏడు రోజులు వరుసగా ప్రదర్శించి, ప్రధాన పాత్రలను ధరించారు. 2011లో మరలా 'పద్యనాటక సప్తకం ' నిర్వహించి స్వీయ దర్శకత్వంలో 7 నాటకాలను, వారానికొకటి చొప్పున ప్రదర్శించి, ప్రధాన పాత్రలు ధరించి, నిర్వాహణ వ్యయం 3 లక్షలు భరించారు. 2012లో తొలి తెలుగు సినీ రచయిత, 'పరబ్రహ్మ పరమేశ్వర' ప్రార్థనా గీత రచయిత చందాల కేశవదాసు 136వ జయంతి ఉత్సవం తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం (హైద్రాబాద్) లో నిర్వహించారు. 2010లో అజో–విభో ఫౌండేషన్ వారు వరంగల్ లో నిర్వహించిన, 'సాహితీమూర్తి పురస్కారం' డా. నల్లాన్ చక్రవర్తుల రఘునాథ చార్యులకు ప్రదానం చేసిన కార్యక్రమాన్ని కలిసి నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 24, 2015 న మరణించారు.

# పుష్టి మత స్థాపకుడు వల్లభాచార్యుడు...



అన్య మత మార్పిడులు అధికమై, హైందవ సనాతన సాంప్రదాయాలు కనుమరుగు అవుతున్న విషమ పరిస్థితులు, పుష్టి మత స్థాపకుడు శ్రీపాద వల్లభాచార్య అవతరణకు కారణ భూతాలు అయినాయి. వైదిక నిష్టా గరిష్ఠుల కుటుంబంలో జన్మించి వైష్ణవ మతాచార్యుడు అయిన జగద్గురు, మహాప్రభు శ్రీమత్ వల్లభాచార్య, భారతా వనిలో శుద్ధ అద్వైతాన్ని పాటించే పుష్టి మత స్థాపనా చార్యులు అయినారు. క్రీస్తుశకము 1479 లో (విక్రమార్క శకం 1535) చైత్ర కృష్ణ పక్ష ఏకాదశి( వరూధిని ఏకాదశి) నాడు లక్ష్మణ భట్టు, ఎలమగర దంపతులకు రెండవ కుమారునిగా వల్లభుడు అవతరించారు. 100 సోమ యాగాలు చేశాక, తాను తమ వంశములో ఉదయిస్తానని శ్రీకృష్ణ భగవానుడు, వల్లభుని పూర్వజు లైన యజ్ఞ నారాయణా చార్యులకు చేసిన ఆదేశానుసారం, ఆయన తరువాతి వారైన లక్ష్మీ నారాయణ భట్టు, శతాధిక సోమ యాగాలు పూర్తి చేసిన క్రమంలో, కాశీలో వల్లభుడు భూమిపై అవత రించారు. బాల్యం నుండే వేదాలు ఉపనిషత్తులు, అష్టాదశ పురాణా లు పఠించి, తర్వాతి కాలంలో, ఆది శంకర, రామానుజ, మధ్వా చార్య, బౌద్ధ, జైన సిద్ధాంతాలపై ఆమూలాగ్ర అవగాహన పొంది, దేశం నలుమూలల పర్యటించి, భక్తి మార్గం నిర్దేశకులు అయినారు. "భగవత్ సాన్నిహిత్య సాధనకు సాధువులే కానక్కరలేదని, కౌటిం బిక జీవన విధానంలోనూ, కృష్ణ భగవానుని భక్తితో కొలిస్తే, ముక్తి లభించగలదని", కొత్త సంప్రదాయానికి పురుడు పోసారు. భారతావనిలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి చోట్ల " కొత్త ప్రతిపాదన" ప్రభావం చూపి, వందలాదిగా వల్లభుని అనుసరించారు. వైష్ణవ మత వ్యాప్తికి, నడుము బిగించి, దేశాటన చేస్తూ, వివిధ చోట్ల భిన్న మతస్థులతో వాదోపవాదాలు జరిపి, తన మతానికి వారిని మళ్ళించారు. శ్రీకృష్ణ దేవరాయల దర్బారులో, మధ్వాచార్య, శంకరాచార్య అనుయాయుల మధ్య జరిగిన చర్చలలో పాల్గొని, 27 రోజులు విస్తృతంగా చర్చించి, శైవులకు ఓడించి, సభికులను ఒప్పించి, మెప్పించి, కనకాభిషేకం చేయించుకున్నారు. అదే సమయంలో, ఆచార్య "జగద్గురు" బిరుదాంకితులు అయినారు. ఉజ్జయిని, ప్రయాగ, కాశీ, హరిద్వార్, బద్రీనాథ్, కేదార్నాథ్ తదితరాలను సందర్శించి, చివరకు మధుర వద్ద, బృందావనంలో కొంతకాలం గడిపారు. శ్రీకృష్ణుడు స్వప్న సాక్షాత్కారియై, గోవర్ధన గిరిపై శ్రీనాథ విగ్రహం కలదని, దాన్ని వెలికి తీసి, ఆలయం నిర్మించి, విగ్రహ ప్రతిష్ట చేసి, పూజాదికాలు జరిగేలా చూడాలని చేసిన ఆదేశానుసారం, 1520 లో శ్రీనాథ ఆలయం నిర్మించారు. అందుకే వల్లభుని మతాన్ని "శ్రీనాథ మతం" అంటారు. "చివరికి కాశీ" లో స్థిరపడ్డారు. బాదరాయణ బ్రహ్మ సూత్రాలకు, జైమినీ పూర్వ మీమాంస సూత్రాలకు, అను భాష్యం రచించారు. భాగవత దశమ స్కందానికి సుబోధిని వ్యాఖ్యాన గ్రంథ రచన చేశారు. మధురాష్టకం, చతు చతు శ్లోకీ, వచనామృతం, భాగవత ఏకాదశ స్కంధ అర్థ నిరూపణ కారిక, భక్తి వర్ధిని, అంతఃకరణ ప్రబోధ, సిద్ధాంత రహస్యం, పుష్టి ప్రవాహ మర్యాద, శ్రీకృష్ణ జన్మ పత్రిక, పురుషోత్తమ సహస్ర నామాలు, యమునాష్టకం, సిద్ధాంత ముక్తావళి, నవరత్నం లాంటి గ్రంథాలు ఎన్నో విరచించారు. శంకరాచార్యుని సిద్ధాంతాలతో విభేదించి, మాయావృతం కాని పరబ్రహ్మమే పరమ సత్యమని ప్రతిపాదించిన కారణంగానే, ఆయన వాదానికి శుద్ధ అద్వైతం అనే నామం శాశ్వతమైంది. పరమాత్మ సచ్చిదానంద స్వరూపం కాగా, జీవుడు సత్ చిత్ రూపం మాత్రమే. జీవుని నుండి, ఈశ్వ రుడు ఆనందాన్ని మరుగు పరిచాడు. అందుకే జీవుడు అజ్ఞాన వశుడై, సంసార బద్ధుడై, దుఃఖ బాధితుడు అవుతున్నాడు, అని తాత్విక చింతనను మిగుల ప్రచారం చేశారు. 1531 లో ఆషాఢ శుక్ల పక్షంలో తమ 52వ ఏట శ్రీనాధుని అజ్ఞాను వర్తియై, ప్రాపంచిక జీవితాన్ని వదిలి గంగానదిలో జల సమాధి అయినారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# రజితోత్సవ సభను విజయవంతం చేసుకుందాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన భారతీయులకు

**నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు**

ఎల్కతుర్తి: ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) : రజితోత్సవ సభను విజయవంతం చేసుకుందాం అని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం మండలం లోని చింతలపల్లిలో ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభ ప్రాంగణాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు.

ముందుగా కాశ్మీర్లో టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన టూరిస్టులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ,టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వములో 24 సంవత్సరాల క్రితం ఉద్యమ సంస్థగా ఏర్పడి 14 సంవత్సరాల ఉద్యమ కాలంలో దేశ వ్యాప్తంగా బలం కూడగట్టుకుంది అన్నారు. 2001 ఏప్రిల్ 27 నాడు పురుడు పోసుకుంది దేశంలో ఎన్నో పార్టీలు పుట్టాయి. కనుమరుగు అయ్యాయి.కానీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ముందుకు పోతున్నాం.తెలుగు రాష్ట్రాల్లో నిలదొక్కుకుని ఉన్నవి రెండే రెండు పార్టీలు ఒకటి ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగుదేశం ,మరోటి ఉద్యమ



నాయకుడు కేసీఆర్ ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ. ఒక జనతా గ్యారేజ్ లా హైడ్ర భాదితులు,యూనివర్సిటీ విద్యార్థుల గొంతుతో, లాగచెర్ల బాధితులకు అండగా మళ్ళీ ఉద్యమం మొదలు పెట్టడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారు.30 నుండి 40 వేల వాహనాలు వచ్చిన 1000 ఎకరాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

**భారీ ఎత్తున ప్రజలు రాబోతున్నారు.**

ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా పకడ్బందీగా సభ ప్రాంగణానికి దగ్గర్లోనే పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశాం. వేసవి కాలం కాబట్టి 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు,10 లక్షల మంచి నీటి ప్యాకెట్లు, అలాగే వడ దెబ్బ తగిలితే ఏదైనా అవసరం వుంటే 100 మంది వైద్య బృందాన్ని, అంబులెన్సలను ఏర్పాటు చేసుకున్నాం. అలాగే తాత్కాలిక టాయిలెట్లు కూడా ఏర్పడి చేస్తున్నాము. అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కాబట్టి కరెంట్ సప్లై మీద నమ్మకం లేదు, అందుకని 200 జనరేటర్లతో ప్రత్యేక పవర్ సప్లై కొరకు సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వీరిని నమ్ముకుంటే ఏదో రకంగా మోసం చేస్తారని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కష్టపడి సభ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండ కట్టడానికి వారిని ప్రశ్నించడానికి బిజెపిని కూడా నిలదీయడానికి కదిలి రావడానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని కోరారు.కేసీఆర్ బహుశా నాలుగున్నర గంటలకు ఇక్కడికి చేరుకుంటారని, అయిదు ఆరు గంటల మధ్యలో సభ మొదలవుతుందని తెలిపారు. కెసిఆర్ హెలికాప్టర్ ద్వారా వస్తున్నారని సమయానికి వస్తారు కాబట్టి, మనం కూడా సమయానికి వచ్చేలా ప్రణాళికలు చేసుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 27 నాడు ఎక్కడికి అక్కడ గులాబీ జెండాలో ఎగురవేసి వరంగల్ సభకు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కేసీఆర్ కరోనా సమయంలో ఏం చెప్తారు అని ఎలాగైతే ఉత్సాహంగా ప్రజలు ఎదురు చూసారో ఇప్పుడు మరోసారి అదే ఉత్సాహంతో కెసిఆర్ ఏం మాట్లాడతారు చూడడం కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు .రజతోత్సవం కాబట్టి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నాం .ఇప్పటివరకు యంత్రాంగం సహకరించింది సహకరిస్తుందని అనుకుంటున్నాం, ఎందుకంటే ప్రజలను ఎత్తి కొట్టడానికి ఏదో రెచ్చగొట్టడానికి కాకుండా శాంతియుతంగా సభను పెట్టుకుంటున్నాం అని అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూద నా చారి, సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,చల్ల రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, తదితరులున్నారు.

# కలకలం రేపుతున్న ఫోక్సో కేసులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం లో ఇటీవల కాలంలో చిన్నారులను టార్గెట్‌గా చేసుకుని చాలా మంది చిన్నారులపై అఘాయిత్యానికిపాల్పడుతున్న సంఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. వీటిపై 2024లో దాదాపు 449 కేసులు నమోదయ్యాయి. మరోవైపు ఈ ఏడాది మార్చి వరకు 157 కేసులు నమోదు అయ్యాయి. ఇందులో ఇప్పటి వరకు పోలీసుల విచారణలో ఎక్కువ మంది పిల్లలకు తెలిసిన వారే ఈ అఘాయిత్యాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఫోక్సో కేసులు నమోదు చేస్తున్నప్పటికీ చాలా మందిలో మార్పు రాలేదు. చిన్న పిల్లలను టార్గెట్‌గా చేసుకుని వాళ్లపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఈ ఘటనలు తెలంగాణ రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్నాయి.

ఇప్పటికే ఈ కేసులపై న్యాయస్థానాల్లో చార్జిషీటులు ఫైల్ చేసి నిందితులకు శిక్షలు ఖారారు చేస్తున్నప్పటికీ.. ఫోక్సో కేసులపై అవగాహన లేకపోవడం.. చాలా మంది తల్లిదండ్రులు కూడా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు.

# ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్

**- ఒక్కరోజే ఆరుగురు ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య!**

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఒక సబ్జెక్ట్ ఫెయిలైందనీ.. హయత్ నగర్, తట్టి అన్నారం, వైయస్సార్ కాలనీకి చెందిన అరుంధతి (17) ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ చదువుతుంది. నిన్న విడుదలైన పరీక్ష ఫలితాల్లో బోటనీ సబ్జెక్టులో అరుంధతి ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన విద్యార్థిని మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని దారుణానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే నాగోల్ లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతురాలి సోదరుడు గౌతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

**కెమిస్ట్రీలో ఫెయిలైనందుకు బంజారాహిల్స్‌లో మరొకరు..**

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఓ సబ్జెక్ట్ ఫెయిల్ అయినందుకు తీవ్ర మనస్తాపానికి గురైన బంజారాహిల్స్ రోడ్ నంబర్-2లోని ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న సుమతి, రామకృష్ణుల కూతురు నిష్ఠ (16).. కెమిస్ట్రీలో ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అప్పటి వరకూ కళ్లముందే ఉన్న తమ కూతురు విగతజీవిగా మారడంతో రామకృష్ణ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు.

**బల్లంపేటలో ఇంకొకరు..**

సకల్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవంతీనగర్ తోటలో నివాసముంటున్న ప్రైవేట్ ఉద్యోగి సత్యనారాయణ కుమారుడు ప్రశాంత్ (17) బల్లంపేటలోని 9 ఎడ్యుకేషన్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఓ సబ్జెక్టులో ఫెయిలైనట్టు రావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోవైపు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘనశ్యామ్‌దాస్‌నగర్ (జీడీనగర్) గ్రామానికి చెందిన సాంపల్ల ఎల్లయ్య, గంగమ్మ దంపతుల కుమార్తె శరణ్య (17) అనే విద్యార్థిని, భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రాసాల మల్లేశ్, సునీత దంపతుల చిన్నకుమారుడు అఖిలేష్ యాదవ్ (17) అనే మరో విద్యార్థి కూడా ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక్క పరీక్ష మాత్రమే జీవితం అనుకుని అర్థాంతరంగా ప్రాణాలొదిలారు ఈ యువకిశోరాలు. ఫెయిల్ అయితే మళ్లీ సప్లిమెంటరీ పరీక్షలు రాయొచ్చు. చదువే ఇష్టం లేకపోతే నచ్చినపని చేస్తూ బతకొచ్చు. అంతేగానీ లేనిపోని భయాలతో ఇలా ప్రాణాలొదిలి మీపైనే ప్రాణాలు పెట్టుకున్న కన్నోళ్లకు కడుపుకోత మిగల్చడం న్యాయం కాదు. ఓసారి ఆలోచించండి..



ఈరోజు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి గారు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. - హైదరాబాద్

# అమానవీయ చర్య : ఎస్.వీ సుబ్బయ్య



హైదరాబాద్, నినాదం: జమ్మూ కశ్మీర్ పర్యాటకులపై దాడి వార్త దిగ్భ్రాంతి కలిగించిందని,ఇది అమానవీయ చర్య అని రాష్ట్ర న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్.వి సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ దాడిని సంతాపంగా సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్ ప్రాంగణంలో ఉద్యోగులతో కలిసి దాడిలో మృతి చెందిన వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.వి సుబ్బయ్య మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలో సాయుధ ముఠా పాల్పడిన అమానవీయ చర్యను భారత జాతి ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి

మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్): జమ్మూ కశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగాపూర్ మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఉపేందర్, శ్రావణ్, రాజు పాల్గొన్నారు.




**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది) రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: నెం. 44, ఎస్.డి రోడ్డు, సికింద్రాబాద్.

**రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన**

గమనిక: చెన్నైలోని NCLT యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది, ఇది 13.11.2022 నుండి అమలులోకి వచ్చింది, 09.11.2022 నాటి అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయబడినది. ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (SFL) వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు.

కానీ సదరు రుణగ్రహీత రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, (SFL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకముదారుచే ఆమోదించబడిన ప్రకారం ఈ చట్టం మరియు నిబంధనలలోని సెక్షన్ 14 ప్రకారం గౌరవనీయులైన చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, నాంపల్లి వారి ఉత్తర్వుల ద్వారా దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను **23 ఏప్రిల్, 2025న** భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) దీపేష్ బాంకర్ అలియాస్ దీపేష్ దినేష్ కుమార్ బాంకర్ తండ్రి దినేష్ కుమార్ సి బాంకర్,** వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. మెస్సర్స్ భరత్ స్టీల్ ఇండస్ట్రీస్, రాణిగంజ్, సికింద్రాబాద్, ఇంటి నెం. 1-1-22, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్: 9849000963. **2) మేఘ దీపేష్ బాంకర్ భర్త దీపేష్ దినేష్ కుమార్ బాంకర్,** వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇంటి నెం. 1-1-22, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003. ఫోన్: 9392494733. **3) శ్రావణ్ కుమార్ మాదపు తండ్రి వెంకట రామారావు,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: హోదా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్-ఆపరేషన్స్, ఓ/ఓ. ఇంటెక్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, నివాసం: ఫ్లాట్ నెం. 85, దుర్గా విహార్ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015, ఫోన్: 9246538824. | రూ. 71,63,064/- (రూపాయలు డెబ్బై ఒక్క లక్ష అరవై మూడు వేల అరవై నాలుగు మాత్రమే) రుణ ఖాతా నెం. SECU5TF1703300016 కి సంబంధించి ఏదైనా ఉంటే తదుపరి వడ్డీ |

**స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ ఆస్తి:** ఆస్తి యజమాని పేరు: దీపేష్ బాంకర్ అలియాస్ దీపేష్ దినేష్ కుమార్ బాంకర్. హైదరాబాద్, అమీర్‌పేట్, ధరంకరం రోడ్డు వద్ద మున్సిపల్ నెం. 7-1-51లో మొత్తం 963 చ॥గ॥ల విస్తీర్ణములోని "మొఘల్ మర్యాద అపార్ట్‌మెంట్" నందు మొత్తం భూమి నుండి 44.33 చ॥గ॥ల అవిభాజ్యవాటా కలిగి ఉండి కార్ పార్కింగ్‌తో సహా 1145 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302, మున్సిపల్ నెం. 7-1-51/ఎం/302 కలిగిన యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** కారిడార్ & స్టెయిర్‌కేస్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఫ్లాట్ నెం. 301.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: అమీర్‌పేట
తేది: 23.04.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**HINDUJA HOUSING FINANCE LIMITED**

HINDUJA HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, తమిళనాడు,
ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్. ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు అయిన మీరు మీ యొక్క స్థిరాస్తి/ల లు తనఖా ఉంచడం ద్వారా హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి ఆస్తి సదుపాయం/లకు బదులుగా గృహ రుణాన్ని పొందియున్నారు. తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. చెల్లించవలసిన బకాయిలు రాబట్టుకోవడానికి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ చివరిగా తెలిసిన చిరునామాకు పంపించబడినది. అయితే, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన మీకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుకొనే చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం ఈ విషయాన్ని ప్రచురించడమైనది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, చెల్లించవలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీస్ మరియు క్లెయిం చేయబడిన మొత్తం యొక్క వివరాలు ఈ దిగువ ఇవ్వబడినవి.

| క్ర. సం | రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు) | డిమాండ్ ప్రకటన తేది & బకాయి మొత్తం |
|---|---|---|
| 1 | AP/HDB/SRPT/A000000066. 1. శ్రీ పొదిల వినోద్ తండ్రి నాగార్జున, 2. శ్రీ పొదిల ఉత్తేజ భర్త వినోద్, నివాసం: ఇం.నెం. 4-56, అంతారం గ్రా॥, పెన్‌పహాడ్ మం॥, సూర్యాపేట జిల్లా, తెలంగాణ, ఇండియా-508213. | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 43,12,439/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 42,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-501505, తెలంగాణ, హైదరాబాద్, ఎస్ఆర్ఓ పెద్ద అంబర్‌పేట్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా క్రింద, రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, పెద్ద అంబర్‌పేట్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 533, 535, 536 మరియు 537లలో 120 చ॥గ॥లు లేదా 100.35 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 50 (దక్షిణ భాగము)లో బిల్టప్ ఏరియా 910 చ॥అ॥లలో ఆర్‌సిసి రూఫ్‌తో పూర్తైన ఇం.నెం. 2-175/4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 50 ఉత్తర భాగము, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ఫ్లాట్ నెం. 51, పడమర: 30 వెడల్పు రోడ్డు. | |
| 2 | AP/HDB/MBNR/A000000564. 1. శ్రీ సునీత అబ్బవత్తిని, భర్త శ్రీరాములు, 2. శ్రీ శ్రీరాములు అబ్బవత్తిని, తండ్రి అర్జునయ్య, సర్వే నెం. 57/ఎ/2, ఫ్లాట్ నెం 40, విద్యా నగర్ కాలనీ, వార్డ్ నెం. 16, కల్వకుర్తి టౌన్, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ-509324 అదేవిధంగా ఇరువురి నివాసం: ఇం.నెం. 3-791, రాచూర్ గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509320. | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 14,98,890/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 15,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పిన్‌కోడ్-509324, తెలంగాణ రాష్ట్రం, నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 57/ఎ/2లో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 40 ఉత్తర భాగములోని గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 40 దక్షిణ భాగము, తూర్పు: ఫ్లాట్ నెం. 41, పడమర: 30 వెడల్పు రోడ్డు. | |
| 3 | AP/VKB/VKBD/A000000022. 1. శ్రీ చిన్న మొగులప్ప జంగిటి తండ్రి మొగులప్ప, 2. శ్రీమతి లావణ్య జంగిటి భర్త చిన్న మొగులప్ప, నివాసం: ఇం.నెం. 2-4, నందిపహాడ్, పల్లెర్ల పోస్ట్, మద్దూర్ మం॥, నారాయణ్‌పేట్, తెలంగాణ-509411. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 12,15,578/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 11,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధిలోని ఇండియా-509411, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, మద్దూర్ మం॥, నందిపహాడ్ గ్రా॥ వద్ద అసెస్‌మెంట్ నెం. 691, 77.3 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. ఇం.నెం. 6-10/2 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మల్లేష్ యొక్క ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: జంగిటి గోవిందు యొక్క ఇల్లు, పడమర: జంగిటి రాములు యొక్క ఖాళీ స్థలం. | |
| 4 | AP/HDB/TRKP/A000000057. 1. శ్రీ సల్మాన్ ఎండి, 2. శ్రీ అన్వర్ మొహమ్మద్ తండ్రి సర్వార్, 3. బెహుమ్ మహమ్మద్, 4. మొహమ్మద్ జాఫర్, 5. మొహమ్మద్ జిలాని, నివాసం: ఇం.నెం. 3-28/11, యాదగర్‌పల్లె (వెస్ట్) గ్రా॥, కీసర మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-501301 | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 10,63,469/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 11,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-501301, తెలంగాణ, హైదరాబాద్, ఎస్.ఆర్.ఓ. కీసర క్రింద, రంగారెడ్డి జిల్లా, కీసర మం॥, యాద్గర్‌పల్లి గ్రామపంచాయతీ, యాద్గర్‌పల్లి వెస్ట్ గ్రా॥ వద్ద సర్వే నెం. 21లో మొత్తం విస్తీర్ణం 87 చ॥గ॥లు లేదా 72.73 చ॥మీ॥లలో 68 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 03 మరియు 19 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 2, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: పొరుగువారి భూమి. | |
| 5 | AP/HDB/KOSG/A000000023. 1. శ్రీ సాయప్ప ధండెం @సాయిలు తండ్రి బిచ్చప్ప, 2. శ్రీమతి ఎల్లమ్మ ధండెం, ఇం.నెం. 4-20/3, హరిజనవాడ, పోతిరెడ్డి పల్లి గ్రా॥, కొస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ-509339 | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 10,07,891/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509339, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కొస్గి మం॥, కొస్గి గ్రా॥, సర్వే నెం. 126/ఎ/1, 242 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ ఏరియాలోని ఇం.నెం. 1-10/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బండల ఈశ్వరయ్య భూమి, దక్షిణం: మైపాల్ రెడ్డి భూమి, తూర్పు: పాపిరెడ్డి భూమి, పడమర: మెయిన్ రోడ్డు. | |
| 6 | AP/HDB/MBNR/A000000813. 1. చంద్ర శేఖర్ పిట్టల తండ్రి వెంకటయ్య, 2. శ్రీమతి వెంకటేశ్వరమ్మ పిట్టల భర్త చంద్ర శేఖర్, నివాసం: ఇం.నెం. 1-1-9/14/బి, న్యూ మోతీ నగర్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 10,23,028/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, బోయపల్లి గ్రా॥, న్యూ మోతీ నగర్ వద్ద సర్వే నెం. 220లో మొత్తం ఫ్లాట్ ఏరియా 175.00 చ॥గ॥లు, నిర్మాణ ఏరియా 146.31 చ॥మీ॥ల గల ఇం.నెం. 1-1-9/14/బి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పి. వెంకటేశ్వరమ్మ యొక్క ప్లాటు, దక్షిణం: పి. బాలమ్మ యొక్క ప్లాటు, తూర్పు: 6 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 1.6 సేరి. | |
| 7 | AP/HDB/MBNR/A000000792. 1. శ్రీ అబ్దుల్ అమీర్ మొహమ్మద్, 2. శ్రీమతి రహీమ బేగం, 3. శ్రీ అబ్దుల్ మజీద్, నివాసం: ఇం.నెం. 1-132, ఉర్కొండపేట గ్రా॥, ఉర్కొండ మం॥, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509320. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 9,42,137/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 9,40,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509320, తెలంగాణ, నాగర్‌కర్నూల్ జిల్లా, ఉర్కొండ మం॥, ఉర్కొండ గ్రా॥ వద్ద 282.00 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-132 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3 అడుగుల సేరి లేన్, దక్షిణం: అబ్దుల్ రహీంకు చెందిన ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: అబ్దుల్ రహీంకు చెందిన ఇల్లు. | |
| 8 | AP/HDB/LBNG/A000000142. 1. శ్రీ రాయప్ప బిజ్జారం తండ్రి సాయప్ప, 2. శ్రీమతి బిజ్జారం అంజిలమ్మ @చిన్న అంజిలమ్మ భర్త రాయప్ప, నివాసం: ఇం.నెం. 20-77, బిజ్జారం దగ్గర, బావులు, కొస్గి గ్రా॥ & మం॥, మహబూబ్‌నగర్, తెలంగాణ, ఇండియా-509339. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 8,98,555/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509210, తెలంగాణ, కొస్గి మున్సిపాలిటీ, కొస్గి మం॥, నారాయణపేట జిల్లా, కొస్గి గ్రా॥ వద్ద సర్వే నెం. 1740లో ఫ్లాట్ ఏరియా విస్తీర్ణము 210.00 చ॥గ॥లు, నిర్మించిన ఏరియా 641.20 చ॥అ॥ల గల ఇం.నెం. 20-78/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పెద్ద భీమప్ప యొక్క ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: ఇతరుల ఖాళీ భూమి. | |
| 9 | AP/HDB/MBNR/A000000426. 1. శ్రీ మౌలాలి పింజారి తండ్రి అబ్దుల్ నబి, 2. శ్రీమతి బదెమ్మ పింజారి భర్త అబ్దుల్ నబి, 3. శ్రీమతి నజీమ బేగం, నివాసం: ఇం.నెం. 3-101, హిందూపూర్ గ్రా॥, కృష్ణ మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509352. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 9,11,102/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మక్తాల్ పరిధి క్రింద ఇండియా-509352, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కృష్ణ మం॥, హిందూపూర్ గ్రామ కంఠం మరియు గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 03, 142.22 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 3-101 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ఏరియా, దక్షిణం: సేరి, సుగప్పకు చెందిన భూమి, తూర్పు: మొహమ్మద్ అలి యొక్క ఇల్లు, పడమర: ఖాన్‌సాబ్ యొక్క ఇల్లు. | |
| 10 | AP/HDB/SGRD/A000000133. 1. శ్రీ రమేష్ మ్యాతారి తండ్రి నర్సయ్య, 2. శ్రీమతి విట్ట బాయి మ్యాతారి, నివాసం: ఇం.నెం. 2-32, సిర్గాపూర్ గ్రా॥ & మం॥, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-502287. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 7,98,735/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 7,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌ఖేడ్ పరిధి, ఇండియా-502287, తెలంగాణ, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, సిర్గాపూర్ గ్రా॥ & మం॥ వద్ద మొత్తం ఏరియా విస్తీర్ణం 875 చ॥అ॥లు లేదా 97.22 చ॥గ॥లు లేదా 81.28 చ॥మీ॥లలో (ఆర్.సి.సి) బిల్టప్ ఏరియా 360 చ॥అ॥లు లేదా 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥లు, ఖాళీ ప్రదేశం ఏరియా 515 చ॥అ॥లు లేదా 57.22 చ॥గ॥లు లేదా 47.84 చ॥మీ॥లు గల ఇం.నెం. 2-32 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: 3 అడుగుల సేరి & బి. రాములు యొక్క ఇల్లు, తూర్పు: 3 అడుగుల సేరి & ఎం. రాజు యొక్క ఇల్లు, పడమర: సిసి రోడ్డు. | |
| 11 | AP/HDB/LBNG/A000000569. 1. శ్రీ అర్జున్ కత్తుల తండ్రి గాలయ్య, 2. శ్రీమతి శాలిని కత్తుల, నివాసం: ఇం.నెం. 1-1-ఎస్1-1554, లింగంవారిగూడెం, నారాయణపురం, సర్వాయిల్ గ్రా॥, నారాయణపూర్, తెలంగాణ, ఇండియా-508253. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 5,13,757/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 5,01,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ చౌటుప్పల్ పరిధి క్రింద, ఇండియా-508253, తెలంగాణ, యాదాద్రి జిల్లా, నారాయణపూర్ మం॥, లింగవారి గూడెం హామ్లేట్‌లోని సర్వాయిల్ గ్రా॥ వద్ద 73 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 1-1-ఎస్1-1554 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కత్తుల లక్ష్మయ్య యొక్క ఇల్లు, తూర్పు: కత్తుల మల్లయ్య యొక్క ఇల్లు, పడమర: కత్తుల కిష్టయ్య యొక్క ఇల్లు. | |
| 12 | AP/HDB/HYDB/A000000447. 1. రవీందర్ కుమార్ మిట్టాయి తండ్రి నరసింహ, 2. ఎం. సరిత భర్త రవీందర్ కుమార్, నివాసం: ఇం.నెం. 1-7-131/39, హరి నగర్, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500020. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 15,51,717/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ చిక్కడపల్లి పరిధి క్రింద, తెలంగాణ, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, దాయిరహరినగర్ వద్ద 54 చ॥గ॥ల విస్తీర్ణము మరియు కామన్ ప్యాసేజ్ విస్తీర్ణము 10 చ॥గ॥లలోని ఇం.నెం. 1-7-131/39 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కామన్ ప్యాసేజ్, దక్షిణం: రాజయ్య యొక్క ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కామన్ ఏరియా & 1-7-131/19/ఎ యొక్క పోర్షన్. | |
| 13 | AP/HDB/SRPT/A000000200. 1. శ్రీమతి చామకూరి కళ్యాణి భర్త సుధీర్, 2. శ్రీ చామకూరి సుధీర్ తండ్రి శ్రీరాములు, నివాసం: ఇం.నెం. 3-153, పోలుమల్ల గ్రా॥, మద్దిరాల మం॥, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508221. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 6,82,223/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధి క్రింద, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, మద్దిరాల మం॥, పోలుమల్ల రెవెన్యూ గ్రా॥ వద్ద 133 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 2-109 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: చామకూరి సురేష్ యొక్క ఇల్లు, దక్షిణం: చిలివేరి రమేష్ యొక్క స్థలం, తూర్పు: గ్రామ పంచాయతీ సిసి రోడ్డు, పడమర: ఆలేటి మల్లారెడ్డి యొక్క స్థలం. | |
| 14 | AP/GAJ/GAJL/A000000098. 1. పద్మ మర్రోజు భర్త సీతారాములు, 2. మర్రోజు గోపిచంద్ తండ్రి సీతారాములు, 3. మర్రోజు ఉష శ్రీ తండ్రి సీతారాములు, నివాసం: ఇం.నెం. 2-4-579, న్యూ నాగోల్, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500035 మరియు 3 యొక్క నివాసం: ఇం.నెం. 1-1-456/1/2, నెహ్రూ నగర్, వార్డు నెం. 33, సూర్యాపేట టౌన్ & జిల్లా, తెలంగాణ-508213. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 50,59,954/-, ఎన్‌పిఎ తేది: 05.11.2024; రుణము మొత్తం రూ. 47,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధి క్రింద, తెలంగాణ, సూర్యాపేట టౌన్ & జిల్లా, వార్డు & బ్లాక్ నెం. 1, నెహ్రూ నగర్, మధారం ఏరియా వద్ద 274 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-1-456/1/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మర్రోజు పద్మ యొక్క స్థలం, దక్షిణం: బోయినపల్లి లక్ష్మణ్ రావు యొక్క ఇల్లు, తూర్పు: 15 అడుగుల రోడ్డు, పడమర: పి. వెంకట్రామి రెడ్డి యొక్క ఇల్లు. | |
| 15 | AP/HDB/MBNR/A000001011. 1. శ్రీ చెన్నయ్య గౌడ్ ఈడిగి తండ్రి సవారి మొగులయ్య గౌడ్, 2. రాధమ్మ ఈడిగి భర్త చెన్నయ్య గౌడ్, నివాసం: ఇం.నెం. 3-79, కదంపల్లి గ్రా॥, కొస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509339. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 8,55,303/-, ఎన్‌పిఎ తేది: 06.01.2025; రుణము మొత్తం రూ. 8,40,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధి క్రింద, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కొస్గి మం॥, కదంపల్లి గ్రా॥ వద్ద 118.4 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-79 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శ్రీనివాస్ గౌడ్ యొక్క ఇల్లు, దక్షిణం: 20 అడుగుల రోడ్డు, తూర్పు: రోడ్డు & సావరప్ప ప్లాటు, పడమర: వెంకటయ్య గౌడ్ యొక్క ఇల్లు. | |
| 16 | AP/MHB/DVKD/A000000023. 1. శ్రీ ఇర్షద్ జఖిల్ తండ్రి ఇక్బాల్, 2. షమీం భాను భర్త ఇక్బాల్, నివాసం: ఇం.నెం. 3-03, చిన్నపోర్ల గ్రా॥, ఊట్కూర్ మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509311. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 10,24,527/-, ఎన్‌పిఎ తేది: 05.12.2024; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధి క్రింద, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, ఊట్కూరు మం॥, చిన్నపోర్లు గ్రా॥ వద్ద 335.45 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-03 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6 అడుగులు రోడ్డు, దక్షిణం: మెయిన్ రోడ్డు, తూర్పు: గాజుల యూసుఫ్ ఖాళీ భూమి, అఖ్లాపూర్ జావేద్ ఇల్లు & దారి, పడమర: ఇక్బాల్ హుస్సేన్ ఇల్లు & ఇతరుల భూమి. | |
| 17 | AP/MHB/DNWD/A000000004. 1. శ్రీమతి స్వప్న అక్కి భర్త శ్రీనయ్య, 2. శ్రీ శ్రీనయ్య అక్కి తండ్రి రాములు, నివాసం: ఇం.నెం. 2-23, జూపల్లి గ్రా॥, వెల్దండ మం॥, నాగర్‌కర్నూలు జిల్లా, తెలంగాణ, ఇండియా-509324. | 24.02.2025 & 17.12.2024 నాటికి రూ. 12,00,309/-, ఎన్‌పిఎ తేది: 05.12.2024; రుణము మొత్తం రూ. 12,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ జడ్చర్ల పరిధి క్రింద, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల, బదేపల్లి, సాయినగర్ కాలనీ వద్ద బ్లాక్ నెం. 13, సర్వే నెం. 102లో 150 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 167 భాగములోని సగం పూర్తైన గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 166, దక్షిణం: ఫ్లాట్ నెం. 167లో మిగిలిన భాగము, తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 163. | |
| 18 | AP/HDB/MBNR/A000001035. 1. శ్రీ జమాల్ మొహమ్మద్ తండ్రి సలీం మొహమ్మద్, 2. శ్రీమతి సమ్రీన్ బేగం, భర్త జమాల్ మొహమ్మద్, నివాసం: ఇం.నెం. 13-123/1/ఎ/1, సర్వే నెం. 453/ఎ1, ఫ్లాట్ నెం. 21 & 21ఎ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, కొత్తకోట టౌన్, వనపర్తి, తెలంగాణ, ఇండియా-509381 మరియు ఇరువురి మరియొక్క నివాసం: ఇం.నెం. 12-169, కొత్తకోట టౌన్, విద్యానగర్ కాలనీ, వనపర్తి, తెలంగాణ, ఇండియా-509381. | 24.02.2025 & 17.12.2024 నాటికి రూ. 38,48,375/-, ఎన్‌పిఎ తేది: 05.12.2024; రుణము మొత్తం రూ. 37,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ వనపర్తి పరిధి క్రింద, ఇండియా-509352, తెలంగాణ, వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద సర్వే నెం. 453/ఎ1లో 140 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 21/ఎలో 1260 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 13-123/2/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 31, దక్షిణం: ఇతరుల భూమి,తూర్పు: ఫ్లాట్ నెం. 22/ఎ, పడమర: 15 అడుగుల వెల్పు రోడ్డు. పార్ట్-2: ఎస్ఆర్ఓ వనపర్తి పరిధి క్రింద, ఇండియా-509352, తెలంగాణ, వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద సర్వే నెం. 453/ఎ1లో 140 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 21 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 20, దక్షిణం: ఫ్లాట్ నెం. 21/ఎ, తూర్పు: ఫ్లాట్ నెం. 22, పడమర: 15 అడుగుల వెల్పు రోడ్డు. | |
| 19 | AP/HDB/NLGD/A000000110. 1. శ్రీమతి కల్లూరి జ్యోతి భర్త శ్రీనివాస్, 2. కల్లూరి శ్రీనివాస్ తండ్రి మల్లయ్య, నివాసం: ఇం.నెం. 246, ఎల్లారెడ్డిగూడ, నల్గొండ, దేవరకొండ, తెలంగాణ, ఇండియా-508001. | 25.03.2025 & 25.03.2025 నాటికి రూ. 6,18,500/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 7,60,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నల్గొండ పరిధిలోని ఇండియా-508254, నల్గొండ జిల్లా, తెలంగాణ, నార్కట్‌పల్లి మం॥, ఎల్లారెడ్డిగూడెం గ్రా॥ వద్ద సర్వే నెం. 888, నివాస జోన్ వెలుపల ప్లాన్ ప్రకారం కుదించబడిన మొత్తం ఏరియా 196 చ॥గ॥లు దానికి సమానమైన 163.88 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 53లోని భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెంలు. 49 & 55, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 54, పడమర: ఫ్లాట్ నెం. 48. | |
| 20 | AP/HDB/HYDB/A000000573. 1. రామకృష్ణ చల్లగాలి తండ్రి కోటం రాజు, 2. శ్రీమతి అంజనాదేవి చల్లగాలి, భర్త రామ కృష్ణ, నివాసం: ఇం.నెం. 24-32, అశోక్ నగర్, రామచంద్రాపురం, హైదరాబాద్, తెలంగాణ-502032. | 25.03.2025 & 25.03.2025 నాటికి రూ. 59,67,939/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 60,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ శేరిలింగంపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం-500133, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ & జిహెచ్ఎంసి సర్కిల్, తారానగర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 15లో 103.00 చ॥గ॥లు లేదా 86.10 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 6లోని సూపర్ బిల్టప్ ఏరియా 1800 చ॥అ॥లు (గ్రౌండ్ ఫ్లోర్ 900 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 900 చ॥అ॥లు) నిర్మించబడిన పిల్లర్ల యొక్క ఆర్‌సిసి రూఫ్ నివాస ఇండిపెండెంట్ ఇంటి నెం. 2-31/8/3/6 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 7, పడమర: ఫ్లాట్ నెం. 5. | |
| 21 | AP/HDB/SRPT/A000000330. 1. శ్రీ మొండికత్తి సతీష్ తండ్రి గోపయ్య, 2. శ్రీమతి మొండికత్తి ఝాన్సీ భర్త సతీష్, నివాసం: ఇం.నెం. 4-82, కాసరాబాద్ గ్రా॥, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా-508213. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 7,57,598/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 7,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధిలోని ఇండియా-508233, తెలంగాణ, సూర్యాపేట మం॥ మరియు జిల్లా, కాసరాబాద్ గ్రా॥ వద్ద 302 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన కొత్తగా నిర్మిస్తున్న ఇం.నెం. 8-34 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి సిసి రోడ్డు, దక్షిణం: జిపి సిసి రోడ్డు, తూర్పు: సిరిపంగి కిరణ్ యొక్క ఇల్లు, పడమర: బంకు శ్రీను యొక్క ఇల్లు. | |
| 25 | AP/HDB/SRPT/A000000035. 1. శ్రీ వటం బాలరాజు తండ్రి సోమ నర్సయ్య, 2. శ్రీమతి వటం ఝాన్సీ భవాని భర్త బాలరాజు, నివాసం: ఇం.నెం. 8-48, ఆదర్శ నగర్ కాలనీ, తిరుమలగిరి మం॥, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా-508223. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 18,95,295/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 19,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధిలోని ఇండియా-508233, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, 4వ బ్లాకు, గొల్లబజార్, తిరుమలగిరి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 432/ఎ, 431, 433/ఇ, 432/3, 431, 433/ఇ, 432/ఎ, 431, 438లలో 200 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 206లోని సగం పూర్తైన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 213, తూర్పు: ఫ్లాట్ నెం. 205, పడమర: ఫ్లాట్ నెం. 207. | |
| 26 | AP/HDB/SGRD/A000000053. 1. శ్రీమతి జయమ్మ నీరడి భర్త వినయ్ సాగర్, 2. శ్రీ వినయ్ సాగర్ నీరడి తండ్రి రామయ్య, 3. శ్రీ వినోద్ నీరడి, నివాసం: ఇం.నెం. 1-75, నందికంది గ్రా॥, సదాశివ్‌పేట్ మం॥, ఆదిలాబాద్, సంగారెడ్డి, వాటర్‌ట్యాంక్ దగ్గర, తెలంగాణ, ఇండియా-502306. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 6,56,530/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 8,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సదాశివ్‌పేట్ పరిధిలోని ఇండియా-502306, తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, సదాశివ్‌పేట్ మం॥, వాటర్ ట్యాంక్ దగ్గర, నందికంది గ్రా॥ వద్ద 124 చ॥గ॥ల విస్తీర్ణములోని 270 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఇం.నెం. 2-4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సలాఉద్దీన్ యొక్క ఇల్లు, దక్షిణం: 3 అడుగుల వెడల్పు లేన్ & వీర మల్లయ్య గౌడ్ యొక్క ఖాళీ ప్లాటు, తూర్పు: 15 వెడల్పు జిపి రోడ్డు, పడమర: ఎస్. శ్రావన్న యొక్క ఇల్లు (7-23). | |
| 27 | AP/HDB/NLGD/A000000314. 1. శ్రీ జటావత్ భీంసింగ్ తండ్రి రావూజ, 2. శ్రీమతి జటావత్ విజయ భర్త భీంసింగ్, నివాసం: ఇం.నెం. 1-298, చింతపల్లి తాండ, పెద్దవూర, తెలంగాణ, ఇండియా-508266. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 5,11,010/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 7,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నిడమనూర్ పరిధిలోని ఇండియా-508266, తెలంగాణ, నల్గొండ జిల్లా, పెద్దవూర మం॥, చింతపల్లి గ్రామ పంచాయతీవద్ద 366.6 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-298 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: జటావత్ బాలు యొక్క స్థలం, తూర్పు: జటావత్ భాస్కర్ యొక్క ఇల్లు, పడమర: జటావత్ రాంసింగ్ యొక్క ఇల్లు. | |
| 28 | AP/HDB/MBNR/A000000822. 1. శ్రీ శివకుమార్ మల్లెపూలు @శివకుమార్ మల్లెపోగు తండ్రి నర్సింలు, 2. శ్రీమతి నాగమ్మ మల్లెపోగు భర్త శివకుమార్, నివాసం: ఇం.నెం. 1-121, గోప్లాపూర్ గ్రా॥, జడ్చర్ల టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509301. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 10,27,642/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ జడ్చర్ల పరిధిలోని ఇండియా-509301, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల టౌన్, గోప్లాపూర్ గ్రా॥, మొత్తం ఫ్లాట్ ఏరియా 117.77 చ॥గ॥లు, నిర్మాణ ఏరియా 98.47 చ॥మీ॥లలోని ఇం.నెం. 1-121/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్డు, దక్షిణం: గుర్రాల బాల మైసమ్మ యొక్క ఇల్లు, తూర్పు: మల్లెపోగు నర్సింలు యొక్క ఇంటి నెం. 1-121, పడమర: ఈర్లపల్లి రాములమ్మ యొక్క ఇల్లు. | |
| 29 | AP/HDB/MBNR/A000000578. 1. శ్రీ ప్రవీణ్ కుమార్ చాపలి తండ్రి నాగరాజు, 2. శ్రీ నాగరాజు చాపలి తండ్రి భీమప్ప, 3. శ్రీమతి జయమ్మ చాపలి భర్త నాగరాజు, నివాసం: ఇం.నెం. 1-1-9/17/బి/5/ఎ/1, మోతీనగర్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001 | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 7,17,222/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 7,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, మోతీ నగర్ వద్ద 120 చ॥గ॥లు విస్తీర్ణములోని ఇం.నెం. 1-1-9/17/బి/5/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 1, దక్షిణం: ఫ్లాట్ నెం. 3, తూర్పు: జె. సురేందర్ యొక్క ప్లాటు, పడమర: 20 వెడల్పు రోడ్డు. | |
| 30 | AP/HDB/MBNR/A000000482. 1. శ్రీ రాజేశ్వర్ మక్తుంకారి తండ్రి బసోజి, 2. శ్రీమతి ఎం. శ్రీదేవి భర్త రాజేశ్వర్, నివాసం: ఇం.నెం. 1-7-218/6/డి, న్యూ గంజ్, కొత్తచెరువు రోడ్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001 | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 8,22,663/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మం॥ మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 996/ఎఎలో 122 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 2లోని ఇం.నెం. 1-7-218/6/డి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 1, దక్షిణం: ఫ్లాట్ నెం. 3, తూర్పు: జె. సురేందర్ యొక్క ప్లాటు, పడమర: 20 వెడల్పు రోడ్డు. | |
| 31 | AP/HDB/LBNG/A000000578. 1. శ్రీ నాగేష్ చింతల తండ్రి శ్రీరాములు, 2. శ్రీమతి మహేశ్వరి చింతల భర్త నాగేష్, నివాసం: ఇం.నెం. 1-98ఎ, ప్యారారం, యాదాద్రి భువనగిరి టౌన్ & జిల్లా, తెలంగాణ, ఇండియా-508116. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 14,76,136/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 15,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ భువనగిరి పరిధిలోని ఇండియా-508116, తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మం॥, ప్యారారం గ్రా॥ వద్ద 87 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-94 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 05 వెడల్పు రోడ్డు, దక్షిణం: చింతల యాదగిరి యొక్క ప్లాటు, తూర్పు: 10 వెడల్పు రోడ్డు, పడమర: చింతల కిష్టయ్య యొక్క ఇల్లు. | |
| 32 | AP/HDB/LBNG/A000000471. 1. శ్రీమతి లత మేరుగు భర్త క్రిష్ణ @కృష్ణ గౌడ్, 2. శ్రీమతి కృష్ణ మేరుగు @కృష్ణ గౌడ్ మేరుగు తండ్రి సదానందం గౌడ్, నివాసం: ఇం.నెం. 6-17, జగదేవ్‌పూర్ గ్రా॥ & మం॥, మెదక్ జిల్లా, తెలంగాణ, ఇండియా-502281. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 8,27,732/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 8,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ గజ్వేల్ పరిధిలోని ఇండియా-502281, తెలంగాణ, జగదేవ్‌పూర్ గ్రా॥ & మం॥ వద్ద అన్ని ఏరియాల విస్తీర్ణము 797.94 చ॥అ॥లు లేదా దానికి సమానమైన 88.66 చ॥గ॥లలోని ఇం.నెం. 6-70 (గ్రామకంతం) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: దండే కిష్టయ్య యొక్క ఖాళీ స్థలం, తూర్పు: సిసి రోడ్డు, పడమర: మెరుగు మంజుల యొక్క ఇల్లు. | |
| 33 | AP/HDB/KOSG/A000000080. 1. శ్రీ రమేష్ నేనావత్ తండ్రి హరీష్ చందర్ నాయక్, 2. శ్రీమతి దేవమ్మ నేనావత్ భర్త రమేష్, 3. హరిచందర్ నాయక్, నివాసం: ఇం.నెం. 3-1, పిసి తాండ, కొస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509339. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 12,38,239/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 12,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ కొస్గి పరిధిలోని ఇండియా-509339, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కొస్గి మం॥, ముస్రియా గ్రా॥ వద్ద సర్వే నెం. 260ఇ/4/2లో 242 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి లింగ్యా నాయక్ యొక్క ఖాళీ స్థలము, దక్షిణం: వాల్వ్యా నాయక్ యొక్క ఖాళీ స్థలం, తూర్పు: హరిచందర్ నాయక్ యొక్క ఖాళీ స్థలం, పడమర: సుబ్యా నాయక్ యొక్క ఇల్లు మరియు రోడ్డు. | |
| 34 | AP/HDB/KKTP/A000000005. 1. శ్రీ పూజారి రాము గౌడ్, తండ్రి పి. బాలయ్య, 2. శ్రీమతి పూజారి శ్రావణి భర్త రాము గౌడ్, నివాసం: ఇం.నెం. 5-90, సంపన్ బోలె గ్రా॥, జగన్ గూడ, శామీర్‌పేట్ మం॥, లాల్గాడి మలక్‌పేట్, తెలంగాణ, ఇండియా-500078. | 18.03.2025 & 10.03.2025 నాటికి రూ. 9,35,167/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 9,70,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ శామీర్‌పేట్ పరిధిలోని ఇండియా-500078, తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, షామీర్‌పేట్ మం॥, జగ్గన్‌గూడ గ్రామ పంచాయతీ వద్ద, సంపన్‌బోలె గ్రా॥ వద్ద సర్వే నెం. 254/భాగములో 71 చ॥గ॥లు లేదా 59.35 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 6-52 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పూజారి శ్రీకాంత్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: 16 వెడల్పు రోడ్డు, తూర్పు: పూజారి శ్రీకాంత్ యొక్క ఖాళీ స్థలం, పడమర: పి. మహేష్ యొక్క ఖాళీ స్థలం. | |
| 35 | AP/HDB/HYDB/A000000931. 1. శ్రీ పాల్త్య రాములు తండ్రి తూక్య, 2. శ్రీమతి పాల్త్య సుశీల భర్త రాములు, నివాసం: ఇం.నెం. 3-1ఎ, నేరెళ్ళకుంట తాండ, చెరువుముందలి తాండ గ్రా॥, కుల్కచెర్ల మం॥, వికారాబాద్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509335. | 18.03.2025 & 10.03.2025 నాటికి రూ. 6,99,380/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 9,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ పరిగి పరిధిలోని ఇండియా-509335, తెలంగాణ, వికారాబాద్ జిల్లా, కుల్కచెర్ల మం॥, చెరువుముందలి తాండ గ్రా॥, అంతరం గ్రామపంచాయతీ, నేరెళ్ళకుంట తాండ వద్ద అసెస్‌మెంట్ నెం. 327775000501, మొత్తం విస్తీర్ణం 169.62 చ॥గ॥లు, 141.82 చ॥మీ॥లు, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 847.87 కలిగిన ఇం.నెం. 3-1ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: చిన్న గోబ్రియ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: పాల్త్య సుందర్ నాయక్ యొక్క ఖాళీ స్థలం, తూర్పు: పాల్త్య తూక్య యొక్క ఖాళీ స్థలం, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు. | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 24.04.2025,
సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

# భూ వివాదాల సమస్యలకు భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టంతో సంపూర్ణ పరిష్కారం

- రైతులు, భూ యాజమానులు సంతోషంగా ఉండేలాగా అధికారులు కృషి చేయాలి
- మధిర మండల కేంద్రంలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్23( నినాదం న్యూస్ ):** భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో అపరిష్కృత భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి భూ యాజమానులు, రైతులు సంతోషంగా ఉండేలాగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం మధిర పట్టణం లోని రిక్రియేషన్ క్లబ్‌లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల పై జరుగుతున్న వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియతో మరొక సారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు.ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చేయడానికి చక్కని అవకాశం భూభారతి చట్టంతో రావడం హర్షనీయమని అన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు పరిష్కరించుకోవడానికి కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్పై ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి చట్టం రూపొందించారని తెలిపారు.మండల తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా నిర్వహిస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.న్యాయబద్ధంగా భూమి కలిగిన ప్రతిఒక్కరికి భూ భద్రత, భూ హక్కుల రక్షణ కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్గిగే విధంగా ఈ చట్టాని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు పూర్తి స్థాయిలో విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్‌లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్ధ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహా లను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్, అదనపు డీఆర్డోవో నూరొద్దీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ






**ఆళ్లపల్లి ఏప్రిల్ 23 నినాదం న్యూస్ :** ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ అనంతోగు కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మార్కులు సాధించారని కేజీబీవీ ఎస్ఓ కళాశాల ప్రిన్సిపల్ సరోజన బుధవారం విద్యార్థులను అభినందించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపిసిలో ప్రథమ మౌనిక 369/470 ద్వితీయ దుర్గ శ్రీ 330/500 ఇంటర్ సెకండ్ ఇయర్ లో ఎంపీసీలో ప్రథమ తహరిన్ 828/1000, ద్వితీయ బైపీసీలో పిబే 799/1000 మార్కులతో మండల స్థాయి ఉత్తీర్ణత సాధించారని ఆమే ఓ ప్రకటనలో తెలిపారు.

## పహాల్గం మృతులకు నివాళులు అర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** సమాజంలో శాంతి సామరస్యానికి ప్రతి ఒక్కరు చేయూతనిందించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రం. భగత్ నగర్ లోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో పహల్గామ్ మృతులకు సంతాప సూచకంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి పిరికి చర్య అని అమాయకులను బలి చేయడం దుశ్చర్య అని చాలా విచారకరమని చెప్పారు. అభివృద్ధి చెందుతున్నటువంటి భారతదేశంలో ఈ విధమైన సంఘటనలు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని, ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత ఇటువంటి చర్యలను తిప్పి కొట్టాలని సైనికులకు బాసటగా నిలిచి దేశ రక్షణకు అన్ని వేళలో సిద్ధంగా ఉండాలని చెప్పారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పురావృతం కాకుండా జాతీయస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తు న్నటువంటి జాతీయ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మరిన్ని కఠినతరమైన చర్యలను రూపొందించాలని, భారతదేశానికి రక్షణ కవచంగా అన్నివేళలో సేవలందించడానికి మేము సైతం అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధుల కుటుంబాలకు,మృతుల కుటుం బాలకు మేము అండగా ఉంటామని తెలుపుతూ మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉద్దేశంతో కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పహాల్గం" ఉగ్రదాడి తీవ్ర విచారకరం

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి
- ఉగ్ర దాడిని ఖండించిన ఐఎంఏ హుజరాబాద్ అసోసియేషన్



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని "పహాల్గం"లో జరిగిన ఉగ్రదాడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్, సెక్రటరీ డాక్టర్ ఊడుగుల సురేష్ తీవ్రంగా ఖండించారు. అదే విధంగా దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అంకం సుధాకర్ మాట్లాడుతూ అభం శుభం తెలియని,విదేశీయులు, పర్యాటకులు మరణించడం దురదృష్టకరమని,భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# స్టేట్ మార్కులతో కాకతీయ ప్రభంజనం




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** ఇంటర్ ఫలితాల్లో కాకతీయ విద్యా సంస్థల విద్యార్థుల స్టేట్ మార్కులతో తమ సత్తా చాటారని కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్.విజయ లక్ష్మీ తెలిపారు. ఇంటర్ సెంకడ్ ఇయర్ ఫలితాల్లో సఫా అఖిల్ ఎంపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, త్రిషా చౌదరి 991/1000మార్కులతో స్టేట్ ఐదో ర్యాంకు, ఆయేషా ఫాతిమా ఎంపీసీలో 988/1000 మార్కులతో స్టేట్ ఏడో ర్యాంకు, ఎం.లోకేష్ ఎంపీసీలో 987/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు, టి.శ్రీలేఖ ఎంపీసీలో 987/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించారని తెలిపారు. అంతుల్ హది హెఫ్రీనా బైపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, జునరియ అంబర్ బైపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, సోహా సనలియా బైపీసీలో 988/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. అన్మోల్ సర్వత్ ఎంఈసీలో 983/1000 స్టేట్ ర్యాంకు, ఎస్.వేధిక సీఈసీలో966/1000 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించారని తెలిపారు.

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో బి.కావ్యశ్రీ ఎంపీసీలో 467/470 మార్కులతో స్టేట్ రెండో ర్యాంకు, ఎం.హర్షత ఎంపీసీలో 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, టి.నిత్యశ్రీ ఎంపీసీలో 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, ఎం.ముదుల 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, బి.లాస్యశ్రీ 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, కె.కీర్తి 465/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు, ఎం.అశ్రిత 465/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు సాధించారని తెలిపారు. హనియా ఉమేమా బైపీసీలో 435/440 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, వి.ఇందు 435/440 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, టుబా ఫాతిమా 434/470మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు,రింషాఅనం434/470 మార్కులతో స్టేట్ నాలుగోర్యాంకు,వై.శ్రీనిత్య434/440 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

# విద్య ప్రదాత విగ్నేష్ గౌడ్

- మెరిట్ మార్క్స్ సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీ.
- అభినందించిన ఆర్డీవో, ఎంఈఓ, తహసిల్దార్, సిఐ.



**చేవెళ్ల ఏప్రిల్ 23(నినాదం న్యూస్):**

విద్య నిగూఢ గుప్తమగు
విత్తము, రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి,
విద్య గురుండు విదేశ బంధుడన్
విద్య విశిష్ట దైవతము,
విద్యకు సాటి ధనంబు లేదిలన్,
విద్య నృపాల పూజితము,
విద్య నెఱుంగని వాడు మర్త్యుడే..?

ఈ పద్యం చదువుకు ఉన్న విశిష్టతను తెలుపుతుంది. ప్రపంచంలో చదువుకు సాటి అయిన ధనమే లేదు. దొంగలు దోచుకోలేనిదన్న సారాంశం. విద్య విలువ తెలిసిన బిఆర్ఎస్ నాయకులు విగ్నేష్ గౌడ్ ఇంటర్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో మెరిట్ మార్కులు సాధించిన ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలోని విద్యార్థులకు బుధవారం స్థానిక విద్యా వనరుల కేంద్రంలో నగదు రూపంలో ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తహసిల్దార్ బి. కృష్ణయ్య గౌడ్, ఎంఈఓ పురన్ దాస్, సీఐ భూపాల్ శ్రీధర్ పాల్గొని విద్యార్థులను పేరెంట్స్ కళాశాల ప్రిన్సిపల్స్ సమక్షంలో శాలువాతో సన్మానించి ప్రైజ్ మనీ అందజేశారు.అనంతరం ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ,అమ్మాయిలు అంటే సమాజంలో దేంట్లో తక్కువ కాదని ఆధునిక సమాజంలో చులకన భావం ఉందని దాన్ని తలకిందులు చేసే విధంగా చదువు విద్యార్థినిలు ప్రతిభ సాధిస్తున్నారని కొనియాడారు. ఏ విజయం... ఏ ఓటమి... అంతిమము కాదని జీవితం అంటేనే ఓ పోరాటమని స్పష్టం చెశారు. ప్రతిభ సాధించిన విద్యార్థినిలు తమ కెరియర్ ముగిసేంతవరకు పెళ్లి అంశం రానీయకూడదని అలానే పేరెంట్స్ కూడా పెళ్లి ప్రస్థానం తెకూడదని చెప్పారు. ప్రతిభకు పదునెట్టి నీట్ సివిల్స్ పై దృష్టి సాధించాలని వైద్యులుగా, ఆఫీసర్ హోదాలో సమాజ సేవకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. చదువు విలువ తెలిసి ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఆర్థిక చేయూతనందిస్తున్న నాయకులు విగ్నేష్ గౌడ్ ను వారు అభినందించారు.సివిల్ సర్వీసులో రాణిస్తున్న వారు వెనుకబడిన గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారేనని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదివిన పునాదే వైద్యరంగం, సివిల్స్ లో వారిని నిలబెట్టిందన్నారు. ప్రస్తుత సమాజంలో కొందరు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నారని కార్పొరేట్ వ్యవస్థ ఎంత విస్తరించిన ఒక స్థాయిలో ఆగిపోతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల ప్రతిభకు అవధులు లేవని ఉద్బోధించారు. నేడు విద్యార్థులు చదువుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తద్వారా తుది ఫలితాలలో రాణించలేకపోతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధనకు సమాజ శ్రేయస్సు కు అందరూ చదువులో రాణించాల న్నారు. చదువుతారనే సమాజంలో మార్పు వస్తుం దని చెప్పారు. వివిధ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## జమ్మూ కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో హిందువులపై ఉగ్రదాడి హేయమైన చర్య




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్ ):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో చోటుచేసుకున్న దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ, ఆ దాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా నిజాంపేట్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి హనుమాన్ టెంపుల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ మొన్న వెస్ట్ బెంగాల్, నిన్న జమ్మూ కాశ్మీర్లో పహల్గామ్ లో హిందువుల పై జరిపిన ఉగ్రవాద దాడి హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఏదో ఒక ప్రాంతంలో దేవాలయాల పై ముఖ్యంగా నిన్న జరిగిన సంఘటనలో గుర్తింపు కార్డులను పరిశీలిస్తూ కేవలం హిందూ పర్యాటకుల పైన పాకిస్తాన్ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్న ఉగ్రవాదులు లష్కర్ ఈ తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (ఉగ్రవాదులు జరిపిన దాడిలో సుమారు 28 మంది హిందూ పర్యాటకులు మృతి చెందిన సంఘటన దేశంలోని ప్రతి ఒక్కరిని కలిసి వేసిందన్నారు. ఈ ఉగ్రవాద దాడులను ప్రతి రాజకీయ పార్టీ ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. సర్వమత సమ్మేళనం మానవులంతా సమానంగా చూసే పవిత్ర భారతదేశంలో హిందూ మతం కింద ఎన్ని కులాలు ఉన్నా ఒకే దేశం ఒకే మతంగా ఏర్పడి హిందూ సనాతన ధర్మం పై, హిందువుల పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడానికి హిందువులంతా ఐక్యమత్యం కావాల్సిన ఆవశ్యకతను వారు వివరించారు. మతోన్మాదం తో హిందువుల పై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి కేంద్రంలో ని ప్రభుత్వానికి సంపూర్ణమైన మద్దతు తెలియజేయడమే కాకుండావెస్ట్ బెంగాల్, పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను పెంచి ఉగ్రవాద సంస్థల పై వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రాంతాలకు పార్టీలకు మతాలకు అతితంగా ప్రతి హిందువు పాల్గొని సంఘీభావం తెలియజేయాలని వారు కోరారు. దాసి నాగరాజు,, గజ్జల సంతోష్, రచ్చ చక్రధర్,రవి యాదవ్, పద్మ ప్రసాద్,సచిన్, సతీష్ కృష్ణ, సురేష్ కూన ప్రసాద్, వెంకటేష్ ముదిరాజ్, నరసింహారెడ్డి,మల్లేష్ గౌడ్, సిద్ధూ, సాయికిరణ్, రఘు, కార్తీక్ మరియు వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ

- ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్23( నినాదం న్యూస్):** మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న లిమా పాప - మా ఇంటి మణిదీపంలి కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహానా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృ ప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఎ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని తెలంగాణ, ఆంధ్ర డీజీఎం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఇంటర్ ఫలితాలు రెండో సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ లో రాష్ట్ర స్థాయి మార్కులు 993 బి వైష్ణవి, 992 తహుర ఫాతిమా, 990 హన్సిక, ఈ విధంగా 980 ఆపై మార్కులతో 127 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఏ హర్షిని, ఎన్ దినేష్, సుప్పల శ్రీజ, శ్రీనిధి రెడ్డి 468 మార్కులు సాధించారు, అదేవిధంగా కే సంజన, మునిగంటి హరిణి, గుజ్జ రాజశ్రీ, దేశెట్టి వర్షిత్, గాండ్ల అఖిలేష్, హిమశ్రీ 467 మార్కులు సాధించారు. ఈ విధంగా 460 కి పైగా 91 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారని, విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని తెలంగాణ, ఆంధ్ర డీజిఎం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ కనబరుచుటకు విద్యార్థులలో ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయడం జరిగిందని, దానివల్లనే ఇంతటి చక్కటి ఫలితాలను సాధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేత

-పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూలాల్



**ఆళ్లపల్లి ఏప్రిల్ 23 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని మర్కోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వేసవి సెలవులు నేపథ్యంలో లాస్ట్ డే పని దినం సందర్భంగా పేరెంట్స్ టీచర్స్ పీటీఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూలాల్ మాట్లాడుతూ... విద్యార్థులు వేసవి సెలవులు నేపథ్యంలో ఇంటి దగ్గరే విద్యార్థులు ఉంటూ చదువుకోవాలని ఎండకు విద్యార్థులను బయటికి పంపించకుండా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. తదనంతరం సైన్స్ అండ్ మ్యాథమెటిక్స్ జిల్లాస్థాయిలో గెలుపొందిన జస్వంత్, నవదీపిక విద్యార్థులకు వారి ప్రతిభను చూపినందుకు ప్రోగ్రెస్ కార్డు సర్టిఫికెట్, పాఠశాల విద్యార్థులకు గ్రేడింగ్ మార్కులను బట్టి వారి ప్రతిభను చూపుతూ ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గి రామకృష్ణ, ఉపాధ్యాయులు చిన్నేశ్వరరావు, హరినాథ్, చందరావు, బన్సిలాల్, సురేష్, వేణుగోపాల్, రమేష్, శారదమని, సిఆర్పి సునీత, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

- నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన నోడల్ అధికారిణి రాజేశ్వరి



**ఖమ్మం,ఏప్రిల్23( నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తు దారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. బుద్ధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 69, గువ్వలగూడెం గ్రామానికి సంబంధించి 63 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ పది ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని..



**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సత్తా చాటింది. నరసరావుపేటలోని జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్లకు చెందిన విద్యార్థిని పావని చంద్రిక 10వ తరగతిలో 598 మార్కులు సాధించింది. ప్రభుత్వ స్కూల్లో చదివి 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించిన పావని చంద్రికను జిల్లా విద్యాశాఖ అధికారులకు మెచ్చుకున్నారు. విద్యార్థిని పావని చంద్రికతో పాటు ఆమె తల్లిదండ్రులు, పాఠశాల హెడ్‌మాస్టర్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పిలిచి సన్మానించి స్వీట్లు తినిపించారు జిల్లా డీఈఓ చంద్రకళ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మంచి ఫలితాలు వచ్చినట్టు తెలిపింది. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. తనను అధికారులు మెచ్చుకోవడం పట్ల విద్యార్థిని పావని హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో తనకు 598 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉందంది. తన అమ్మమ్మ, స్కూల్ టీచర్లు, స్కూల్ హెడ్‌మాస్టర్ కృషి వల్లే తాను ఈ మార్కులు సాధించినట్లు తెలిపింది. తల్లిదండ్రులకు దూరంగా ఉన్నప్పటికీ తన అమ్మమ్మ తనను ఎంతో జాగ్రత్త తీసుకుని చదివించిందని తెలిపింది. భవిష్యత్తులో తాను ఐఏఎస్ కావాలని అనుకుంటున్నానని..ఐఏఎస్ చదవడానికి ప్రభుత్వం సహకరిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని విద్యార్థిని పావని చెప్పుకొచ్చింది.

# వారం రోజుల్లో పెళ్లి.. అంతలోనే



**కర్నూలు, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** అయ్యో ఆటో ఆపండి అయ్యా.. అక్కడ చనిపోయింది నా కొడుకు అయ్యా.. ఆ బండి నా కొడుకుది.. ఆ అంగి నా కొడుకుది అయ్యా.. అక్కడ నా కొడుకే పడిపోయినట్టున్నాడు.. ఆటో ఆపండి అయ్యా.. అంటు ఆ తల్లి ఆటో ఆపి పరిగెత్తుకుంటూ వెళ్లి కొడుకును చూసి భోరుమన్నది. వారం రోజుల్లో పెళ్లి కావల్సి కొడుకు విగతజీవిగా పడి ఉండడంతో ఆ తల్లి కన్నీరు మున్నీరు అయింది. కర్నూలు జిల్లా పాములపాడు మండలం కంబాలపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగేంద్ర మృతి చెందాడు. తన పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్లి వస్తూ.. ప్రమాదవశాత్తు బస్సును ఓవర్టేక్ చేయడం పోయి, ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ ప్రమాద సంఘటన జరిగిన ఐదు నిమిషాలలోపే వెనకాల ఆటోలో తల్లి వ్యాపార నిమిత్తం వెళ్లి వస్తూ, ఆ రోడ్డు సైడ్ కొడుకు పడి ఉండడాన్ని గమనించింది. అయ్యో.. ఆటో ఆపండి.. అక్కడ నా కొడుకు లాగే ఉన్నాడంటూ ఆటో ఆపి వెళ్ళింది. అక్కడికి వెళ్లి చూడగా తన కొడుకు విగతజీవిగా పడి ఉండడంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది. పెళ్లి పత్రికలు పంచి వస్తాను.. సాయంత్రం పెళ్లి బట్టలకు పోదామని, తిరిగి రాని లోకాలకు వెళ్లిన కొడుకు చూసి ఆ తల్లి రోదనలు అక్కడున్న వారందరినీ కన్నీరు పెట్టించింది. ఆత్మకూరు పట్టణానికి చెందిన నాగసుబ్బమ్మ, కాంతారావు దంపతుల రెండవ కుమారుడైన నాగేంద్ర స్థానికంగా చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన యువతితో నాగేంద్రకు వివాహం నిశ్చయమైంది. ఏప్రిల్ 30వ తేదీన ఆత్మకూరు పట్టణంలో పెళ్లి జరగాల్సి ఉంది. అంతలోనే పాములపాడు మండల కంబాలపల్లె గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పెళ్ళికొడుకు నాగేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. బొలెరో వాహనం బైక్ ఢీ కొట్టడంతో, బైక్‌పై ప్రయాణం చేస్తున్న ఆత్మకూరు పట్టణానికి చెందిన నాగేంద్ర మృతి చెందాడు. మృతుడు నాగేంద్ర తన పెళ్లి పత్రికలను పంచి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వారం రోజుల్లో పెళ్లి జరగాల్సి ఉండగా పెళ్లి కొడుకు ప్రమాదంలో మృతి చెందడంతో లబోదిబోమంటున్నారు కుటుంబ సభ్యులు.

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచ్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి, డా॥ ఎన్.వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 51, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)తో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన మరియు ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీలిమిటెడ్, అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి దిగువ ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో అది అలానే" మరియు అక్కడ ఏదైతే ఉందో అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయడమైనది.

| క్ర. సం | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు /గ్యారంటారులు/న్యాయవారసులు పేరు, రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణభారాలు ఏవైన ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వ్ ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది & సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | | | | | | |
| 1 | రామచంద్ర ట్రేడర్స్ (రుణగ్రహీత) ద్వారంపూడి మాణిక్యం (సహ-రుణగ్రహీత1), గవరయ్యమ్మ కర్రి (సహ-రుణగ్రహీత2) రామచంద్రా రెడ్డి మేడపాటి (సహ-రుణగ్రహీత3) వెంకట లక్ష్మీ మేడపాటి (సహ-రుణగ్రహీత4) రుణ ఖాతా నెం. NHKKN00001221033 | ఐటం నెం. 1: గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 1685/2000. ఎస్ఆర్ఓ. బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/ఎ, 329 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన పాత డి.నెం. 5-137, కొత్త డి.నెం. 5-147 గల స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 51 అడుగులు లేదా 15.55 మీటర్ల కర్రి వీర రాఘవ రెడ్డి యొక్క మిల్లు గోడ, దక్షిణం: 51 అడుగులు లేదా 15.55 మీటర్ల శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ యొక్క గోడ, తూర్పు: 58 అడుగులు లేదా 17.67 మీటర్ల కర్రి రామచంద్రా రెడ్డి యొక్క స్థలం, పడమర: 58 అడుగులు లేదా 17.67 మీటర్ల రాజావీధి. ఐటం నెం. 2: గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 1698/2000. ఎస్ఆర్ఓ. బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/1, పాత డి.నెం. 5-137, కొత్త డి.నెం. 5-147, 587 చ॥గ॥ల విస్తీర్ణములోని స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 58 అడుగులు లేదా 17.67 మీటర్ల కర్రి వీర రాఘవ రెడ్డి యొక్క రైస్ మిల్లు గోడ, దక్షిణం: 58 అడుగులు లేదా 17.67 మీటర్ల భీమన సుభా చంద్ర బోస్ యొక్క స్థలం, తూర్పు: 91 అడుగులు లేదా 27.88 మీటర్ల సబ్బెల్ల వీర రాఘవరెడ్డి యొక్క భూమి, పడమర: 91 అడుగులు లేదా 27.88 మీటర్ల స్థలం & ఈ సంఖ్యలో 1 & 2 పార్టీల ఇల్లు. | రూ. 5,05,20,708.00 (19 ఏప్రిల్ 2025 నాటికి) | రూ. 4,55,92,325/- / రూ. 45,59,233/- | 23 మే, 2025న ఉ. 11.00 గం॥ల నుండి మ. 03.00 గం॥ల వరకు | 30 మే, 2025న మ. 02.00 గం॥ల నుండి మ. 03.00 గం॥ల వరకు | 29 మే, 2025 | లాంఛనప్రాయ స్వాధీనతా |
| | | ఐటం నెం. 3: గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 134/2006. ఎస్ఆర్ఓ. బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/1, 467 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన టైల్డ్ ఇంటి డి.నెం. 5-136 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 70 అడుగుల రొంగల అప్పారావు, దక్షిణం: 70 అడుగులు తాడి ఆదిరెడ్డి యొక్క స్థలం, తూర్పు: 60 అడుగులు కర్రి వీర రాఘవరెడ్డి యొక్క మిగిలిన స్థలం, పడమర: 60 అడుగుల రాజావీధి. | | రూ. 1,71,10,650/- / రూ. 17,11,065/- | | | | |
| | | ఐటం నెం. 4: (1వ ప్రతి): గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 3471/2011. ఎస్ఆర్ఓ. బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/1, 440 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన టైల్డ్ ఇంటి డి.నెం. 5-136/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 64 అడుగుల కొంత మేరకు రొంగల అప్పారావు, దక్షిణం: 68 అడుగులు తాడి ఆదిరెడ్డి యొక్క స్థలం, తూర్పు: 60 అడుగులు సబ్బెళ్ళ కృష్ణా రెడ్డి మరియు ఇతరుల స్థలం, పడమర: 60 అడుగులు ఆవ పార్టీ యొక్క గోడ. ఐటం నెం. 4: (2వ ప్రతి): గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 3471/2011. ఎస్ఆర్ఓ. బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/1, 48 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన టైల్డ్ ఇంటి డి.నెం. 5-136/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 55 అడుగుల ఇతరుల స్థలం, దక్షిణం: 58 అడుగుల రొంగల్ అప్పారావ్ యొక్క స్థలం, తూర్పు: 08 అడుగుల సబ్బెళ్ళ కృష్ణా రెడ్డి మరియు ఇతరుల స్థలం, పడమర: 07 రాజావీధి. | | రూ. 1,80,49,525/- / రూ. 18,04,953/- | | | | |

సదరు వేలమును మా వేలం ఏజెన్సీ వాల్యు ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) ద్వారా ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. తనఖాదారులు పైన తెలిపిన ప్రకారం తేది: 29 మే, 2025 సా. 5.00 గం॥లలోగా మొత్తం బకాయిలు ప్లస్ తదుపరి వడ్డీతో చెల్లించుటకు ఇదే తుది అవకాశమును ఈ నోటీసు ద్వారా తెలియజేస్తూ, విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తిని షెడ్యూల్ ప్రకారం అమ్మబడును.
ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్ము (ఇఎండి) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) రూపంలో (కాలం-ఆరిఫర్ చేయండి) ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఈ ఆర్టికల్ పైనతెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామాలో తేది: 29 మే, 2025 సా. 4.00 గం॥లలోగా దాఖలు చేయవలెను. అంతేగాక ఔత్సాహిక బిడ్డర్లు రిజిస్ట్రేషన్ ఫారం & బిడ్ నియమ నిబంధనల ఫారంల పై సంతకం చేసి ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరున ఈ ఆర్టికల్ పైన తెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామాలో తేది: 29 మే, 2025 సా. 5.00 గం॥లలోగా దాఖలు చేయవలెను. ధరావత్తు సొమ్మును ఏదేని జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్‌లో డిమాండ్ డ్రాఫ్ట్ (డీడి) తీసి "ICICI Home Finance Company Ltd"-Auction" పేరుతో ఈ ఆర్టికల్ పైన తెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామా వద్ద చెల్లుబాటు అయ్యేటట్లుగా తీసి దాఖలు చేయవలెను.
తదుపరి టెండర్లు దాఖలు లేదా అమ్మకము యొక్క నియమ నిబంధనలు, తనిఖీకి సంబంధించి ఏవైన స్పష్టతల కొరకు ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి 9920807300కు సంప్రదించవలెను.
ఎటువంటి తదుపరి కారణములు తెలియజేయకుండా ఏవైన లేదా అన్ని బిడ్లను నిరాకరించుటకు అధీకృత అధికారి పూర్తి హక్కులు కలవు. అమ్మకము యొక్క వివరణాత్మక నియమ నిబంధన కొరకు https://www.icicihfc.comను సందర్శించండి.
తేది: 24.04.2025, ప్రదేశం: తూర్పు గోదావరి

అధీకృత అధికారి, ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number: U65922MH1999PLC120106

# మూడు నియోజకవర్గాలపై ఫోకస్..

## నేడు జగన్ కీలక సమావేశం



**కడప, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి రూరల్, జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరుపై మాజీ సీఎం జగన్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల పార్టీ నేతలతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో భేటీ కానున్నారు. పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేయనున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వరుస సమావేశాలలో భాగంగా వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్‌సీపీ నేతలతో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలను ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా జిల్లాలకు సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు కూడా హాజరుకానున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమితో తీవ్ర నిరాశలో ఉన్న పార్టీ నాయకుల్లో వైసీపీ అధినేత జగన్ ధైర్యం నింపుతున్నారు. మరో నాలుగేళ్లు కళ్లు మూసుకుంటే ఎన్నికలు వస్తాయని, ఈ సారి గెలుపు తమదేనని, అప్పటి వరకు అందరూ పార్టీ కోసం పని చేయాలని సూచిస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల నేతలతో ఆయన భేటీ అయ్యారు. స్థానికంగా పార్టీ బలోపేతం కోసం పని చేయాలని, వారికి మంచి అవకాశాలుంటాయని సూచించారు. గురువారం కూడా ఆయా నియోజకవర్గాల నేతలతో జగన్ కలవనున్నారు. పార్టీ బలోపేతం, వచ్చే ఎన్నికల్లో గెలుపుపై దిశానిర్దేశం చేయనున్నారు.

# అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్య

- మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** పహల్గామ్ ఉగ్రవాద దాడిని వైయస్ఆర్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగపరిచే చర్య అని మండిపడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని హఫీజ్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ దారుణ దాడికి తగిన శిక్షలు కల్పించేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచాలని హఫీజ్ ఖాన్ వ్యాఖ్యానించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీకి చెందిన యాపచెట్టు సదానందం అనారోగ్యం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకులు కర్రోళ్ళ స్వప్న భాస్కర్ మానవతా దృక్పథంతో స్పందించి బుధవారం మృతుడి భార్యకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఆయన సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాపచెట్టు ఓంకార్, రాజశేఖర్, యాపచెట్టు సామేల్, దేవన్న, రాజన్న, స్వామి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన



**మహాముత్తారం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం గండికామారం గ్రామంలోని ఆలయంలో హనుమాన్, వినాయక, శివలింగ విగ్రహాలు ప్రతిష్టాపనతో పాటు భూలక్ష్మి, భువనేశ్వరా మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. బుధవారం వేదపండితుల సమక్షంలో విగ్రహాల ప్రతిష్టాపనను కన్నులపండువగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కాగా దాతల సహకారంతో ఆలయ నిర్మాణంతో పాటు విగ్రహాల ప్రతిష్ట చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు రూ.50,016, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు రూ.50,016లు విరాళంగా అందించారని వారు తెలిపారు. హనుమాన్ గుడి నిర్మాణానికి విగ్రహ ప్రతిష్ట కి భూలక్ష్మి ప్రతిష్టకు విరాళాలు అందించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులతో పాటు విరాళాలు అందించిన దాతలకు గండి కామారం గ్రామ ప్రజల పక్షాన ఆలయ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసుపత్రిని తనిఖీచేసిన డీఎంహెచ్ఓ సాంబశివరావు



**నర్సంపేట, ఏప్రిల్ 23 (నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆయు ష్మాన్ ఆరోగ్యం మంది రాలను బుధవారం మహేశ్వరం నర్సంపేట లలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని,మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు ప్రోత్సహించాలని కోరినారు. అనవసరమైన సిజేరియన్లు జరగకుండా గర్భిణీలకు వారి కుటుంబీకులకు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని తెలిపినారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఇమ్మైజేషన్ క్యాచ్అప్ ప్రోగ్రాములో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని సూచించారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు. ప్రజలు అవసరం అయితే బయటికి వెళ్లాలని వెళ్లిన సమయంలో తలకు రూమాలుగాని పూర్తిగాని ధరించాలని తెలిపాలన్నారు. వడదెబ్బకు గురి అయిన వ్యక్తి వెంటనే ఇంటిలోని నిమ్మరసం, గంజి, కొబ్బరినీళు ,,మజ్జిగ తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్,ఆరోగ్య పర్యవేక్షకులు రామలింగయ్య, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల సుందరీమణుల పర్యటనకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

- కలెక్టర్ దివాకర టి.ఎస్.
- రామప్పలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14న ములుగు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప ఆలయం, హరిత హోటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని హైదరాబాద్ నగరంలో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి ములుగు పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయంను సందర్శించనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాన్ని స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తో సుందరికరించి, గ్రీనరీ పెంచాలని, స్వాగత ఏర్పాట్లు, కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరీమణులను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చారిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు, షో బోట్ ఈవెంట్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య ఒకేషనల్ కళాశాల ప్రభంజనం


- విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎంపి హెచ్ డబ్ల్యు (ఎఫ్) ద్వితీయ సంవత్సరంలో ఎస్.శిరీష 973/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. కే.శిరీష 955/1000, ఎన్. రోజా 950/1000 మార్కులు సాధించి జిల్లాలో మంచి పేరు తెచ్చారు. ఎంపి హెచ్ డబ్ల్యు (ఎఫ్) మొదటి సంవత్సరంలో ఎస్. నవ్య 491/500, కే.తేజస్విని 489/500, కే.హరిణి 486/500, మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఎమ్మెల్టీ సెకండ్ ఇయర్ లో ఏం.అజయ్ 969/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు. ఎమ్మెల్టీ ఫస్ట్ ఇయర్ లో ఎస్.ప్రదీప్ 476/500, ఎస్. సంతోష్ 470/500 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు. శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతి ఏడాది ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించి మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రభులింగం, డైరెక్టర్ ఎండి.చాంద్ పాషా, బి.రామ్ రెడ్డి, కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎండి.చాంద్ పాషా మాట్లాడుతూ ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులు సాధించడం వారి తల్లిదండ్రులకు, కళాశాలకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో తొందరగా స్థిరపడడానికి ఒకేషనల్ విద్యను విద్యార్థినీ, విద్యార్థులు ఎంచుకోవడం సంతోషకరమని వారన్నారు. కళాశాలలో లెక్చరర్లు పట్టుదల, శ్రద్ధతో విద్యను బోధించడం వల్ల విద్యార్థులు ఈ ఫలితాలు సాధించారని, విద్యార్థులు ఇష్టంతో చదివి పరీక్షలు రాయడం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన చెప్పారు

## ఇంటర్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థినిని..

# సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ లో 995/1000 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన చరిత అనే విద్యార్థినిని బుధవారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి కాలేజీలో చదువుతున్న పెబ్బేరు పట్టణానికి చెందిన నాగరాజు కుమార్తె ఎం.చరిత 995/1000 మార్కులు సాధించింది. కార్పొరేట్ కాలేజీలకు దీటుగా జాగృతి కళాశాల విద్యార్థిని 995 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు తెచ్చుకుంది. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జాగృతి కళాశాలలో చదివిన చరిత అనే అమ్మాయి రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం వనపర్తికే గర్వకారణమని చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న కళాశాలల్లో చదివిన విద్యార్థులు మంచిర్యాంకులు సాధించారని వారిని కూడా సన్మానం చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని ర్యాంకులు సాధించి వనపర్తి కాదు.. విద్యాపర్తి అని నిరూపించాలని సతీష్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి కళాశాల ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్, కళాశాల యాజమాన్య సభ్యులు శ్యామ్, భాస్కర్, సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, పుట్టపాక బాలు, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దావఖానలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలి

- మరిపెడ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవి



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తో సమీక్షా నిర్వహించామని డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ దవాఖానలో మొదటి మూడు నెలలో పేర్లను నమోదు అయ్యో చేసుకునే విధంగా,ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు జరిగేటట్లు,ప్రతి బుధవారం మరియు శనివారాలలో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి విధంగా చూసుకుని ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. అదే విధంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఆసంక్రమిక వ్యాధులైన బిపి,షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు. ప్రతి మంగళవారం, శు క్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు. ఆరోగ్య కేంద్రాలలో మందులు మరియు ఓఆర్ఎస్ ద్రావణాలు అందుబాటులో ఉండాలని,వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరడమైనది. ఈ కార్యక్రమం మంగమ్మ,సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్,మాధవి,లక్ష్మి,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,ఉపేంద్ర, సిరి,ఝాన్సీ,సతీష్,సాయిశ్రీ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# తాగి డ్రైవింగ్ చేస్తే... ఇక జైలే..

- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరిక



**కోదాడ,ఏప్రిల్23 (నినాదం న్యూస్):** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తులకు జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు బుధవారం కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఇద్దరు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని బుధవారం కోర్టులో హాజరు పరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన ఒక్కరికి రూ.2000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించినట్లుగా తెలిపారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** మంగళవారం ప్రభుత్వం వెలువరించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలలో గాజులరామారం విద్యార్థులు తమ సత్తా చాటారు.వారిలో కె.అవినాష్ 468/470 మార్కులు సాధించగా సిహెచ్ మధుమిత 466/470 మార్కులు, ఎల్. నీతు 492/ 500 మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. రాష్ట్ర టి పి సి సి ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి విద్యార్థులను అభినందించారు. అనేకమంది విద్యార్థులకు ఆదర్శం గా నిలవాలని సూచించారు. ఈ సందర్భం గా తల్లి తండ్రుల శ్రమ ను పొగడి విద్యార్థులను ఘనం గా సత్కరించారు.

## దేవాలయాల అభివృద్ధికి పాటుపడతా..

### • ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ రోడమేస్త్రీ నగర్ లో కొలువై ఉన్న మధుర మీనాక్షి దేవస్థానం పునరుద్ధరణ, కుంభాభిషేకం, కలశ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మన్నే రాజు, పరుష శ్రీనివాస్ యాదవ్, నాగరాజ్ యాదవ్, కె.పి.వెంకటేష్ గౌడ్, శేఖర్ రావు, ఆకుల ప్రభాకర్, గడ్డం రాజు, కృష్ణ, అంజి, మాసస్వామి, లింగం, డీజీఆర్, కృష్ణ, తంగవేలు, చంద్ర, శ్రీకాంత్ మరియు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడి అమానుషం

### • ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి



**జవహర్‌నగర్, ఏప్రిల్ 23 ( నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం, బైసారన్ లో మంగళవారం రోజు పర్యాటకులపై లష్కర్ ఏ తోయిబా అనుబంధ సంస్థ రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఉగ్రవాద సంస్థ జరిపిన కాల్పులను భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ కన్వీనర్ షేక్ షావలి తెలిపారు. 28 మందిని పొట్టన పెట్టుకొని, 20 మంది తీవ్ర గాయలకు కారణమైన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలు ఏ రూపంలో ఉన్న తీవ్రంగా ఖండించాలని ఈ సంఘటనను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. మతం ముసుగులో ఇలాంటి అమానుష, దుర్మార్గమైన రెచ్చగొట్టే చర్యలతో ఉన్మాద, పైశాచిక దాడులకు పాల్పడుతున్న ఉగ్ర మూకలకు వ్యతిరేకంగా యావత్ ప్రజానీకం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను అన్నిరకాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యాటకులకు సరైన భద్రతా సౌకర్యాలను కల్పించడంలో విఫలమైన కేంద్ర మంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహించి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనను ప్రజాస్వామ్యవాదులు మేధావులు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతికి విశేషపూజలు



**అల్వాల్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని కానాజిగూడ డైరీ ఫామ్ రోడ్డులో వెలిసిన ప్రపంచ ప్రసిద్ధ మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి బుధవారం సందర్భంగా ప్రత్యేక హోమంలో అర్చనలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. పతనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలనే నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఎలాంటి విఘ్నాలు క ల గకుండా నిర్వహించామని అందరూ సహకరించారని అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడాలని భక్తులను కోరారు.


## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలించాలి

### • కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి




**అల్వాల్, ఏప్రిల్ 23( నినాదం న్యూస్):** 27న వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభకు బి ఆర్ ఎస్ శ్రేణు లు భారీగా తరలించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు.రజితోత్సవ వేడుకల 27న జెండావిష్కరణ కొరకు దిమ్మెలను గులాబీ రంగులతో తీర్చిదిద్దారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని దిమ్మలను గులాబీ రంగులతో ముస్తాబు చేసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని జయప్రదం చేయాలని చలో వరంగల్ అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, రాపర్తి చంద్రశేఖర్, అరవింద్, శ్రీనివాస్, మహేష్ ,సాజిద్, సతీష్, మహిళలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాచారం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** నాచారం డివిజన్ రవీంద్ర నగర్ లోని సాయిబాబా దేవాలయంలో నూతనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. అలాగే నవగ్రహాల ప్రతిష్ట కూడా చేయడం జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, నరసింహ, దామోదర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, హరికిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లిటిగేషన్ సమస్యలను భూ భారతి పరిష్కరిస్తుంది

### • సరిహద్దులు పారదర్శకంగా జరిగేలా బుధార్
### • అవగాహన సదస్సులో కలెక్టర్ గౌతమ్






**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్23,(నినాదం న్యూస్):** ఎంతోమంది మేధావులు నిపుణులు అనుభవజ్ఞులు లీగల్ ఎక్స్పర్ట్స్ ఎన్నో విధాలుగా ఆలోచించి ప్రజలకు రైతులకు మేలు జరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం మేడిపల్లి మండలం లోని పిర్జాదిగూడ గ్రామంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి పరుస్తూ తెలిసి తెలియక జరిగిన తప్పులను సవరించే ఆప్షన్ ఈ భూభారతిలో ఉందని ఆర్ డి ఓ కు అధికారాలు ఈ చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని వారి సమస్యలను ఈ భూభారతిలో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. భూ లిటిగేషన్ సమస్యలను కూడా భూభారతిలో పరిష్కరించే అవకాశం ఉందన్నారు. భూ సరిహద్దులు పారదర్శకంగా జరిగేలా బుధార్ కూడా ఈ భూభారతిలో ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఒకే సమయంలో రిజిస్ట్రేషన్ మ్యూట్రిషన్ చేసే విధంగా ఆప్షన్ ఉందన్నారు. విరాసత్ మెడిటేషన్ చేయాలంటే తప్పకుండా సంబంధికులకు నోటీసులు జారీ చేసి పరిశీలించిన అనంతరం చేస్తామన్నారు. ప్రతి సమస్యకు రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఈ భూభారతి చట్టం లో ఉందని కలెక్టర్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు 18 నిబంధనలున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించండి

### • బీహెచ్ఈఎల్ యాజమాన్యానికి విన్నవించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** రామచంద్రపురం డివిజన్ పరిధిలో బిహెచ్ఇఎల్ భూములకు సంబంధించి నెలకొన్న వివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిహెచ్ఇఎల్ ఈడి భరణి రాజాకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం బీహెచ్ఈఎల్ పరిశ్రమలోని అడ్మిన్ కార్యాలయంలో రామచంద్రాపురం డివిజన్ సంబంధించిన ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులతో కలిసి యాజమాన్యంతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ప్రధానంగా.. ఈఎస్ఐ చర్చి సమీపంలో గల బీరప్ప గుడిని బిహెచ్ఇయల్ పరిశ్రమ భూమిలో ఉందంటూ సంబంధిత అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు బాంబే కాలనీ సమీపంలో ప్రహరీకి అనుకొని గత దశాబ్దాల కాలంగా స్థానిక పాడి రైతులు పశువుల కొటాలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వీటిని సైతం తొలగించాలని ఇటీవల బెల్ అధికారులు నోటీసులు అందించారని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. రాయసముద్రం చెరువు సమీపంలో గల మసీదు నిర్మాణం సైతం బెల్ పరిధిలో ఉందంటూ అధికారులు ఇటీవల తాకీదులు జారీ చేశారని పేర్కొన్నారు. పై మూడు అంశాల్లో యాజమాన్యం వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా బీరప్ప గుడి అంశంలో కూల్చివేసిన స్థానంలో తిరిగి దేవాలయం నిర్మించడంతోపాటు విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. పాడి రైతుల అంశంలో మానవీయ కోణంలో స్పందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన బెల్ ఈడి భరణి రాజా.. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కురుమ సంఘం అధ్యక్షులు నరసింహ, పుర ప్రముఖులు ఊరెళ్ళ రాజు, ఐలేష్, కరిక సత్యనారాయణ, అంజన్న, యాదగిరి, గోవింద్, మల్లేష్, కుమార్, నరసింహ, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కర్తవ్యం

### • ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్.పార్టీ విప్ కే.పి.వివేకానంద పెట్ బషీరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలను నేరుగా కలిసి వారి నుంచి సమస్యలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులను ఎమ్మెల్యే కు వినిపించారు. ఎమ్మెల్యే వారి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు అధికారులకు ఇచ్చారు.అలాగే పలువురు స్థానికులు వివిధ శుభ కార్యక్రమాలకు ఆహ్వానాలు అందజేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### • ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే 3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్, భవాని నగర్ మరియు మార్కండేయ నగర్, కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, లక్ష్మి నారాయణ పటేల్, మనేమ్మ , యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం




### • కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, ఏప్రిల్ 23 (నినాదం) :** భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం జరుగుతుందని, భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా హయాత్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో కలెక్టర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం-2025 ను ఈ నెల 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. సాదా బైనామాలు, వారసత్వంగా వచ్చిన భూములపై 30 రోజుల్లోగా విచారణ చేయడం జరుగుతుందని, ఒకవేళ అట్టి గడువులోగా విచారణ చేయని పక్షంలో రిజిస్ట్రేషన్ అయినట్లుగా భావించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ చట్టం పై అవగాహన ఏర్పర్చుకోవాలని, వారికి ఉన్న భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం మే మొదటి వారం నుండి గ్రామాలలో సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. అంతకుముందు సరూర్ నగర్ మున్సిపల్ వార్డులో నిర్వహించిన భూభారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని రైతులకు భుభారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమయంలో రైతులు భూ సమస్యలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం భూభారతి చట్టం-2025 ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు అడిగిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్, కలెక్టర్ సమాధానాలు ఇవ్వడం జరిగినది. ఈ సదస్సులలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, సరూర్ నగర్ మున్సిపల్ కమిషనర్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, స్థానిక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు రావాలని ఆహ్వానపత్రం అందజేత



**నాచారం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మిగడ్డ లో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రంను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి అందజేశారు. ఏప్రిల్ 27 న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని ఇంటిటికి తిరుగుతూ బొట్టు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటింటికి ఆహ్వాన పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చేయాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్తుంది అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళి తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ



**జవహర్‌నగర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుక్కమ్మ బస్తీలో కేఎల్ఆర్ జన్మదిన వేడుకలు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ. కాలేశా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలేశా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సామాజిక స్పృహ కలిగిన మహోన్నత వ్యక్తి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి 69వ జన్మదిన వేడుకలు పేదల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం కాలేషా అతని సతీమణి షర్మిల ఆధ్వర్యంలో సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర సరుకులతోపాటు ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు. కేఎల్ఆర్ 69వ జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు, పేద మహిళలు, వృద్ధులు, కుటుంబ సభ్యులలో షేక్ ముర్తాజా, హైదర్ షేక్, అజ్మతుల్ హైదర్, నూర్ లైన్, ఫాతిమా, సాధన బేగం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## కార్ఖానా బస్తీల్లో పర్యటించిన ఎమ్మెల్యే

### • అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్23,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ హెల్త్ అండ్ శానిటైజేషన్ సూపరింటెండెంట్ మహేందర్ తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి కారా?నా బస్తీలలో పర్యటించారు. కంటోన్మెంట్ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపడుతున్న బస్తీపర్యటనలో భాగంగా గత శనివారం 19 వ తేదీన వార్డు 3, కారా?నా లో నిర్వహించిన బస్తీ పర్యటనలో స్థానికులతో మాట్లాడి అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, సిసి రోడ్లు, నాలా, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలను గుర్తించారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో కలిసి మరో మారు బస్తీలలో పర్యటిస్తానని స్థానికులకు ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఇచ్చిన హామిని నిలబెట్టుకుంటూ బుధవారం వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ కారా?నా బస్తీలలో పర్యటించటం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, సిసి రోడ్ల నిర్మాణం, ఓపెన్ నాలా సమస్యలు, నీటి సరఫరా, విద్యుత్ స్థంబాల సమస్యలపై వెంటనే అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కావలసిన నిధుల అంచనాలను తయారు చేయాలని, సమస్యల పరిష్కారానికి వేగంగా పనిచేయాలని ఆదేశించారు. ఇచ్చిన మాట మీద నిలబడి తమ సమస్యలను పరిష్కరించడానికి అధికారులతో కలిసి ఎమ్మెల్యే తమ ప్రాంతంలో పర్యటించడం పట్ల కారా?నా వాసులు హర్షం వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కంటోన్మెంట్ హెల్త్ అండ్ శానిటైజేషన్ సూపరింటెండెంట్ మహేందర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు సన్మానం




**చేవెళ్ల, ఏప్రిల్ 23( నినాదం న్యూస్):** చేవెళ్ల ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ లో ఉత్తమ చాటిన శృతిలయ MPC 468/470, భార్గవి MEC 492/500, వర్షిత CEC 490/500, గాయత్రి MPC 465/500 విద్యార్థులను చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డిలు శాలువతో సన్మానించి పై చదువుల కోసం తమవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి గారు విద్యార్థులను అభినందించి మునుముందు పై చదువులు చదవాలని శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మధ్యల శ్రీనివాస్, పి ఎస్ ఎస్ డైరెక్టర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నప్ప రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం

## అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఏప్రిల్23(నినాదం న్యూస్):** రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై బుధవారం చొప్పదండిలోని జీఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆధారాలతో దరఖాస్తు చేస్తే పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరిస్తామని తెలిపారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.

గతంలో తహసీల్దారు పరిష్కరించే చిన్న, చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారాం అవుతున్నాయి,ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలూ లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు.కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వ్యవసాయ అదనపు సహాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పద్మాకర్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఘటన పట్ల యువజన కాంగ్రెస్ నిరసన

## అధ్యక్షులు పంజాల కృపాసాగర్




**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తు. కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపాసాగర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పరి విశాల్ ఆధ్వర్యంలో గీతా భవన్ చౌక్‌లో నిరసన కార్యక్రమం. చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ దాడి మోడీ ప్రభుత్వం. వారి నిఘా సంస్థల యొక్క ఘోరమైన వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. పర్యాటకులు సురక్షితంగా లేని పరిస్థితులు అత్యంత ఆందోళన కలిగిస్తున్నాయి అని యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమీర్ అజ్జు సమక్షంలో జరిగిన ఈ నిరసన ద్వారా ఈ క్రూరమైన ఉగ్రవాద చర్యను తీవ్రంగా ఖండిస్తు, మోడీ ప్రభుత్వం నిఘా సంస్థల వైఫల్యాన్ని ఎత్తి చూపుతు, ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మాడుగుల ప్రవీణ్, ,కరీంనగర్ రూరల్ మండల ప్రెసిడెంట్ గట్టు ప్రశాంత్ ,అసెంబ్లీ ఉపాధ్యక్షులు జెర్రిపోతులవాసు,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు కొయ్యడి వేణు , జాకియుద్దీన్,ముషారఫ్ ,గాలి అనిల్ ,టౌన్ ఉపాధ్యక్షులు ప్రేమ్ నాయక్ , కాడే ప్రశాంత్ ,సమ్రాట్ ,జే సాయి కృష్ణ ,అరుణ్ , దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భూ భారతి పై అవగాహన సదస్సు

**మల్యాల, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం గురించి అవగాహన సదస్సు గురువారం మండలంలోని ముత్యంపేట రెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు మల్యాల తాసిల్దార్ మునీందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను తాసిల్దార్ కోరారు.

# కాలేజీ టాపర్‌గా నిలిచిన మేడిపల్లి సంజన



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మల్యాల కస్తూరిబాయి గురుకుల కళాశాలలో చదువుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో కాలేజీ టాపర్ గా నిలిచిన మేడిపల్లి సంజన. మేడిపల్లి కోమల విజేందర్ దంపతుల కూతురు చిన్నప్పటినుండి చదువులో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు వెళుతుంది. మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న సంజన మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో 899 మార్కులు సాధించి కాలేజీ టాపరుగా నిలిచింది. జమ్మికుంట మండలం కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8 9 10 తరగతిలో చదివిన సంజన ఇంటర్మీడియట్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కస్తూరిబాయి కళాశాలలో సీటు సాధించి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి 899 మార్కులు సాధించి కన్న తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు మంచి పేరు తీసుకుని వచ్చింది. సంజన ను కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.


# శివాలయంలో అన్నదానం



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణ భారతీయ జనత పార్టీ నాయకుడు, హిందూ ధర్మ పరిరక్షకుడు సమాజ సేవలో ముందు ఉంటూ నిరంతరం ప్రజల పక్షం ఉండే నాయకుడు పొనగంటి రవికుమార్, (పీజేఆర్) పెళ్లి రోజు సందర్భంగా బుధవారం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో కరీంనగర్ వెలిశాలలో వృద్ధుల అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మీ సేవలో నేను ఎప్పటికీ ఉండాలని ఆశీర్వదించాలని అదేవిధంగా ఎప్పటికీ సమాజ సేవలో ఉండాలని కోరుకున్నటువంటి మహనీయుడు పొనగంటి రవి కుమార్ అని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, ఉడుగుల మహేందర్, ఆకుల పోశయ్య, బొజ్జ శరత్ కుమార్, సిరియాల విజయ్, సిరిపురం రమేష్, పొనగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాన్ని నమ్మిన వారికి ఉజ్వల భవిష్యత్తు

## శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవి కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** పుస్తకాన్ని నమ్ముతూ స్మార్ట్ ప్రణాళికలతో ఇష్టంగా కష్టపడి చదివిన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రవి కుమార్ అన్నారు. ఈ రోజు లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సౌజన్యంతో కరీంనగర్ జిల్లా పరిషత్ గ్రంథాలయ సంస్థ ఆవరణలో నిర్వహించిన ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుతూ డిజిటల్ యుగపు యువత ఏకాగ్రత భంగం చేయుటలో స్మార్ట్ ఫోన్స్ ప్రధాన అవాంతరాలుగా నిలుస్తున్నాయని, అంతర్జాలంలో పరిమిత కాలం గడుపుతూ, పుస్తక పఠనానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. ఎంత సేపు చదివామని ముఖ్యమే అయినప్పటికీ ఎంత జ్ఞానం సమపార్జించామనేదే ప్రధానమని గుర్తు చేశారు. మనం ఎంచుకున్న లక్ష్యాలను చేరే వరకు విశ్రమించవద్దని, పోరాటంలో గెలుపు తీరాలను ముద్దాడే వరకు మన ప్రయత్నంలో కసి ఉండాలని అన్నారు. సభాధ్యక్షత వహించిన లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, నమ్మిన దైవం, కన్న తల్లితండ్రులు, బోధించిన గురువులు, పుస్తకాల ముందు తల వంచిన వారు జీవితంలో ఉన్నత స్థాయికి తప్పక ఎదుగుతారని పేర్కొన్నారు. పుస్తకాలు మన జీవితకాల నేస్తాలని, నిత్య విద్యార్థి వలె జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. లీడ్ ఇండియా కోశాధికారి అనుముల దయాకర్ మాట్లాడుతూ, జ్ఞాన సమపార్జనకు పుస్తక పఠనమే ప్రధాన మాధ్యమం అని, పుస్తకాన్ని నమ్మిన వారికి తుదకు మంచే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా బాధ్యులు మిట్టపల్లి మహెందర్, లైబ్రేరియన్ సరిత, పోటీ పరీక్షలకు తయారు అవుతున్న యువతీ, యువకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## విజేత పిల్లల హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలో బుధవారం విజేత పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్. హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట రోడ్డులో కన్యకా పరమేశ్వరి ఆలయం ఎదురుగా ఏర్పాటుచేసిన విజేత పిల్లల హాస్పిటల్‌ను బుధవారం ప్రణవ్ సందర్శించగా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ఎలుక దేవేందర్ రెడ్డి ఎడవెల్లి విజేందర్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయిలో విజేత పిల్లల హాస్పిటల్ హుజురాబాద్ లో ఏర్పాటు చేయడం శుభసూచకమని వైద్యం కోసం వచ్చే వారిని ప్రేమతో పలకరిస్తూ నాణ్యమైన మెరుగైన వైద్యాన్ని అందించి అందరి ప్రశంసలు పొందాలని ఆయన హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. హుజురాబాద్ పట్టణంలో పిల్లల కొరకు ప్రత్యేక వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని 24 గంటల పాటు వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మాట్లాడుతూ, పసిపిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని హుజురా బాద్ పట్టణంలో అన్ని హంగులతో విజేత పిల్లల హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెరుగైన వైద్య సేవలు అందించడంలో మేము ముందు వరుసలో ఉంటామని వారు పేర్కొన్నారు. 24 గంటల డాక్టర్ వైద్య సేవలతో పాటు అంబులెన్స్ సర్వీస్ అందుబాటులో ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్ష కంటే పునరావాసమే ముఖ్యం

## యాంటీ డ్రగ్స్ కమిటీ సమావేశంలో చర్చ



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** తప్పటడుగులు వేసే యువతను శిక్షించడము కంటే వారికి పునరావాసం కల్పించడం ముఖ్యమని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలో బుధవారం కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు పనిష్మెంట్ (శిక్ష) వర్సెస్ రీహాబిలిటేషన్ (పునరావాసం) అనే అంశం పై డిబెట్ (చర్చ) కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు రెండు బృందాలుగా ఏర్పడి ఉత్సాహంగా చర్చను చేపట్టారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని, డ్రగ్స్ కు బానిసలైనవారిని శిక్షించాలని, డ్రగ్స్ మత్తులో యవత అనేక నేరాలకు పాల్పడుతున్నారని, వారిని చట్ట ప్రకారంగా శిక్షించాలని ఒక వర్గం అభిప్రాయం వ్యక్తం చేయగా, రెండవ వర్గం విద్యార్థులు స్నేహితుల వల్లనో, ఇతరుల వల్లనో క్షణికావేశానికీ గురై డ్రగ్స్ కు బానిసలైనా యువకులను శిక్షించడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతింటుందని వారికి పునరావసం కల్పించి కొత్త జీవితాన్ని కల్పించడమే ఉత్తమమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి. రమేష్, యాంటీ డ్రగ్స్ కమిటీ కో-ఆర్డినేటర్ సి. రాజకుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. రవి, ఎల్. రవిందర్, కిరణ్ కుమార్, సాయి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో అద్భుతమైన ఫలితాలు సాధించిన తేజస్ కాలేజీ విద్యార్థులు

## తేజస్ డిఫెన్స్ అకాడమి చైర్మన్ సిహెచ్ సతీష్ రావు




**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** మంగళవారం రోజున ప్రకటించిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో తేజస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అదుభతమైన ఫలితాలు సాధించరాని కంపస్ లో బుధవారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో చైర్మన్ సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,జూనియర్ ఇంటర్ జె. శ్రీవర్ధన్ ఏంపిసి లో 446మార్కులు సాధించారాని,సీనియర్ ఇంటర్ ఏంపిసిలో 993 మార్కులు,ఏ పర్శురాములు 969 బైపిసిలో, సిఈసిలో ఏం మనోజ్ కుమార్ 929 మార్కులు సాధించుడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎంపీసీ, బైపీసీ, సీఈసి గ్రూపులలో మా జూనియర్ కాలేజి నుండి ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి మార్కులు సాదించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయి మార్కులు సాదించడం జరిగింది.విద్యతో పాటు, మా తేజస్ అకాడమీ లో కాంపిటీటివ్ సిలబస్ నేర్పిస్తూ, 2000కి పైగ విద్యార్థులను డిఫెన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాదించచదమైనది, 2025-26 ఈ విద్యా సంవత్సరం నుండి బాలికల కొరకై ఇంటర్‌తోపాటు డిఫెన్స్ ఉద్యోగాలు కోచింగ్ ఐఐటీ, నీట్ కోచింగ్ ప్రారంబించడం జరిగుతుంది. మా అకాడమీ లో అన్ని రకాల ఆట స్థలాలు కబడ్డి, ఖోఖో, బాస్కెట్ బాల్, క్రికెట్. వాలిబాల్ అన్ని రకాల స్పోర్ట్స్ కై గ్రౌండ్స్, కోర్ట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒత్తిడి లేని చదువులతో ఉత్తమమైన మార్కులు, అత్యదిక ఉద్యోగాలు సాదించి. తెలంగాణ లోనే అత్యదిక ఫలితాలు సాదించడం జరిగిందని సతీష్ రావు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, ఏప్రిల్ 23( నినాదం న్యూస్):** మండలంలోని లంబాడి పల్లి, కొంపల్లి గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు .తక్కలపల్లి ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని లంబాడి పల్లి కొంపల్లి రైతుల విజ్ఞప్తి మేరకు నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి పోస్టింగ్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, సింగల్ విండో చైర్మన్ తోట్ల చంద్రశేఖర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్, అధ్యక్షుడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ ,శనిగరపు తిరుపతి, ముత్యాల నరసింహారెడ్డి, గడి కొప్పుల రమేష్ ,కంచర్ల లక్ష్మణ చారి, ముప్పారపు సాగర్ ,మేక లక్ష్మణ్ ,మరాఠి లక్ష్మీనారాయణ ,ఎడిపల్లి చంద్రయ్య, తూకుంట్ల నరసింహారెడ్డి ,గుర్రం వెంకన్న, తాళ్ల హరినాథ్, రవీందర్ రెడ్డి, కర్ణాకర్ ,బివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రమూకల దాడి పై భగ్గుమన్న బీజేవైఎం

- మతం అడిగి మారణకాండ సృష్టించిన ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం
- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ భగ్గుమంది. బుధవారం రోజున కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ,జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చు కుంటున్న తరుణంలో వహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, పేర్లు అడిగి, ఖురాన్ సూక్తులు చెప్పించి, ముస్లిం కాదని నిర్ధారించుకొని మరీ కాల్చడం అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీయమని , పర్యా టకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్ర మంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తోట సాయి, సంపత్, అనిల్, అజయ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్,నాగసముద్ర ప్రవీణ్, శశికుమార్,జిల్లా కార్యదర్శిలు విజయ్, కుమార్,ఈసంపల్లి మహేశ్,జిల్లా అధికార ప్రతినిధిలు రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సమర సింహరెడ్డి, శివారెడ్డి, సంపత్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, వంశీకృష్ణ, సతీష్, వినయ్, కరుణాకర్ ,ప్రవీణ్, రాజ్, అజయ్, చందు, వినయ్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్టు

## ముఠాలోని ఇద్దరిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు

## రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ,ఐపీఎస్



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** కరీంనగర్ కమిషనరేట్ కొత్తపల్లి పోలీసులు, కన్నపు దొంగతనాలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన, అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.గత సంవత్సరం జూలై నెలలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరుపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడి 2,25,000 విలువైన బంగారు ఆభరణాలు దొంగిలించబడ్డాయి. అదేవిధంగా, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ రోడ్డు, పివిఆర్ గార్డెన్స్ సమీపంలో కే రాజేంద్రప్రసాద్ ఇంటి తాళాలు పగలగొట్టి మద్యం సీసాలతో పాటు, హీరో హెూండా మోటార్ సైకిల్‌ను అపహరించారు.ఈ ఘటనలపై సమాచారం అందుకున్న వెంటనే కరీంనగర్ రూరల్, కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్ పర్యవేక్షణలో, కొత్తపల్లి ఎస్ హెచ్ ఓ ట్రైనింగ్ ఐపీఎస్ వసుంధర మార్గదర్శకత్వంలో విచారణ ముమ్మరంగా సాగింది.ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్ మాట్లాడుతూ, దర్యాప్తులో నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం, ధార్ జిల్లాకు చెందిన ప్రదీప్ (29), విక్రమ్, హత్రు సింగ్ (41), జితేన్‌గా గుర్తించబడ్డారని తెలిపారు. వీరిపై కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదు చేయబడ్డాయి.ప్రధాన నిందితుడైన ప్రదీప్‌ను గత మార్చి నెలలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని,ఈ కేసులో మరో నిందితుడైన హత్రుసింగ్ (41) మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లా నరవాలిలో ఉన్నాడని సమాచారం రావడంతో, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి మంగళవారం నాడు అతడిని అరెస్టు చేసి కరీంనగర్‌కు తీసుకు వచ్చారు.

కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. మరో ఇద్దరు నిందితులు విక్రమ్, మరొక ప్రదీప్ ఇంకా పరారీలో ఉన్నారని, వారిని పట్టుకో వడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ తెలిపారు. నింది తులను పట్టుకోవడంలో కృషిచేసిన కొత్తపల్లి ఎస్సైసాంబమూర్తి అతని సిబ్బంది అయిన శ్రీనాథ్, అబ్దుల్ ఖదీర్, షరీఫ్, సాంబ రెడ్డి మరియు దేవేందర్‌లను రూరల్ ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

# 25న భూ భారతి పై అవగాహన సదస్సు

## ప్రజలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

## తహసిల్దార్ రమేష్ బాబు



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి పై అవగాహన సదస్సును ఈనెల 25వ తేదీన జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 25వ తేదీన భూ భారతి పై సందేహాల నివృత్తి కొరకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి తాజా మాజీ ప్రజాప్రతినిధులతో పాటు రైతులు ప్రజలు భారీ ఎత్తున హాజరై భారతి చట్టంపై అవగాహన చేసుకోవాలని ఏమైనా సందేహాలు ఉన్న ఇక్కడ నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జమ్మూ కాశ్మీర్ దాడిని ఖండిస్తున్నాం

## జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు.ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులపై కేంద్రం ఉక్కు పాదం మోపాలని దేశ పౌరులకు భద్రతతో కూడిన భరోసా అందించాలన్నారు. దేశ సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతను పెంచాలని మృతులకు సంతాపం తో పాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వాసు వడ్లూరి ప్రకటించారు.

## పెరుగు తిన్న వెంటనే
# నీళ్లు తాగితే.?



పెరుగు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. వేసవిలో పెరుగు తినడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఎండాకాలంలో పెరుగును సూపర్ ఫుడ్స్ చెబుతారు. పెరుగులో కాల్షియం, లాక్టిక్ ఆమ్లం, విటమిన్ బి12 వంటి అనేక పోషకాలు ఉన్నాయి. అయితే పెరుగు తిన్న తర్వాత నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా? పెరుగు తిన్న వెంటనే నీరు తాగడం హానికరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది కడుపు ఆమ్లాన్ని పలుచన చేస్తుందని అంటున్నారు. పెరుగు తిన్న వెంటనే నీళ్లు తాగితే కడుపు నొప్పి, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు వస్తాయనీ నిపుణులు చెబుతున్నారు.

పెరుగు తిన్న వెంటనే నీళ్లు తాగితే ప్రోబయోటిక్ లక్షణాలు తగ్గిపోతాయి. దీంతో పెరుగు వల్ల కలిగే ప్రయోజనాలు తగ్గిపోతాయని చెబుతున్నారు. అందుకే ఆహారం తినే సమయంలో పెరుగు తినండి,



వెంటనే నీళ్లు తాగకండి అని చెబుతున్నారు.. అంతేకాదు.. పెరుగు తిన్న వెంటనే పండ్లు, చేపలు, గుడ్లు, వేయించిన ఆహారాలు, ఊరగాయలు, టీ, కాఫీ, ఉల్లిపాయలు తినకూడదని చెబుతున్నారు. పెరుగు తిన్న తర్వాత కనీసం అరగంట సేపు నీరు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. పెరుగును సాయంత్రం, రాత్రి సమయంలో తినకూడదు. తింటే జలుబు, దగ్గు సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

పెరుగులో విటమిన్ సి ఉంటుంది. కాబట్టి వేసవిలో ప్రతిరోజు ఒక కప్పు పెరుగు తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పెరుగు విటమిన్ సి కి మంచి మూలం. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. పెరుగుని తినడం వల్ల సీజనల్ వ్యాధులను నివారించవచ్చు. రోగనిరోధక శక్తి కోసం రోజూ కాల్షియం అధికంగా ఉండే పెరుగు తినడం ద్వారా మీ ఎముకలను బలోపేతం చేసుకోవచ్చు. ఎముకలు బలహీనపడ కుండా నిరోధించడంలో పెరుగు సహాయపడుతుంది. ఎముకలు బలంగా ఉంటాయి.

## ఈ నీరు అమృతం కన్నా
# పవర్‌ఫుల్..



### రోజూ ఓ గ్లాస్ తాగితే ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రమే..

బార్లీలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. బార్లీని గరిబోళ్ల సంజీవని అంటారు.. ఆయుర్వేదంలో దీనిని అద్భుతమైన ఔషధంగా పేర్కొంటారు.. బార్లీ ఆరోగ్యానికి చాలామంచిది.. ఇది శరీరానికి ఎన్నో పోషకాలు అందించడంతోపాటు.. చల్లగా ఉంచుతుంది. ముఖ్యంగా ఎండాకాలంలో బార్లీ నీరు రెగ్యులర్‌గా తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. శరీరాన్ని చల్లగా ఉంచడంతోపాటు.. నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. ఈ బార్లీ పానీయం డైలీ ఉదయం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి.



**బార్లీ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు**

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బార్లీ నీరు ఫైబర్ యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలతో నిండి ఉంటుంది. గ్యాస్, గుండెల్లో మంటతో బాధపడేవారు క్రమం తప్పకుండా ఈ బార్లీ నీటిని తాగవచ్చు. ఇందులో ఫైబర్ ఉంటుంది.. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మలబద్ధకం సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది.

**డీహైడ్రేషన్ ప్రమాదం నుంచి కాపాడుతుంది:**



వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో బార్లీ నీటిని తాగడం ద్వారా మీరు ఈ సమస్యను నివారించవచ్చు. అంతేకాకుండా, ఈ డీటాక్స్ పానీయం వేడి వాతావరణంలో కూడా శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది.

**మూత్రపిండాలు క్లీన్ అవుతాయి:**

బార్లీ నీరు తాగడం వల్ల శరీరం నుండి అన్ని హానికరమైన పదార్థాలు తొలగిపోతాయి. ఇది మూత్రపిండాలలో ఏదైనా హానికమైన పదార్థాలు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బార్లీలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వివిధ వ్యాధుల నుండి రక్షిస్తాయి.

**బరువు తగ్గుతుంది**

బరువు తగ్గడానికి ఉదయం మధ్యాహ్నం జిమ్‌కు వెళ్లేవారు ఇప్పుడు బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. బార్లీ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను గ్రహిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**రక్తపోటు అదుపులో ఉంటుంది:**



మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నప్పటికీ బార్లీ నీటిని తాగవచ్చు. బార్లీ నీరు అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దానితో పాటు, మీరు తీసుకునే ఉప్పు పరిమాణాన్ని తగ్గించాలి. దీనివల్ల మూత్రపిండాల ఆరోగ్యం కూడా మెరుగుపడు తుంది. డయాబెటిస్ లో మేలు చేస్తుంది: బార్లీలో ఫైబర్ ఉండటం వల్ల, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అంటే డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తీసుకోవచ్చు.. అంతేకాకుండా, బార్లీ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.. కాబట్టి ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

### బార్లీ నీటిని ఇలా తయారు చేసుకోండి..




భారతదేశంలో బార్లీ ట్రెండ్ కొత్తది కాదు. కానీ ఈ ధాన్యాన్ని ఉపయోగించి డీటాక్స్ నీటిని తయారు చేసే పద్ధతి కొంచెం ఆధునికమైనది. కానీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా బార్లీ గింజలు లేదా పొడి వేసి రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, ఆ నీటిని మరిగించి, ఆ తర్వాత తాగాలి.

## అందాన్ని పెంచే
# పువ్వులు

కొన్ని ప్రత్యేకమైన పూలు మన ఆరోగ్యాన్ని, అందాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఈ పూలను స్మూతీల్లో, టీల్లో లేదా వంటల్లో జోడించటం ద్వారా మీరు ఆరోగ్యంతో పాటు చర్మాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. ప్రతి పువ్వు అందాన్ని పెంచడానికి ప్రత్యేకమైన గుణాలను కలిగి ఉంటుంది. వాటిలో కొన్ని ముఖ్యమైన పూల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



గులాబీ



గులాబీ పువ్వులు చర్మానికి హైడ్రేషన్‌ని అందిస్తాయి. వీటి సహజ లక్షణాలు చర్మాన్ని తడిగా ఉంచి అందాన్ని రెట్టింపు చేస్తాయి. గులాబీ పువ్వులతో బాదం పాల స్మూతీ తయారు చేసి తాగడం ద్వారా చర్మం మరింత కాంతివంతంగా మారుతుంది. అలాగే గులాబీ పూలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి పోషణను అందిస్తాయి.

లావెండర్



లావెండర్ పూలు చర్మానికి శాంతియుత ప్రభావాన్ని చూపుతాయి. ఇవి చర్మం పై ఉన్న వాపులను తగ్గిస్తాయి. అలాగే చర్మానికి మృదువైన శుభ్రతను కూడా అందిస్తాయి. ఈ పూలను స్మూతీల్లో కలిపి ఉపయోగించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచడంలో సహాయపడతాయి.

క్యాలెండులా (బంతిపూలు)



క్యాలెండులా పువ్వులు నారింజ రంగులో ఉంటాయి. వీటిలో య ాంటీ ఆక్సిడెంట్లు అధి కంగా ఉంటాయి. ఇవి గాయాలను త్వరగా మాన్పించడంలో, చర్మంపై ఉండే మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాలెం డులా పువ్వులు చర్మం మెరుగుపడటానికి సహాయపడుతాయి.

చామంతి

చామంతి పువ్వులు కూడా అందాన్ని పెంచే పూలలో ఒకటి. వీటితో తయారైన స్మూతీలు చర్మానికి చాలా మంచివి. ఈ పువ్వులు ముఖంపై ఉన్న వాపును తగ్గించి ముఖం మీద ప్రకాశం పెంచుతాయి. చామంతి పువ్వులలో ఉండే పోషకాలు చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

నాస్టూర్టియం



నాస్టూర్టియం పువ్వులు స్మూతీల్లో జోడించ డానికి మంచి పువ్వులు. వీటిలో విటమిన్ సీ , ఐరన్ అధికంగా ఉంటాయి. ఈ పువ్వులు చర్మాన్ని మరింత మెరుగు పరచడానికి సహాయపడతాయి. వీటిని తినడం వల్ల చర్మం మరింత కాంతివంతంగా ఆరోగ్యంగా మారుతుంది.

శంఖు పువ్వులు

శంఖు పువ్వులు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. వీటితో బ్లూ టీ తయారు చేసి తాగితే చర్మ ఆరోగ్యం మెరుగవడంతో పాటు శరీరానికి కూడా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. శంఖు పువ్వుల సహాయంతో చర్మం శక్తివంతంగా, మెరుగైన టోన్ లో కనిపిస్తుంది. ఈ పూలతో ఇలా మీరు మీ చర్మాన్ని అందంగా మార్చుకోవచ్చు. ప్రతీ పువ్వు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి, చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది.



**మందారం**

మందారం పూలలో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేయ డంలో సహాయపడుతుంది. మందారం పూల ను టీలో వేసి తాగడం వల్ల ముఖం మెరు గుపడుతుంది. ఇవి చర్మంపై శుభ్రమైన, ప్రకా శవంతమైన టోన్‌ని ఇచ్చేందుకు సహాయపడుతాయి.

## పెరుగు తింటే..!



సాధారణంగా చాలా మంది మధ్యాహ్నం టైమ్‌లో హెవీ గానే తింటరు. కూరలు ఎక్కువగా కలుపుకుంటారు. దీని వల్ల కడుపు బరువుగా ఉంటుంది. కొన్నిసార్లు ఇది జీర్ణమవ్వడానికి టైమ్ పడుతుంది. అయితే, అలాం టప్పుడు పెరుగుతు తీసుకుంటే ఇందులోని ప్రోబయో టిక్స్ జీర్ణక్రియకి హెల్ప్ అవుతాయి.

అధిక బరువు..
పెరుగు తినడం వల్ల మన ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీనిని సరిగ్గా తీసుకుంటే ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ తగ్గు తుంది. దీంతో బరువు, ఊబకాయం తగ్గుతుంది. ఇందు లోని ప్రత్యేక గుణాలు సూక్ష్మక్రిముల నుండి మనల్ని కాపాడే ఇమ్యూనిటీని పెంచుతాయి. యోని ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి.

ఇలా తినొద్దు..
అదే విధంగా, చాలా మంది పెరుగు, పండ్లతో కలిపి తీసుకుంటారు. ఇలా సిట్రస్ ఫ్రూట్స్‌తో కలిపి తీసుకో వడం వల్ల అసిడిటీ పెరుగుతుంది. పెరుగుని ఆకుకూ రలతో కూడా కలిపి తినొద్దు. దీని వల్ల పోషకాలను బాడీ గ్రహించలేదు. .

# భారీగా దిగొచ్చిన బంగారం ధరలు..

### దాదాపు రూ.3వేలు తగ్గిన పసిడి

దిల్లీ: అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు వెండి ధర కూ డా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది.

మంగళవారం నాటి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం



పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది.

చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. "వాణిజ్య ఉద్రిక్త తలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చు" అని కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ కేడియా అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఏడో రోజూ లాభాల్లో.. 80 వేల మార్క్ దాటిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఏడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీ య మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. మన మార్కెట్లు మాత్రం రాణిం చాయి. భవిష్యత్‌లో జరిగే వాణిజ్య చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామని ట్రంప్ పేర్కొనడం, వడ్డీ రేట్ల విషయంలో విభేదిస్తున్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పోవెల్‌ను తొలగించే ఉద్దేశమేదీ తనకు లేదంటూ ఆయన ప్రకటించడం మార్కెట్ సెంటిమెం ట్‌ను బలపరిచింది. దేశీయంగా ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్క్ ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఆరంభంలోనే 80 వేల మార్కును అందుకుంది. 80,142.09 పాయింట్ల వద్ద (క్రితం ముగిం పు 79,595.59) లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కాస్త ఒడుదొడుకులకు లోనైనా.. మళ్లీ పుంజుకొంది. ఇంట్రాడేలలో 80,2454 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 520.90 పాయింట్ల లాభంతో 80,116.49 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 161.70 పాయింట్ల లాభంతో 24,328.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 24 పైసలు బలహీన పడి 85.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.



హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.25 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు కాస్త తగ్గుముఖం పట్టి 3239 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

నినాదం మార్కెట్

### ఏఐ ఆధారిత ఉద్యోగాలకు గిరాకీ

**ముంబయి:** దేశీయ ఉద్యోగ విపణిలోకృత్రిమ మేధ (ఏఐ)కు ప్రాధాన్యం పెరుగుతోందని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ నివేదిక వెల్ల డించింది. ఏఐసంబంధిత ఉద్యో గాలకు తాజా ఉత్తీర్ణుల (ఫ్రెషర్స్)ను ఎంపిక చేసుకునేం దుకు ఉద్యోగసంస్థలు ముందు కొస్తున్నాయని పేర్కొంది. 2025 జనవరి–జూన్‌లో 74 శాతానికి పైగా కంపెనీలు ఫ్రెషర్స్ ను నియమించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని 'కెరీర్ అవుట్‌లుక్' నివేదికలో టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ తెలిపిం ది. దేశ వ్యాప్తంగా 649 యజమాన్య సంస్థలను సర్వే చేసి ఈ నివేదికను రూపొందించినట్లు వివరించింది.

**పట్టా కాదు.. నైపుణ్యమే కీలకం**

కంపెనీల నిర్వాహకులు డిగ్రీ పట్టాల ఆధారంగా నియా మకాలు చేయదలచుకోవడం లేదు. డేటా విజువలైజేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్ వంటి రంగాల్లో నైపుణ్యా లున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నారు. 'ఫ్రెషర్లు అధిక ప్రభావవంత ఉద్యోగాల్లోకి అడుగుపెట్టడానికి, పరిశ్రమ ల్లో ఆవిష్కరణలకు కీలక చోదకులుగా మారడానికి ఈ మార్పు అద్భుతంగా ఉపయోగ పడుతుంద'ని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ హెడ్ ఆఫ్ ఎంప్లాయిబిలిటీ బిజినెస్ అండ్ సీఓఓ జైదీప్ కేవాల్‌రమణి వెల్లడించారు. ఇ–కామర్స్, టెక్నాలజీ అంకురాల నిర్వాహకుల్లో 70% మంది కూడా తాజా ఉత్తీర్ణులను నియమించుకోవాలని యోచిస్తున్నారు. తయా రీ రంగంలో 66%, ఇంజినీరింగ్–మౌలిక సదుపాయాల రంగంలో 62% మంది నిర్వాహకులూ ఫ్రెషర్స్‌ను నియ మించుకోవాలని చూస్తున్నారని నివేదిక వెల్లడించింది .బెంగళూరు, ముంబయి, చెన్నై వంటి నగరాలు కీలక ఉపాధి కేంద్రాలుగా ఉన్నాయి. ఈ నగరాల్లో నియామక అవకాశాలు వరుసగా 78%, 65%, 57 శాతంగా ఉన్నాయి. రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, పర్ఫార్మెన్స్ మార్కెటింగ్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, ఫైనాన్షియల్ రిస్క్ అనాలిసిస్‌ను అర్థం చేసుకునే ప్రతిభను కంపెనీలు కోరుకుంటున్నాయి. అవసరమైన టెక్నాలజీ టూల్స్‌లో ప్రొడక్టివిటీ అండ్ కొలాబరేషన్ టూల్స్ (83%), ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ (73%), డేటా విజువలైజేషన్ టూల్స్ (64%)కు యజమానులు ప్రాధాన్యం ఇస్తున్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రం లో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 30–40 వేల వాహనాలు వచ్చినా ఎలాం టి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకె ట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె%ా% ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీర్లు పనిచేస్తు న్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రె స్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శిం చారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు. రజతోత్సవ సభను విజయవంతం చేసుకుందాం అని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం మండలం లోని చింతలపల్లిలో ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభ ప్రాంగణాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ముందుగా కాశ్మీర్లో టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన టూరిస్టులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లా డుతూ, టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వములో 24 సంవత్సరాల క్రితం ఉద్యమ సంస్థగా ఏర్పడి 14 సంవత్సరాల ఉద్యమ కాలంలో దేశ వ్యాప్తంగా బలం కూడగట్టుకుంది అన్నారు. 2001 ఏప్రిల్ 27 నాడు పురుడు పోసుకుంది దేశంలో ఎన్నో పార్టీలు పుట్టా యి. కనుమరుగు అయ్యాయి.కానీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ముందుకు పోతున్నాం.తెలుగు రాష్ట్రాల్లో నిలదొక్కుకుని ఉన్నవి రెండే రెండు పార్టీలు ఒకటి ఎన్టీఆర్ గారి నాయకత్వంలో తెలుగుదేశం , మరోటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ. ఒక జనతా గ్యారేజ్ లా హైడ్ర భాదితులు,యూనివర్సిటీ విద్యార్థుల గొంతుతో, లాగచెర్ల బాధితులకు అండగా మళ్ళీ ఉద్యమం మొదలు పెట్టడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారు.30 నుండి 40 వేల వాహ నాలు వచ్చిన 1000 ఎకరాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. భారీ ఎత్తున ప్రజలు రాబోతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా పకడ్బం దీగా సభ ప్రాంగణానికి దగ్గర్లోనే పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశాం. వేసవి కాలం కాబట్టి 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు,10 లక్షల మంచి నీటి ప్యాకెట్లు, అలాగే వడ దెబ్బ తగిలితే ఏదైనా అవసరం వుంటే 100 మంది వైద్య బృందాన్ని, అంబులెన్సులను ఏర్పాటు చేసుకున్నాం. అలాగే తాత్కాలిక టాయిలెట్లు కూడా ఏర్పడి చేస్తున్నాము. అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కాబట్టి కరెంట్ సప్లై మీద నమ్మకం లేదు, అందుకని 200 జనరేటర్లతో ప్రత్యేక పవర్ సప్లై కొరకు సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వీరిని నమ్ముకుంటే ఏదో రకంగా మోసం చేస్తారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కష్టపడి సభ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు అని అన్నారు. ఇప్పుడు సూర్యాపేట నుండి ఎడ్ల బండ్లు ఇక్కడికి బయలుదేరాయని అక్కడ రైతన్నలు జిల్లా కేంద్రం నుండి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని ఈరోజు సాయంత్రం వరకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ కేసీఆర్ పై ప్రేమతో ఇక్కడికి వస్తున్నారని అన్నారు. ఎవరు కూడా వాహనాల రాకపోకల్లో చాలా జాగ్రత్తగా రావాలని ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని కోరారు. .కేసీఆర్ బహుశా నాలు గున్నర గంటలకు ఇక్కడికి చేరుకుంటారని, అయిదు ఆరు గంటల మధ్యలో సభ మొదలవుతుందని తెలిపారు. కెసిఆర్ హెలికాప్టర్ ద్వారా వస్తున్నారని సమయానికి వస్తారు కాబట్టి, మనం కూడా సమయానికి వచ్చేలా ప్రణాళికలు చేసుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 27 నాడు ఎక్కడికి అక్కడ గులాబీ జెండాలో ఎగురవేసి వరంగల్ సభకు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కేసీఆర్ కరోనా సమయంలో ఏం చెప్తారు అని ఎలాగైతే ఉత్సాహంగా ప్రజలు ఎదురు చూసారో ఇప్పుడు మరోసారి అదే ఉత్సాహంతో కెసిఆర్ ఏం మాట్లాడతారు చూడడం కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు .రజతోత్సవం కాబట్టి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నాం .ఇప్పటివరకు యంత్రాంగం సహకరిం చింది సహకరిస్తుందని అనుకుంటున్నాం, ఎందుకంటే ప్రజలను ఎత్తి కొట్టడానికి ఏదో రెచ్చగొట్టడానికి కాకుండా శాంతియుతంగా సభను పెట్టుకుంటున్నాం అని అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మదుసూద నా చారి, సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,చల్ల రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, తదితరులున్నారు.

# భూ భారతి చట్టం పేద రైతులకు ఒక వరం

- **ఎమ్మెల్సీ దండే విఠల్**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పేద రైతులకు ఒక వరమని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నూతన రెవెన్యూ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ తోపాటు జిల్లా కలెక్టర్ వెంకటేష్ తోత్రే, జాయింట్ కలెక్టర్ డేవిడ్, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాటాడారు. నూతన చట్టంతో ధరణి లో అన్యాయంగా నష్ట పోయిన రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాలను క్రోడీకరించి భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర




ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రెవెన్యూ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రెవెన్యూ వ్యవస్థను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చారని, భూమి హక్కులు రైతులకే ఉండాలని స్పష్టం చేశారన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి రైతు కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. ధరణి సమస్యలు భూ భారతితో తొలగిపోతాయన్నారు. గతంలో మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. 2017 డిసెంబరులో భూ రికార్డుల ప్రక్షాళన చేసిన ధరణి రైతులకు శాపంగా మారి, రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు. అనంతరం పేద లబ్ధిదారుడు పెద్దల శంకర్, సుగుణ దంపతుల ఇంటిలో సన్న బియ్యం తో భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఓసీలో చోరీకి దొంగల యత్నం

**- అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో చోరీకి దొంగలు యత్నించారు. సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తం కావడంతో దొంగలు పరారయ్యారు. మంగళవారం సాయంత్రం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ద్వారం ముందు దొంగలు ఇనుప సామాగ్రిని ఆటోలో పెడుతున్నారు. ఈ సమయంలోనే బొలెరో వాహనంలో రౌండింగ్ నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది వారిని గమనించారు.ఎలాగైనా చోరీకి పాల్పడుతున్న దొంగలను పట్టుకోవాలని ప్రయత్నించారు. ఓసి రైల్వే ట్రాక్ వెనక నుండి నడుచుకుంటూ వెళ్ళగా గమనించిన దొంగలు ఇనుప సామాగ్రిని,ఆటోను అక్కడే వదిలి పరారయ్యారు. దీంతో పట్టుకున్న ఇనుప సామాగ్రిని, ఆటోను ఎస్ అండ్ పిసి కార్యాలయానికి తరలించారు. అప్రమత్తం వ్యవహరించి సెక్యూరిటీ సిబ్బందినీ పలువురు అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం లోని రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం నూతనంగా చేసిన భూ భారతి 2025 చట్టం అమలు చేసినందుకు మండల రైతాంగంతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ తో కలిసి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కౌటాల ఎస్సైగా జి.విజయ్, కెరమెరి ఎస్సైగా ఎన్.మధుకర్






**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, కెరమెరి పోలీస్ స్టేషన్ల లో పనిచేస్తున్న ఎస్సైలు బదిలీ అ య్యారు. గతంలో కెరమెరిలో పనిచేసిన ఎస్సై గుంపుల విజయ్ కౌటాలకు బదిలీ కాగా, కౌటాలలో ఇంతకాలం పనిచేసిన ఎన్. మధు కర్ కెరమెరికి బదిలీ అయ్యారు. వీరిద్దరూ బుధ వారం ఆయా పోలీస్ స్టేషన్ల లో బాధ్య తలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభ ద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామ న్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల లో పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐలకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన చెన్నూరు విద్యార్థిని : రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు



**చెన్నూరు ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ ప్రథమ సంవ త్సరం ఫలితాల్లో చెన్నూరు కు చెందిన విద్యార్థిని సత్తా చాటింది. చెన్నూరు పట్టణానికి చెందిన సుధాకర్ గౌడ్ కుమార్తె సంజన ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కు లకు 467 మార్కులు ...సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే విజయ రహస్యమని ఆమె పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆమెను అభినందించారు.



## చెన్నూరులో డ్రోన్లతో పెట్రోలింగ్ నిర్వహించిన ఏసీపీ

**చెన్నూరు, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. చెన్నూరు పట్టణంలో బుధవారం డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధం ఉండడంతో బహిరంగంగా మద్యం సేవించరాదని సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ రోజు డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా. పరిణమిదని మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని జైపూర్ ఏసిపి తెలిపారు. పట్టణంలో తిరుగుతున్న ద్విచక్ర వాహనాలు త్రిబుల్ రైడింగ్ వాహనాలను ఆపి జరిమానా విధించారు ఈ కార్యక్రమంలో జైపూర్



ఏసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు ఎస్ ఐ సుబ్బారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జమ్మూకాశ్మీర్‌లో హిందువులపై దాడికి నిరసనగా బీజేపీ రాస్తారోకో

- **ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం**

**పెద్దపల్లి, ఏప్రిల్ 23(నినాదం) :** జమ్మూకాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలో కేవలం హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు పెద్దపల్లి పట్టణ, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో రాస్తా రొఖో నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. హిందువులను చంపడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వర్ రావు, శిలారపు పర్వతాలు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, రాజన్న పటేల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, పూదరి హరీష్, పూరేళ్ల రాజేశం, చొప్పరి కృష్ణ, మధుకర్, కుక్క అంజి, శివ సాయి, బద్రి దేవేందర్



పటేల్, చెలుకల లింగయ్య, మేకల రాజు, జె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ పార్టీయే

- **అంబేద్కర్‌కు నిజమైన వారసుడు నరేంద్రమోదీ**
- **భారతరత్న ఇవ్వాలని సిఫారసు చేసింది బీజేపీయే**
- **దళితమోర్చ రాష్ట్రాధ్యక్షుడు శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల**

**పెద్దపల్లి, ఏప్రిల్23 (నినాదం):** అంబేద్కర్ ఆశయాలకు వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ పార్టీయేనని,అంబేద్కర్ కు నిజమైన వారసుడు నరేంద్ర మోడీ యేనని,ప్రత్యక్ష ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కరును ఓడించి,ఆయనను అనేక అవమానాలకు గురిచేసిన విదేశీ బానిసత్వాన్ని పునికిపుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరెత్తే అర్హత లేదని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు.రాజ్యాంగ అవగాహన సదస్సులో భాగంగా రంగంపల్లిలోని సాయిగార్డెనులో అంబేద్కర్ జయంతి ఉత్సవ జిల్లా కన్వీనర్ పల్లె సదానందం ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక పార్టీగా బిజెపి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు.అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి చాటేలా పార్లమెంటులో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం,పంచ్ తీర్థ్ పేరుతో పర్యాటక స్థలాలను నిర్మించడం, స్మృతివనాలను నెలకొల్పడం వంటి అద్భుతమైన పనులు ప్రధాని నరేంద్రమోదీ చేతిలో రూపుదిద్దుకున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి,సొంత అజెండాను అమలు చేసి,రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని తెలిపారు.ప్రస్తుతం అదే పార్టీకి చెందిన రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నోటు పుస్తకాన్ని చూపిస్తూ ఆందోళన చేపట్టడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. తమ ఇంటి పనిమనిషిని అంబేద్కరుపై పోటీకి దించి ఓడించిన నీచపు ఘనతను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకుందని మండిపడ్డారు. అంబేద్కరుకు భారతరత్న




ఇవ్వాలని లోకసభలో సిఫారసు చేసిన బిజెపిపై విషంచిమ్మడం కాంగ్రెసుకు అలవాటయ్యిందని దుయ్యబట్టారు. పశ్చిమ బెంగాలులో రాజ్యాంగంపై దాడి జరుగుతోంటే,దళితులు, గిరిజనుల మానప్రాణాలను జిహాదీ ముస్లీములు దోచుకుంటుంటే పల్లెత్తు మాట మాట్లాడని రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడతం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల,అంబేద్కరు పట్ల కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడుతోందని,త్వరలోనే ఆ పార్టీకి సమాధి కట్టడం ఖాయమని ఇరువురు విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి,కంకణాల జ్యోతిబసు, మచ్చ విశ్వాస్,మిట్టపల్లి సతీష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు సిరిసిల్ల శంకర్,అరికెల లక్ష్మణ్,పర్శ సమ్మయ,వెల్లంపల్లి శ్రీనివాస్,జంగ చక్రధరరెడ్డి,బెజ్జంకి దిలీప్ కుమార్,శివంగారి సతీష్, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్,రమేష్,నారాయణస్వామి, కరుణాకర్,ఓదేలు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల ప్రభంజనం





**సుల్తానాబాద్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** మంగళవారం విడుద లైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయఫలితాల్లోవివిధ కళాశాలలో చదువుతు న్న ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ ప బ్లిక్ పాఠశాలలో లయన్స్ క్లబ్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల సంయుక్తంగా ఇంటర్ ఫలితాల్లో అత్య ధిక మా ర్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భం గా పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, లయన్స్ క్లబ్ జిల్లా కో-ఆర్డినేటర్ మా టేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించినందుకు గర్విస్తూ తల్లిదండ్రుల ఆశలు ఆశ యాలను నెర వేర్చాలని కోరారు. భవిష్యత్తులో చక్కటి ప్రతిభ పాట వాలు ప్రదర్శిస్తూ, ఉత్తమ పౌరులుగా సమా జం గర్వించే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు.మార్కులు సాధించిన విద్యార్థులలో బి శ్రీనిధి 458, శశి కుమార్ 467, సాయి విష్ణు 464, సాయి అవినాష్465, బి అభిరామ్ 467, డి శ్రీజ 466, ఏ రోహిత్ 451, అమూల్య 471, శ్రీ సంజ న465, జి సాయినాథ్ రెడ్డి 455, విశ్వతేజ 468,పి స్వేచ్ఛ 990, శివకుమార్ 978, సుశాంత్ 977, ఓ కావ్య972 ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు,లయన్స్ క్లబ్ సభ్యులు ఆడెపు సదానందం, పెరు మండ్ల హర్ష చక్రవర్తి, చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్, దావల్ల నరేందర్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో కాశ్మీర్ మృతులకు నివాళులర్పించిన బీజేపీ శ్రేణులు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** కాశ్మీర్లో జరిగిన మారణ హోమాన్ని సుల్తానాబాద్ మున్సిపాలిటీ బీజేపీ శ్రేణులు ముక్త కంఠంతో ఖండించారు.బుధవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మృతులకు ని వాళులర్పించారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బి జెపి శ్రేణులు మాట్లాడుతూ, దేశంలో పాకిస్తాన్ ఉ గ్రవాదులు దేశ ప్రజల పై దాడి చేస్తే ఊరుకునేలేద ని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక శక్తులపై మోడీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని పే ర్కొన్నారు.అమాయక ప్రజలను పొట్టన పెట్టుకు న్న తీవ్ర వాదులను అంతంచేయాలని, మరణిం చిన కుటుంబాలకు నివాళులర్పించారు. ఈ కా ర్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు,బిజెపి యువ నాయకుడు కందునూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కినా ఎస్ఆర్ఎస్పీ అధికారులు





**సుల్తానాబాద్, ఎప్రిల్ 23(నినాదం న్యూస్):** లంచం తీసుకుంటూ ఎస్సా ర్ఎస్పీకి చెందిన ఇద్ద రు అధికారులు ఏసిబి వలలో చిక్కారు. బుధవా రం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కా ర్యాలయంలో ఏసిబి డిఎస్పి రమణమూర్తి ఆధ్వ ర్యంలో దాడులు నిర్వహించి, 20 వేల రూపాయ లు లంచం తీసు కుంటుండగా సుల్తానాబాద్ ఎ స్సారెస్పీ డివిజన్ 6 సూపరిటెండెంట్ శ్రీధర్ , సీని యర్ అసిస్టెంట్ సురేష్ లు పట్టుబడ్డారు. అదే కా ర్యాలయంలో పని చేస్తున్న ఇజాజ్ అనే ఉద్యోగి సిక్ లీవ్ పెట్టగా అది ధ్రువీకరించేందుకు గాను 20 వేల రూపా యలు లంచం అడగ్గా బాధితుడు ఏ సిబి అధికారులను ఆశ్రయించాడు, ఆరు నెలల నుండి రికార్డు అసిస్టెంట్ ఉద్యోగికి మూడు నెలల మెడికల్ రియంబర్స్మెంట్ జీతం ఇవ్వకుండా ఇ బ్బందులకు గురి చేస్తు న్నారని మనోవేదనకు గురై ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు ఇజాజ్ తె లిపారు.ఈ సందర్భంగా ఏసిబి అధికారులు దా డులు నిర్వహించి ఇద్దరు అధికారులను అదు పు లోకి తీసుకున్నట్లు ఏసిబి డిఎస్పి రమణమూర్తి తెలిపా రు. ఈ దాడుల్లో డిఎస్పీ వెంట సిఐలు కృష్ణ , చందర్ తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ వేణు**



**మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణం ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంథని మండలం గుంజపడుగు, అంగ్లూరు, మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వేణు జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుభ్రపర్చి ఆరబెట్టిన, 17శాతం తేమ వచ్చిన ధాన్యాన్నే తూకం వేయాలని సూచించారు. అంతేగాకుండా కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, సెంటర్ నిర్వాహకులు, రైతులు సమన్వయంతో మెలిగి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఆయన వెంట ఏడిఏ అంజని, రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, తహశీల్దార్ కుమారస్వామి, సహకార శాఖ అధికారి బి.నరేష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




**మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మం థని మండలం, చిన్న ఓదెల గ్రామ మున్నూరు కాపు కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ శిభిరాన్ని మున్నూరు కాపు సంఘం ఎడ్ల పద్మ బాపు ప్రారం భించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడి కవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కె టింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నూర్ ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** జైపూర్ మండలంలోని టేకుమట్ల లో ప్రాథమిక వ్యవసాయ సహకార ససంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.17 కంటే తక్కువ మాయిశ్చర్ ఉండేటట్లు చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు.,రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు.మేలైన మొదటి రకం వరి ధాన్యానికి రూ 2320, రెండవ రకం ధాన్యానికి రూ 2300, ఒక క్వింటాల్ కంటికి ప్రభుత్వాన్ని నిర్ణయించిన ధరలను అంతేకాకుండా సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ప్రకటించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండి ఫయాజుద్దీన్,మాజీ వైస్ ఎంపిపి సత్యనారాయణ రావు ,వ్యాపార వేత్త ముక్త శ్రీనివాస్, బల్ల వెంకటేష్, పాత ప్రశాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ రైతులు సెంటర్ ఇంచార్జి శ్రీశాంత్, తదితరులు పాల్గొన్నారు.




# పుష్కర పనులపై పర్యవేక్షణ చేయాలి

- పది రోజుల్లో పనుల ప్రగతిని సాధించాలి
- భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం):** ప్రసిద్ధి గాంచిన కాళేశ్వర క్షేత్రంలో జరిగే సరస్వతీ పుష్కరాలకు సంబంధించిన పనులు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, పనులను క్యాజువల్ గా తీసుకోకుండా సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారిగా పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు.
పనులు పూర్తి చేయుటపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 10 రోజులు చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి రోజు పనులలో ప్రగతి రావాలని ఆదేశించారు. ప్రతి రోజు పనుల ప్రగతి, పనులు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటు మే మొదటి వారం వరకు పూర్తి చేయాలని దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమయం సమీపిస్తుందని పనుల్లో వేగం పెంచాలని, రేయింబవళ్ళు పనులు జరిగితే తప్ప పనులు పూర్తి కావని, ఆశించిన స్థాయిలో వేగంగా పనులు జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మే మొదటి వారం వరకు 7 హారతి ప్లాట్ ఫార్మ్ కుడా పూర్తి చేయాలని తెలిపారు. ఘాట్, సరస్వతి విగ్రహం, సత్రం పనులు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పనులు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ అధికారులుగా నియమించి నిరంతరం పనులను పర్యవేక్షణ చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 10 వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఇంజినీరింగ్ అధికారులు పనులు పూర్తి చేయుటకు టైం షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కార్యక్రమమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద శాశ్వత మరుగుదొడ్లు, షవర్స్, భక్తులు బట్టలు మార్చుకునే గదులు 12 వరకు ఫుల్ షేప్ లో పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భక్తులు నది వరకు వెళ్ళడానికి అనువుగా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, వేసవి దృష్ట్యా నదిలోకి భక్తులు వెళ్ళడానికి అనువుగా అనువుగా క్వయర్ మాట్ ఏర్పాటు చేయుటలో అవగాహన లేకుండా ఎందుకు చెప్తున్నారని పీఆర్ ఈఈపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విఐపి ఘాట్ వద్ద అదనంగా తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఆర్ డబ్ల్యూఎస్ ఈఈకి సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తరలించడానికి 4 వాహనాలు సిద్ధంగా ఉంచాలని, గోతిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వేసి పూడ్చాలని సూచించారు. విఐపి ఘాట్ వద్ద లైటింగ్ పనులు 10వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద 100 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 125 కెవి జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద సూచన చేసిన ప్రకారం మొక్కలు నాటాలని మే 10 వరకు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఘాట్ పైన చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ఏదేని సమస్య ఉంటే తెలుపాలన్నారు. ఈ పరిశీలనతో జిల్లా ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ రావు, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, దేవాదాయ శాఖ ఈఈ కనక దుర్గా ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద రాజు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన అవసరమే

- ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు



**కోరుట్ల, ఏప్రిల్ 23:** బాల్యం నుండే బడీడు పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం అవసరమే నని కోరుట్ల గడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వ ర్యంలో కోరుట్ల ప్రభుత్వ పాఠశాలలో పోషణ జాతరలో భాగంగా పిల్లలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులు ఆర్. హని ్క, దేశవేణి ధరణికి ప్రధానం చేశారు. పోషణ జాతరలో భాగం గా ఏర్పాటు చేసిన పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, చేతుల పరిశు భ్రత, మిషన్ భగీరథ నీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు చింత అరుణ, శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, వకుళభరణం ప్రేమలత, కే.ప్రస ్నలక్ష్మి, రేంజర్ల రాజమణి, పోతుగంటి పద్మ పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఇంటర్మీడియట పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎం.పి.సి.లో అనూష (987), హర్షిత (982), బీపీసీలో వైశాలి (986), హాసిని (973), సీఈసీ లో ప్రతిమ దేవి (932), కె.శ్రీనిధి (927) మార్కులు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో వార్షిక పరీక్షల ఫలితాలలో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల %ఓ% జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



## మొదటిసారి ప్రయత్నించాను.. కానీ ఈ అనుభవం విలువైనది

సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. తెలుగు సినిమాలతో పాటు, తమిళ, మలయాళం సినిమాల్లో కూడా కీలక పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకుల మెప్పు పొందుతుంది. ఐశ్వర్య ముఖ్యంగా తెలుగులో భారీగా అవకాశాలు దక్కించుకుంటుందని చెప్పుకోవచ్చు. ఐశ్వర్య అద్భుతమైన నటనకు ఇప్పటికే నాలుగు సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్, ఒక కౌస్య కృష్ణమూర్తి, ఫేమస్ లవర్, రిపబ్లిక్ వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో జనాల్లో మరింత క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో టాలీవుడ్ సీనియర్ నటుడు వెంకటేష్.. అలాగే మీనాక్షి చౌదరి ముఖ్య పాత్రలో నటించారు. వెంకటేష్‌కు భార్యగా ఐశ్వర్య రాజేష్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. ఇదంతా పక్కన పెడితే... ఈ హీరోయిన్ తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందన్న విషయం తెలిసిందే. వృత్తిపర, వ్యక్తిగత విషయాల్ని పంచుకుంటూ అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియా వేదిక అయిన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం ఈ నటి హాలీడేస్‌ను ఎంజాయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## 'మహాభారతం' సినిమాతో వచ్చేస్తున్న మరో స్టార్ హీరో..



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ఇటీవల 'సికందర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఎఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించగా.. సత్యరాజ్, కాజల్ అగర్వాల్, శర్మన్ జోషి తదితరులు ప్రధాన పాత్రల్లో కనిపించి మెప్పించారు. ఇక రిలీజ్‌కు ముందే ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ కాగా.. భారీ అంచనాల మధ్య మార్చి 30న థియేటర్‌లలో రిలీజైంది. ఇక మొదటి షోతోనే యావరేజ్ టాక్ తెచ్చుకున్న చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయంపాలైంది. దీంతో సల్మాన్ తీవ్ర నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. తర్వాత చేసే సినిమాలతో అయినా తమ స్టార్ హీరో హిట్ కొడతాడా లేడా అని సందిగ్ధంలో మునిగిపోయారు. ఈ క్రమంలోనే సల్మాన్ ఖాన్ నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై ఓ ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది.



## లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో జాన్వీ కపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ 2018లో 'ధడక్' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. తన నటన, అందంతో ఆడియన్స్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈమె.. అనతికాలంలోనే స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుని ప్రజెంట్ వరుస చిత్రాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. ఇక 'దేవర' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అమ్మడు ప్రజెంట్ రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో నటిస్తుంది. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే స్టార్ట్ అయినట్లు తెలుస్తుంది. అలాగే.. 'దేవర పార్ట్ 2'లో నటిస్తుంది ఈ బాలావుడ్ బ్యూటీ. ఇదే కాకుండా.. రీసెంట్‌గా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సినిమాలో కూడా చాన్స్ అందుకున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తుండగా.. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. ఇలా తెలుగు, హిందీ అని తేడా లేకుండా వరుస చిత్రాలతో బిజీగా ఉన్న జాన్వీ కపూర్.. ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ చిత్రంపై కూడా ఫోకస్ పెట్టిందట. ఈ సినిమాతో జాన్వీ తమిళం లోకి అడుగుపెట్టబోతున్నట్లు సమాచారం. ఇదొక వెబ్ సిరీస్ అని తెలుస్తుండగా.. పా రంజిత్ దీనికి దర్శకత్వం వహిస్తున్నట్లు టాక్. ఈ వెబ్ సిరీస్ ఈ జూలై నుంచే ప్రారంభం కానుందని తమిళ వర్గాల నుంచి టాక్ వినిపిస్తుండగా.. దీనిపై త్వరలో అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు టాక్. ఇక జాన్వీ తమిళ ఎంట్రీకి కూడా సిద్ధం అవుతుందనే వార్త ప్రజెంట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తూ ఆల్ ది బెస్ట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



## వారి సహకారంతోనే అది సాధ్యం అయింది..

పాన్ ఇండియా హీరోయిన్ వైరల్ కామెంట్స్

చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి ఇక మొదటి సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో హిట్ అందుకున్న ఈ అమ్మడు.. కేజీఎఫ్-2 తర్వాత తన గ్రాఫ్ మరింత పెంచుకుంది. ఇప్పుడు నేచురల్ స్టార్ నాని సరసన 'హిట్-3' నటిస్తుంది. ఈ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్న ఈ అమ్మడు.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తెలుగు భాష నేర్చుకోవడంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. నేచురల్ స్టార్ నాని డైరెక్టర్ శైలేష్ కొలను కాంబోలో వస్తున్న లేటెస్ట్ మూవీ 'హిట్-3'. హిట్ ఫ్రాంచైజీలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది. నాని సొంత బ్యానర్ వాల్ పోస్టర్ సినిమాతో కలిసి యూనిమస్ ప్రొడక్షన్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నా ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్ ఫస్ట్ లుక్ వంటి అప్‌డేట్ ఆకట్టుకున్నాయి. దీంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాల ఉన్నాయి. ఇక భారీ అంచనాల మధ్య ఈమూవీ మే 1న గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధంగా ఉండటంతో.. ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. ఇందులో భాగంగా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీ నిధి శెట్టి మాట్లాడుతూ.. 'తెలుగు ఇండస్ట్రీ లఅడుగుపెట్టినప్పుడు కాస్త భయం అనిపించింది. అయితే నానితో కలిసి పని చేయడం స్టార్ట్ చేశాక చాలా కంఫర్ట్‌గా ఫీల్ అయ్యాను. ఇక తెలుగు నేను 70శాతం నేర్చుకున్నాను. తెలుగులో కొన్ని పదాలు పలికినప్పుడు వాటి పదాలు చాలా బాగా అనిపిస్తాయి. నాని, మా మూవీ టీమ్ సహాయంతో తెలుగు మరింత వేగంగా నేర్చుకోగలిగాను. వారి సహకారంతోనే ఇది ఇంత త్వరగా సాధ్యం అయింది' అంటూ చెప్పుకొచ్చింది.



## 40 ఏళ్ల తర్వాత తెరపైకి రియాల్టీ స్టోరీ..

కన్నడ నటి యామీ గౌతమ్ 'నువ్విలా' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత అల్లు శిరీష్ సరసన 'గౌరవం', తరుణ 'యుద్ధం' వంటి చిత్రాల్లో నటించినప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోయింది. దీంతో బాలీవుడ్ పై ఫోకస్ పెట్టిన ఈ బ్యూటీ.. ప్రజెంట్ అక్కడ వరుస చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే గతేడాది 'ఆర్టికల్ 370' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ అందుకుంది. ఆదిత్య సుహాస్ జంభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో యామీతో పాటు ప్రియమణి, రాజ్ అర్జున్, స్కంద సంజీవ్ఠాకూర్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించి మెప్పించారు. ఇప్పుడు 'షాబానో బేగం' చిత్రంతో బిజీగా ఉంది. ఇది 1985లో జరిగిన నిజ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతోన్న సినిమా. భారతదేశంలో అత్యంత ప్రసిద్ధమైన అండ్ వివాదాస్పద తీర్పులలో ఒక్కటైన మహమ్మద్ అహ్మద్ ఖాన్ వర్సెస్ షాబానో బేగం కేసును ఇప్పుడు 40 ఏళ్ల తర్వాత తెరపైకి తీసుకొస్తున్నాడు డైరెక్టర్ సుపర్ణ వర్మ ఇందులో ఇమ్రాన్ హష్మి యామీ గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. యామీ షాబాలో బేగం పాత్రలో నటిస్తుండగా.. ఆమె మాజీ భర్త మహమ్మద్ ఖాన్ పాత్రలో ఇమ్రాన్ నటిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మొదటి షెడ్యూల్ కంప్లీట్ అయినట్లు తెలుస్తుంది. 40 సంవత్సరాల క్రితం జరిగిన ఓ నిజ సంఘటన ఆధారంగా తెరకెక్కుతున్న ఈ కథలో యామీ ఓ శక్తివంతమైన మహిళ పాత్రలో నటిస్తుండగా.. ఈ సినిమాపై సినీ ప్రేమికులతో పాటు ఫ్యాన్స్‌లో ఎంతో ఆశక్తి నెలకొంది. కాగా.. 1978లో, ఐదుగురు పిల్లల తల్లి అయిన 62 ఏళ్ల షా బానోతో తన భర్త మొహమ్మద్ అహ్మద్ ఖాన్ ఏకపక్షంగా ట్రిపుల్ తలాక్ ద్వారా విడాకులు తీసుకున్నాడు. పోరాటం తర్వాత సుప్రీంకోర్టు 1985లో ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741